సంక్షుభిత వ్యవసాయానికి సమగ్ర సస్య చికిత్స

సంపుటి: 5 సంచిక: 6 నవంబర్, 2014 పేజీలు: 56 వెల: ₹30/-

అగ్రిక్లినిక్ SM

సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

కళింగ తీరం పునరుజ్జీవనానికి 'నోవా' కసరత్తు

వార్షిక మునగ సాగులో మెలకువలు

ఆధునిక సేద్యంతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న రంగారెడ్డి రైతులు

పాలిహౌస్‌లలో సాగుకు సై అంటున్న బడుగులు

పత్తిలో చీడపీడలు - నివారణ చర్యలు

క్యాబేజి సాగులో మెలకువలు

అన్ని పంటలలో నాణ్యమైన అధిక దిగుబడికి

నోవా అగ్రిటెక్ వారి అద్భుత ఉత్పాదన

మిత్ర™

Mithr™

An ISO 9001:2008 Certified Company

...for better HARVEST

తయారు చేయువారు మరియు మార్కెట్ చేయువారు:

నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్

హైదరాబాద్ - 11

E-mail : info@novaagritech.com

అగ్రిక్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
RNI APTEL / 2010 /34567

సంపుటి : 5 సంచిక : 6 నవంబర్, 2014

ఎడిటర్
వీలూరి సాంబశివరావు, M.Sc., (Hort),
శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్

బ్యూరో చీఫ్
ఎమ్. హేమసుందర్

డిజైనింగ్ & డి.టి.పి.
ఎమ్. ఆదినారాయణ (బాబు)
ఎమ్. మధుబాల

Printer, Publisher, and Owned by :
Yeluri Sambasiva Rao, M.Sc., (Hort)

Printed at Prajasakthi Daily Printing Press
M.B. Bhavan, RTC 'X' Roads, Hyderabad - 20.

Published at :
Plot No. 5, MJR Residency, Vittal Nagar,
Chinatokatta, New Bowenpally,
Secunderabad - 11. A.P. India

Editor :
Yeluri Sambasiva Rao, M.Sc., (Hort)

Editorial & Marketing Office :
Kisan Media Innovations Pvt. Ltd.
Plot No. 5, MJR Residency, Vittal Nagar,
Chinatokatta, New Bowenpally,
Secunderabad - 11. A.P. India
Phone : 040-40206238,
Fax :040-27957081
E-mail : agriclinic.org@gmail.com
kisanmediainnovations@gmail.com

No Part of this magazine can be reproduced, limited or transmitted in any form, including electronic, mechanical, photo copying, recording or any information stage retrieval system or extracted in any way without permission from the publisher. Views expressed in the magazine need not necessarily be those of the Editor / Publisher

చదవండి! చదివించండి!!
అగ్రిక్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
Visit us at : www.agriclinic.org

సంపాదకీయం

విపత్తు మాన్యువల్‌ను సమీక్షించాలి!

ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న నేపథ్యంలో వరదలు, తుఫాన్లు విరుచుకుపడి ప్రజాజీవితాన్ని కకావికలం చేస్తున్న నేపథ్యంలో విపత్తు నిర్వహణ బాధ్యతలను, దానికి సంబంధించిన ప్రస్తుత రక్షిత, సహాయ కార్యక్రమాల అమలు విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్చుకోవాలి. తుఫాన్లు, సునామీలు, భారీ వరదలు హఠాత్తుగా సంభవించి ప్రకృతి విలయతాండవంతో మానవ జీవన గమనం సంక్షోభస్థాయికి చేరుకోవడంతో ఒకే విధానపరమైన నిర్ణయాలతో ప్రజలను ఆదుకోవాలి. జమ్ము, కాశ్మీరులో క్యుములోనింబస్ మేఘాలు విజృంభించి కొన్ని గంటల వ్యవధిలో సుందర శ్రీనగర్ నగర్‌తో సహా కాశ్మీర్ రాష్ట్రాన్ని ముంచెత్తి వేలాది మందిని జల సమాధి చేసి ప్రళయ భీకర కరాళ నృత్యం చేసిన కొద్దిరోజుల్లోనే తెలుగు ప్రజలు అత్యంత ప్రేమించే విశాఖను, ఉద్యాన వనాల రాజధానిగా పేరొందిన ఉత్తరాంధ్రను, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలను హుద్‌హుద్ తుపాన్ జడలు విప్పి గంటకు 206 కి. మీ వేగంతో తీరాన్ని తాకిన సందర్భం దూరంగా ఉండి ప్రసార సాధనాల ద్వారా తిలకించిన వారికే ఒళ్ళు జలదరించగా, ప్రత్యక్షంగా ఆ నరకంలో అనేక గంటల పాటు గడిపిన అక్కడి ప్రజల మానసిక, శారీరక స్థితి ఎలా ఉంటుందో, ఎంత లోకభీకరమైన అనుభవమో మనం తెలుసుకోవచ్చు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వాయుగుండం స్థాయి నుండి పెను తుపానుగా మారిన పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుని ప్రాణాలను రక్షించినా, విలువైన ఆస్తులను, విస్తారమైన పశు సంపదను, ఎన్నో దశాబ్దాలుగా కష్టపడి నిర్మించుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలు, మౌలిక సౌకర్యాలు, పంటలు, ఉద్యానవనాలకు జరిగిన నష్టం సుమారు 63 వేల కోట్లకు చేరినట్లు అంచనాలు తెలుపుతుండగా, వాటికి సంబంధించిన హృదయ విదారకమైన కథలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఒకనాడు "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" అని నినదించి ఎందరో యువకుల బలిదానంతో స్థాపించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారంతో పాటు అనేక కేంద్ర ప్రభుత్వ భారీ సంస్థలకు వాటిల్లిన నష్టం పూడ్చలేనిది. విశాఖ విమానాశ్రయం, తూర్పు తీరంలోనే అత్యంత పటిష్టమైన నౌకాశ్రయం, హెపిసిఎల్ వంటి భారీ వ్యవస్థలకు జరిగిన నష్టం ఒకెత్తు కాగా, అత్యంత వెనుకబడిన మూడు జిల్లాల్లో పంటలకు వాటిల్లిన నష్టం ఏ ప్రభుత్వమూ, సంస్థలు తీర్చలేనివి. రైతాంగం ఆర్థికపరంగా చితికిపోయి, కొంప, గూడూ కొట్టుకుపోయి, కీలక సమయాల్లో అండగా నిలుస్తున్న పాడిపశువులు చనిపోయి అత్యంత దయనీయమైన స్థితిలో ఉత్తరాంధ్ర ప్రజలు భయవిహ్వలులై కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో భారీగానే విరాళాలు, వితరణల రూపంలో మానవత్వం ప్రతిస్పందించినా ఆ లోటు తీర్చలేనిదే. ఈ క్రమంలో మత్స్యకారుల వలలు, బోట్లు కొట్టుకుపోయి, జీవనాధారం పూర్తిగా కోల్పోయి నిస్సహాయస్థితిలో ఉన్న సంగతి గ్రహించాలి. నిత్యం ప్రకృతితో పోరాడి చేపల వేటతో పొట్ట నింపుకునే ఈ బడుగు జీవులతో పాటు నిరాశ్రయులైన 30 లక్షల కుటుంబాలను ఆదుకునేందుకు అరకొర చర్యలు సరిపోవు. నిబంధనల ముసుగులో సహాయ పునరావాస చర్యలకు ఆటంకం కలుగకూడదు. విపత్తుల మాన్యువల్ ప్రకారం కనీస అవసరాలకు సరిపడా సహాయ చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అనితర సాధ్యంగా నిర్వహిస్తున్నా, ప్రధాన మంత్రి నిధినుండి వెయ్యి కోట్ల రూపాయలను అందిస్తున్నట్లు ప్రకటన వెలువడినా, కార్యరూపంలో అమలు కావడానికి నిరంకుశ అధికార వ్యవస్థ కీళ్ళు వంచి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించుకోడానికి, భవిష్యత్‌లో కూడా విపత్తుల సమయంలో జాతిని ఆదుకునేందుకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేతికి ఎముక లేకుండా సత్వరం సహాయం అందించే మాన్యువల్‌ను రూపొందించుకోవాలి. ఇందుకు ఎదురయ్యే అడ్డంకులను అధిగమించే వ్యవస్థ రూపకల్పన వైపు ప్రభుత్వాలు అడుగులు వేయాలి.

వీలూరి సాంబశివరావు

విషయ సూచిక

1. కళింగ తీర పునరుజ్జీవనానికి 'నోవా' కసరత్తు — 5
   పుడా పార్కు పునర్వైభవానికి ఏలూరి కంకణం
2. అద్దంకులు అధిగమించి పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకుందాం — 7
3. వివిధ పంటల్లో కీటకాల ద్వారా వ్యాపించే వైరస్ తెగుళ్ళు - నివారణ — 8
4. కౌముజు (జపనీస్ క్వయిల్) పిట్ట మాంసం రుచికరం, ఆరోగ్యం — 12
5. తుపాను ప్రభావం - పంటలను కాపాడుకునే విధానం — 14
6. వార్షిక మునగ సాగులో మెలకువలు — 17
7. దానిమ్మలో బాక్టీరియా తెగులు - సమగ్ర నివారణ — 20
8. పత్తిలో చీడ పీడలు - నివారణ చర్యలు — 22
9. దుక్కిదున్నకుండా (జీరో టిల్లేజ్) మొక్కజొన్న సాగు — 24
10. అపరాలపై పెచ్చరిల్లుతున్న మారుక మచ్చల పురుగు — 26
11. క్యాబేజి సాగులో మెలకువలు — 28
12. సమస్య - పరిష్కారం — 32
13. శనగ సాగులో మేలైన పద్ధతులు — 34
14. నీటిని సంరక్షించుకోవాలి — 36
15. ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏలూరి సేవలు అభినందనీయం — 36
16. హరిత గృహాలు - రైతు ఆనంద లోగిళ్ళు — 37
17. ఆధునిక సేద్యంతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న రంగారెడ్డి రైతులు — 41
    పాలిహౌస్‌లలో సాగుకు సై అంటున్న బడుగులు
18. యంత్రాలతో 'శ్రీ'వరి సాగు — 47
19. రైతు రుణమాఫీకి చంద్రబాబు శ్రీకారం — 49
    గన్నవరం వద్ద సాధికార సంస్థ ఏర్పాటు
20. బ్రిటన్‌కు సౌహార్ద్ర ప్రతినిధిగా ఏలూరి — 51
21. రబీ వరి సాగులో మెలకువలు, చీడపీడలు - సస్యరక్షణ — 52

వైరస్ తెగుళ్ళు నివారించే మందులు లేనందున వాటి ఉనికిని ముందుగానే గుర్తించి ఆయా తెగుళ్ళను వ్యాపింపచేసే కీటకాలను సకాలంలో నివారించినట్లయితే వైరస్ తెగుళ్ళ బారి నుండి పంటలను కాపాడుకోవచ్చు. తద్వారా అధిక దిగుబడులను, అధిక ఆదాయాన్ని పొందవచ్చు.

8 వివిధ పంటల్లో కీటకాల ద్వారా వ్యాపించే వైరస్ తెగుళ్ళు - నివారణ

చేతికి వచ్చిన పలు పంటలు కొన్ని చోట్ల పూర్తిగా కొట్టుకుపోగా, కొన్ని చోట్ల భారీ వర్షాలకు, పెనుగాలులకు కోలుకోలేని దెబ్బతీశాయి. అరటి, కొబ్బరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు, మామిడి, జీడిమామిడి, చెరకు కూరగాయల పంటలు దారుణంగా దెబ్బతిన్నాయి.

14 తుపాను ప్రభావం - పంటలను కాపాడుకునే విధానం

నేల దున్నకుండా పంటను సాగుచేసే పద్ధతిని జీరోటిల్లేజి పద్ధతి అంటారు. దున్నడానికయ్యే ఖర్చులు పెరగడం, సమర్థవంతమైన కలుపు మందులు రావడం వల్ల జీరోటిల్లేజి మొక్కజొన్న ప్రాచుర్యం పొందుతోంది. వరి చేను కోసిన తరువాత చూసుకుని మొక్కజొన్న విత్తనాలను నేరుగా విత్తాలి.

24 దుక్కిదున్నకుండా (జీరో టిల్లేజ్) మొక్కజొన్న సాగు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శనగ రబీ పంటగా నల్ల రేగడి భూముల్లో సాగు చేస్తారు. ఈ రెండు రాష్ట్రాల్లో సుమారు 16 లక్షల ఎకరాల్లో సాగవుతుండగా 8.57 లక్షల టన్నుల ఉత్పత్తితో సరాసరి ఎకరాకు 500 కిలోల దిగుబడి వస్తోంది.

34 శనగ సాగులో మేలైన పద్ధతులు



రైతు రుణమాఫీ మింగుడువడని బ్యాంకర్లు ఇప్పటి వరకు రైతుల రుణ జాబితాలను ప్రభుత్వాలకు అందించక పోవడం వల్ల, అందుకు కేటాయించిన 5 వేల కోట్ల రూపాయలను రైతు సాధికార సంస్థకు జమ చేశారు.

50 రైతు రుణమాఫీకి చంద్రబాబు శ్రీకారం

37 హరిత గృహాలు - రైతు ఆనంద లోగిళ్ళు

అనువైన వాతావరణం ప్రకృతి సిద్ధంగా లేనప్పుడు కృత్రిమంగా పంటకాలంలో అందించగలిగితే అధిక దిగుబడులు పొందవచ్చు. ఇందుకు గాను వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో "హరిత గృహాలు" ఎంతో ముఖ్యపాత్ర వహిస్తున్నాయి.

కళింగ తీరం పునరుజ్జీవనానికి 'నోవా' కసరత్తు

వుడా పార్కు పునర్వైభవానికి ఏలూరి కంకణం

హుదూద్ బాధితులకు పర్చూరు వాసుల భూరి వితరణ

ఒక కల చెదిరింది. ప్రకృతి ఒడిలో పచ్చగా పరవశించే తీర ప్రాంతం హుదూద్ తుఫాను దాటికి విలవిలలాడింది. తెలుగు జాతికి పసిడివన్నెలు తెచ్చే ఉద్ధానం మరోసారి కళతప్పింది. దేశానికి రుచికరమైన జీడిపప్పును అందించే పలాస తన పరవశాన్ని కోల్పోయింది. వేలకోట్ల రూపాయల విలువ కలిగిన కొబ్బరి పరిశ్రమ తీరని నష్టాలకు గురైంది. ఉద్యాన రాజధానిగా ఇప్పుడిప్పుడే కొత్త సొబగులు చేకూర్చుకుంటూ తెలుగు కీర్తిని ఆపిల్ పంట పండించడం ద్వారా నింగికి ఎగవేసిన లంబసింగి గజగజా వణికింది. లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తులు కోల్పోయి, మరపడవలు, వలలు కొట్టుకుపోయి మత్స్యకారులు మంచాన పడ్డారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నౌకాశ్రయం, చేపల హార్బన్ కొట్టుకుపోయాయి. తూర్పుతీరంలో 206 కి.మీ వేగంతో పగపట్టిన పెనుగాలులు 60 ఏళ్ళ విశాఖ ప్రగతిని కుప్పకూల్చి మరో 100 ఏళ్ళు వెనక్కు తీసుకువెళ్ళింది.

జీవవైవిధ్యానికి, పచ్చదనానికి పట్టుకోక కట్టిక కళింగతీరం కకావికలమైంది. వందల ఏళ్ళ నాటి చెట్లు కుప్పకూలి, 5 వేలకు పైగా పాడిపశువులు మరణించి, సుందరతీరాన్ని స్మశానమయంగా మార్చిన నేపథ్యంలో ఒక సేవాహృదయం కదిలింది. ఏలూరి ఛారిటబుల్ ట్రస్టు పేరుతో ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో అంధత్వ నివారణకు కృషి చేస్తున్న పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు తన ఆధ్వర్యంలోని నోవా అగ్రిటెక్ కంపెనీ సిబ్బందిని, సస్యరక్షణ మందులను రంగంలోకి దింపి, సేవా రంగంలో నిష్ణాతులైన కార్యకర్తలతో ఈ ప్రాంత పునరుజ్జీవన కార్యక్రమానికి నడుంకట్టారు. వీరితో పాటు పర్చూరు నియోజకవర్గ పెద్దలు, ప్రజలు, యువనేతలు చేయిచేయీ కలిపి ఉత్తరాంధ్రలో సహాయ కార్యక్రమాలకు నడుంకట్టారు.

తీవ్రంగా నష్టపోయిన విశాఖ నగరం మరియు ఉత్తరాంధ్ర నగరాలు, పట్టణాల్లో తిరిగి పర్యావరణ పునరుద్దరణ కొరకు, దెబ్బతిన్న 'వుడా పార్కు', ఇతర పట్టణాలు, నగరాల్లో ఉన్న పార్కుల పునరుజ్జీవణానికి ప్రకాశం జిల్లా, పర్చూరు నియోజకవర్గ శాసన

సభ్యులు ఏలూరి సాంబశివరావు విశేష కృషి జరుపుతున్నారు. స్వయంగా ఉద్యానవన నిపుణుడైన సాంబశివరావు నాలుగు ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు బాగా నష్టపోయిన తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ప్రతిష్టాకరమైన ఉద్యానవనాల పునరుజ్జీవనానికి పర్చూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థల బృందాలు, నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ నెల 21వ తేదీన ఆయన

విశాఖలో ప్రతిష్టాకరమైన వుడా పార్కును సందర్శించి, దాని పునరుజ్జీవన కార్యక్రమంలో విద్యార్థులు, తోటి వ్యవసాయ నిపుణులు, ఉద్యానవన అధికారులతో కలిసి సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతే కాకుండా వుడా పార్కు పునరుద్దరణకు నోవా అగ్రిటెక్ సంస్థ తరపున 5 వేల మొక్కల సత్వర ఎదుగుదలకు పినాకిల్ మరియు నోవా వండర్ సి.డబ్ల్యు.డి.జి మందులను పార్కు నిర్వాహకులకు అందజేస్తున్నట్లు అక్కడికక్కడే ప్రకటించారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించి అక్కడ జరిగిన ప్రకృతి విళయాన్ని స్వయంగా గమనించి స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో తిరిగి మొక్కల పెంపకం, గ్రీన్ బెల్ట్ పునరుద్దరణకు కావలసిన చర్యలను పరిశీలించారు. అదే విధంగా విశాఖ విమానాశ్రయం, హెచ్.పి.సి.ఎల్ కంపెనీ, విశాఖ జింకు కర్మాగారం, హిందూస్తాన్ షిప్‌యార్డు ప్రాంగణాల్లో తిరిగి పచ్చదనాన్ని తీసుకువచ్చేందుకు కావలసిన చర్యలపై దృష్టి సారించారు. కేవలం విశాఖలోనే కాకుండా విజయనగరం, శ్రీకాకుళం వంటి జిల్లా ముఖ్యనగరాలు, అనేక పట్టణాలలో శాస్వత ప్రాతిపదికపైన పచ్చదనం పెంపు కొరకు తనవంతు కర్తవ్యంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటానని ఈ సందర్భంగా సాంబశివరావు హామీ ఇచ్చారు. తుపాను బాధిత జిల్లాల్లో కొబ్బరి, అరటి, వరి, ఇతర ఆహార వాణిజ్య పంటల నష్టం నుండి రైతులు కోలుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సహాయచర్యలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ ఒక వ్యవసాయ, ఉద్యానవన నిపుణుడిగా కష్టకాలంలో రైతులను ఆదుకొనే బాధ్యత తనపై ఉందని తెలిపారు. మంగళవారం ఉదయం కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు నిర్వహించిన అన్ని శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో ఏలూరి సాంబశివరావు పాల్గొని తుపాను బాధితులను ముఖ్యంగా రైతులను ఆదుకునే విషయంలో తన సూచనలను ఆయనకు సమర్పించారు. తుపాను బాధితులు సత్వరం కోలుకోవాలని, ఎంత వీలైతే అంత త్వరగా జన జీవన స్రవంతిలో కలిసి పోవాలని ఆయన అభిలషించారు.

ఇప్పటికే అరవై అయిదు టన్నుల బియ్యాన్ని, నగదు రూపంలో 7 లక్షల 11 వేల రూపాయలను ఆయన పర్యూరు నియోజకవర్గ ప్రజల తరపున బాధిత నియోజకవర్గాలైన విశాఖపట్నం (తూర్పు), విశాఖపట్నం (పశ్చిమ), విశాఖపట్నం (ఉత్తర), విశాఖపట్నం (దక్షిణ), భీమిలి, ఇచ్ఛాపురం నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లకు అప్పగించి, తనవంతు సహాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యూరు నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా పరిషత్ సభ్యులు, తెలుగు యువత, విద్యార్థి, రైతు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- అగ్రిక్లినిక్ డెస్క్

అడ్డంకులు అధిగమించి పాడిపరిశ్రమను అభివృద్ధి చేసుకుందాం

సిఐఐ సదస్సులో పరిశ్రమ, శాస్త్రవేత్తలు, నేతల ఉద్ఘాటన

తాజ్ కృష్ణాలో రోజంతా మేధోమథనం

ప్రపంచంలో పాల ఉత్పత్తిలోనూ, పశువుల పెంపకంలోనూ, అగ్రస్థానంలో ఉన్న మనదేశంలో ప్రజల అవసరాలకు పోను మిగిలిన ఉత్పత్తులు, ఉప ఉత్పత్తుల ద్వారా ఆర్థిక వ్యవస్థకు పరిపుష్టిని చేకూర్చడంతో పాటు, గ్రామీణ ఉపాధికి పెద్దపీట వేయవచ్చునని అక్టోబరు 17వ తేదీన హైదరాబాద్ నగరంలోని హోటల్ తాజ్ కృష్ణాలో జరిగిన సదస్సులో వక్తలు ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

సిఐఐ అనుబంధ సంస్థ ఏపిటిడిసి అభ్యుదయ వ్యవసాయంపై దృష్టి సారించి, ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇటు రైతులకు, అటు పరిశ్రమలకు అందించడానికి చేస్తున్న కృషిలో భాగంగా వినూత్న రీతిలో ఈసారి పాడిపరిశ్రమ అభివృద్ధిపై సదస్సును ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖా మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా సభలో కీలక ఉపన్యాసం చేయగా, జాతీయ పాడిపరిశ్రమ పరిశోధనా సంస్థ (ఎన్‌డిఆర్‌ఐ) నిర్దేశకులు, వైస్‌చాన్సలర్ అయిన ఎకె. శ్రీవాత్సవ సదస్సు ఉద్దేశాలను, అధిగమించవలసిన లక్ష్యాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అందచేశారు.

ముఖ్యఅతిథి పోచారం శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ నూటికి 64 శాతం మంది ప్రజలు ఆధారపడిన వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రామీణ వికాసం, ఉపాధి కల్పన లక్ష్యంగా పాడిపరిశ్రమ అభివృద్ధి, పశుపోషణకు ప్రోత్సాహం తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పాల ఉత్పత్తి స్వయం సమృద్ధి కాని సందర్భంలో దాని అభివృద్ధి కొరకు "మన ఊరు-మన పాడి ప్రణాళిక" పేరుతో ఒక పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఒక ఎకరంలో వరి సాగుకంటే రెండు గేదెల పెంపకం ద్వారా అధిక ఆదాయాన్ని పొందుతున్న మహిళా రైతుల విజయగాథలను వివరిస్తూ పోచారం సమీప భవిష్యత్‌లో ప్రతి ఇంటిలో రెండు గేదెలను మహిళలకు అందించే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లోనే ఉండడం అదృష్టమని, ప్రతిష్టాకరమైన విజయ పాల బ్రాండును రైతులకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా అభివృద్ధి చేసుకోవచ్చునని తెలిపారు. పశుసంవర్ధక శాఖ త్వరలోనే ప్రతి నియోజక వర్గంలో ఒక సంచార పశువైద్య ఆసుపత్రిని నెలకొల్పనున్నదని వివరించారు.

జాతీయ పాడిపరిశ్రమ పరిశోధక సంస్థ డైరెక్టర్ డా॥ ఎ.కె శ్రీవాత్సవ ఈ సందర్భంగా ఉత్తేజకరమైన, రైతులకు, డైరీ అధినేతలకు స్ఫూర్తినిచ్చే సమాచారాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందచేశారు. ప్రపంచంలో పాల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ మనదేశం తలసరి పాల ఉత్పత్తిలో, తలసరి పాల వినియోగంలో వెనుకబడి ఉండడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. మేలు జాతి పశువుల లభ్యత, పశువుల మేత, దాణా కొరత ఇంకా అనేక అవరోధాలను శాస్త్రీయ పద్ధతిలో అధిగమించి, మరింత ప్రయోజనాత్మకంగా తెల్ల విప్లవాన్ని విజయవంతం చేయవచ్చునని తెలిపారు. జాతీయ ఆదాయంలో గణనీయంగా వాటా కలిగి ఉన్నా, ప్రధాన వ్యవసాయానికున్న ప్రాధాన్యత, నిధుల కేటాయింపు లేకపోయినా, భారత రైతులు పౌష్టిక విలువలను అందజేసే పాల ఉత్పత్తిలో తమ కర్తవ్యాలను వినూత్నంగా నిర్వహిస్తున్నారని వివరించారు. తెలంగాణ తో పాటు అన్ని రాష్ట్రాల్లో ఇబ్బడి ముబ్బడిగా డైరీ కళాశాలలను, పశువైద్య కళాశాలలను నెలకొల్పి ఈ రంగానికి నిపుణులను అందించవలసిన అవసరం ఉందని తెలిపారు. పాడిపరిశ్రమపై విధిస్తున్న పన్నులను మినహాయించడంతో పాటు దేశ వ్యాప్తంగా లీటరు పాలపై రైతులకు రూ. 2 రాయితీ కల్పించాలని కోరారు.

పాడి రైతులు రసాయన వ్యర్థాలు, మానవ కలుషితాలు లేని స్వచ్ఛమై పాలను దేశ ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఛీఫ్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్న నాబార్డు ఉన్నతాధికారి జి.జి వెంకేమ్మన్ కోరారు. దానితోపాటు పాడిపరిశ్రమాధిపతులు కూడా దేశ ప్రజలకు స్వచ్ఛమైన పాలు అందించేందుకు, పాడి పరిశ్రమ అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. క్లస్టర్‌లను కనుగొని అభివృద్ధి చేయడం ద్వారా పాల ఉత్పత్తి పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలను తమ సంస్థ గుర్తిస్తుందని తెలిపారు. జాతీయ డైరీ డెవలప్ మెంట్ బ్యాంకు జనరల్ మేనేజర్ సయ్యిద్, పలు ప్రభుత్వ, ప్రవేటు రంగ డైరీ నిపుణులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, కామారెడ్డి డైరీ కళాశాల ప్రిన్సిపల్‌తోసహా అనేక మంది ఈ సదస్సులో పాల్గొన్నారు. డైరీ రైతుల సంఘం అధ్యక్షుడు జితేందర్ రెడ్డి ప్రసంగిసూదితర రంగాల ఉత్పత్తి దారుల లాగానే రైతులు కూడా తాము ఎంతో కష్టపడి ఉత్పత్తి చేసే పాలపై ధరను తామే నిర్ణయించుకునే విధంగా సాధికారతను కోరుతున్నామని వెల్లడించారు. ఆ తరువాత సాయంత్రం వరకు జరిగిన సాంకేతిక అధ్యయన సదస్సులో అనేక మంది కంపెనీల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, పాడిపరిశ్రమాధిపతులు, పాల ఉత్పత్తిదారులు పాల్గొని తమ అభిప్రాయాలను నివేదించారు.

- అగ్రిక్లినిక్ డెస్క్

వివిధ పంటల్లో కీటకాల ద్వారా వ్యాపించే వైరస్ తెగుళ్ళు-నివారణ

ఎం. శేషమహాలక్ష్మి, సైంటిస్ట్ (ఎంటమాలజి), ఎం. శ్రీకాంత్, సైంటిస్ట్ (ఎంటమాలజి), ఎన్.వి.వి.ఎస్. దుర్గాప్రసాద్, సీనియర్ సైంటిస్ట్ (ఎంటమాలజి),
ఎం. ఆదినారాయణ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (ప్లాంట్ పాథాలజి), వై. కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (పల్సన్),
రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్, లాంఫాం, గుంటూరు, ఫోన్ : 9989130480

ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణాలోనూ పండించే పంటల్లో వరి, పత్తి, మిరప, అపరాలు, వేరుశనగ ముఖ్యమైనవి. మనం కొద్ది సంవత్సరాల నుండి పలు పంటల్లో వైరస్ తెగుళ్ళ ఉధృతి ఎక్కువ అవడం గమనిస్తున్నాం. వివిధ రకాల వైరస్ తెగుళ్ళ వల్ల దిగుబడులు బాగా తగ్గిపోయి రైతులు అధిక నష్టాలను చవిచూస్తున్నారు. చాలా వరకు వైరస్ తెగుళ్ళు కీటకాల ద్వారా కలుపు మొక్కల నుండి పంట మొక్కలకు పంటలో ఒక మొక్క నుండి మరొక మొక్కకు త్వరితంగా వ్యాపించడం వల్ల రైతులు వీటిని సకాలంలో గుర్తించలేక పంటను నష్టపోతున్నారు. వైరస్ తెగుళ్ళు సోకిన తరువాత వాటిని నివారించే మందులు లేనందున వాటి ఉనికిని ముందుగానే గుర్తించి ఆయా తెగుళ్ళను వ్యాపింపచేసే కీటకాలను సకాలంలో నివారించినట్లయితే వైరస్ తెగుళ్ళ బారి నుండి పంటలను కాపాడుకోవచ్చు. తద్వారా అధిక దిగుబడులను, అధిక ఆదాయాన్ని పొందవచ్చు.

వరి టుంగ్రో వైరస్ :

ఈ వైరస్ తెగులు పచ్చదోమ లేక దీపపు పురుగుల ద్వారా పంటలో వ్యాప్తి చెందుతుంది. ఈ వైరస్ తెగులు సోకిన మొక్కల్లో ఆకుల చివరల నుండి లేత ఆకుపచ్చ లేక నారింజ రంగులోకి మారతాయి. ముదురు ఆకుల మీద తుప్పు మచ్చలు ఏర్పడతాయి. మొక్కలు గిడసబారిపోయి కురచగా ఉండి సరిగా పిలకలు ఏర్పడవు. మొక్కల నుండి సరిగా వెన్నులు రావు. వచ్చినా చిన్నవిగా గింజలు గట్టిపడక తాలుగా మారతాయి. సాధారణంగా మార్చి, ఏప్రిల్, సెప్టెంబరు మధ్య దీపపు పురుగు ఎక్కువగా ఆశిస్తుంది.

గడ్డి దుబ్బు తెగులు :

ఈ తెగులు సుడిదోమ ద్వారా వరి పంటలో వ్యాప్తి చెందుతుంది. ఈ తెగులు సోకిన మొక్కలు బాగా గిడసబారిపోయి అధిక సంఖ్యలో పిలకలు తొడుగుతాయి. దీనివల్ల మొక్కలు గుబురుగా గడ్డి దుబ్బులు లాగా కనబడతాయి. తెగులు సోకిన మొక్కల్లో ఆకులు సన్నగా, పొట్టిగా

లేత పసుపు రంగుకు మారిపోతాయి. ఆకులపై చిన్న చిన్న తుప్పు రంగు మచ్చలు ఏర్పడి క్రమేపి పెద్ద పెద్ద మచ్చలులాగా మారతాయి. పంట తొలిదశల్లోనే ఆ తెగులు సోకినట్లయితే తెగులు సోకిన మొక్కల్లో కంకులు ఏర్పడక, కంకుల్లో గింజలు గట్టి పడక తాలు గింజలు గా మారిపోతాయి. తెగులు నివారణకు తెగులుకు వాహకాలుగా పనిచేసే సుడిదోమను నివారించుకోవాలి.

పసుపు దుబ్బు తెగులు :

ఈ తెగులు కూడా దీపపు పురుగులు లేక పచ్చదోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది. పసుపు దుబ్బు తెగులు చాలా వరకు గడ్డిదుబ్బు తెగులువలె ఉంటుంది. కాని పసుపు దుబ్బు తెగులు సోకిన మొక్కల్లో ఆకులు బాగా ఎక్కువ పసుపు రంగుకు మారతాయి. ఆకులపై తుప్పురంగు మచ్చలు కూడా కనబడవు. ఈ తెగులు సోకిన మొక్కల్లో కూడా కంకులు ఏర్పడవు.

వరిలో వైరస్ తెగుళ్ళ నివారణ :

టుంగ్రో తెగులును తట్టుకోగల ఎమ్.టి.యు 1002, ఎమ్.టి.యు 1003, ఎమ్.టి.యు 1004, విక్రమార్క, నిధి, ఎన్.ఎల్.ఆర్ 33641, ఎన్.ఎల్.ఆర్ 30491 మొదలైన రకాలను సాగు చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. టుంగ్రో వైరస్ ఆశించే ప్రాంతాల్లో దుబ్బుకు ఒక పక్క దీపపు పురుగు ఉన్నా కూడా తీవ్రంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టాలి. దీపపు పురుగు నివారణకు ఒక లీటరు నీటికి ఒకటిన్నర గ్రా. అసిఫేట్ లేదా 0.25 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ పిచికారి చేయాలి. నుడిదోమ నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేక మోనోక్రోటోఫాస్ 2.2 మి.లీ లేక ఇథోఫెన్‌ప్రాక్స్ 2.0 మి.లీ లేక ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ లేక ధయోమిథాక్సమ్ 0.2 గ్రా. లేక బుప్రోఫెజిన్ 1.6 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

పత్తి తల మాడు తెగులు (టొబాకో స్ట్రీక్ వైరస్ తెగులు) :

పత్తిలో తలమాడు తెగులు టొబాకో స్ట్రీక్ వైరస్ వల్ల వస్తుంది. ఈ వైరస్ వేరుశెనగ, పొద్దుతిరుగుడు, బంతి, సోయాచిక్కుడు వంటి పంటలను కూడా ఆశిస్తుంది. తెగులు సోకిన మొక్కల్లో కొమ్మ చివరి భాగాల్లోని లేత ఆకుల్లో ఈ తెగులుకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయి. లేత ఆకులు పత్రహరితాన్ని కోల్పోవటం లేత పసుపు ఆకుపచ్చ రంగు కలయికతో ఉంటాయి. క్రమేపి గోధుమ రంగులోకి మారతాయి. ఆకుల చివర్లు మాడినట్లు అలాగే కొంచెం మెలి తిరిగినట్లు కుంచించుకుపోతాయి. సాధారణంగా వ్యాధి సోకిన కొమ్మలో ఎదుగుదల ఆగిపోయి గిడసబారతాయి. మిగిలిన మొక్క భాగాల్లో ఎదుగుదల మామూలుగానే ఉంటుంది. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు వైరస్ వ్యాపించిన కొమ్మకు ఉన్న మొగ్గలు ఎండి రాలిపోతాయి.

ఈ టొబాకో స్ట్రీక్ వైరస్ కలుపు మొక్కల నుండి ముఖ్యంగా వయ్యారిభామ పాత్ర వైరస్ వ్యాప్తిలో చాలా ప్రధానమైనది. వయ్యారిభామ మొక్కల్లో ఈ వైరస్ ఉన్నప్పటికీ ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించవు. ఇది కేవలం వ్యాధికారక వైరస్ వృద్ధి చెందుటకు ఉపయోగపడతాయి.

నివారణ :

1. పత్తి పంట దగ్గరలో పొలంలో గట్ల వెంబడి ఉండే వయ్యారి భామ, ఉత్తరేణి, గడ్డిచామంతి వంటి కలుపు మొక్కలను పూతకు రాకముందే పీకి తగుల బెట్టాలి.
2. తామర పురుగులను అరికట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తిని కొంత మేరకు నివారించవచ్చు. ఈ వ్యాధిని అదుపు చేయడానికి కలుపు మొక్కలు పూతకు రాకముందే నివారించడం ఈ రోగనివారణకు ఏకైకమార్గం.
3. ఈ వ్యాధి, బోరాన్, మెగ్నీషియం లోపం, ఆకు పచ్చ తెగులు అనుకొని రైతులు అపోహపడి వివిధ మందులను పిచికారి చేస్తున్నారు. ఎటువంటి రసాయనిక మందులు ఈ రోగనివారణకు అవసరం లేదు.
4. ఈ తెగులు ఆశించిన కొమ్మలకు మాత్రమే గూడ ఎండిపోతుంది. మిగిలిన పత్తి మొక్కంతా ఆరోగ్యంగానే ఉంటుంది. కాబట్టి రైతులు ఈ తెగులు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గట్టు చుట్టూ, బీడు భూముల్లో ఉన్న వయ్యారిభామ, గడ్డిచామంతి, ఉత్తరేణి మొదలైన కలుపు మొక్కలను పూతకు ముందే పీకి తగులబెట్టడం వల్ల తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు.

పెసర, మినుములో పల్లాకు తెగులు :

పల్లాకు తెగులు జెమిని వైరస్ వల్ల కలుగుతుంది. ఈ తెగులును కలుగచేసే వైరస్ కలుపు మొక్కలు, తెగులు సోకిన ఇతర పంట మొక్కల (పిల్లిపెసర) నుండి తెల్లదోమల ద్వారా మినుము, పెసర పంటలకు వ్యాప్తి చెంది అధిక నష్టం కలుగచేస్తుంది. తెగులు సోకిన మొక్కల్లోని ఆకులపై పసుపు, ఆకుపచ్చ రంగు మచ్చలు కనబడతాయి. అందువల్లనే దీనికి మొజాయిక్ అనే పేరు వచ్చింది. తొలిదశలోనే ఈ తెగులు ఆశించినట్లయితే పైరు అంతా పసుపు రంగుకు

మారిపోయి పూత, పిందె ఏర్పడక అత్యధిక నష్టం కలుగుతుంది. కొన్ని సార్లు తెగులు తీవ్రతను బట్టి పంటను దున్ని వేసి మరొక పంట వేసుకోవలసి వస్తుంది. పూత, పిందె దశలో ఈ తెగులు ఆశించినట్లయితే పిందెలు, కాయలు పసుపు రంగులోకి మారి వంకరలు తిరిగి తాలు కాయలుగా మారిపోతాయి. కాయదశలో ఈ తెగులు ఆశించినట్లయితే దిగుబడిలో పెద్దగా నష్టం కలుగనప్పటికీ గింజలు పసుపు రంగుకు మారి నాణ్యత తగ్గడానికి అవకాశముంది.

ఆకుముడత తెగులు (తలమాడు తెగులు / మొవ్వు కుళ్ళు) :

ఇది వైరస్ తెగులు ఉధృతి వర్షాభావ పరిస్థితుల్లో ఎక్కువగా ఉంటుంది. ఇది తామర పురుగుల (త్రిప్స్) ద్వారా ఒక మొక్క నుండి వేరొక మొక్కకు వ్యాప్తి చెందుతుంది. తెగులు ఆశించిన మొక్కల్లో ఆకుల అంచులు వెనుకకు ముడుచుకుని మెలికలు తిరిగి గిడసబారి రాలిపోతాయి. ఆకులు అడుగు భాగంలోని ఈనెలు రక్తవర్ణాన్ని పోలి ఉంటాయి. లేత దశలో వ్యాధి సోకినట్లయితే తలలు మాడిపోయి, గిడసబారి మొక్కలు ఎండిపోతాయి. ముదురు దశలో తెగులు పాక్షికంగా ఉండి అతి తక్కువ కాపు ఉంటుంది. తెగులు వ్యాప్తి చెందడానికి కారణమైన తామర పురుగులను నివారించుకోవాలి.

సీతాఫలం తెగులు (బొబ్బరాకు తెగులు) :

ఈ వైరస్ తెగులు పేను బంక ద్వారా ఒక మొక్క నుండి వేరొక మొక్కకు వ్యాప్తి చెందుతుంది. తెగులు ఆశించిన మొక్కల్లో ఆకుల కాడలు, ఆకులు పెద్దవిగా అయి ఆకుపై ఉబ్బెత్తుగా ముడతలు పడి సీతాఫలం కాయలాగా కనబడుతుంది. ఆకులు ముదురు ఆకుపచ్చ రంగుకు మారతాయి. ఈ తెగులు సోకిన మొక్కలు పూత, పిందె అభివృద్ధి చెందక కాయలు ఏర్పడవు. ఈ తెగులు 70 శాతం వరకు విత్తనం ద్వారా కూడా వ్యాప్తి చెందుతుంది. తెగులు వ్యాప్తి చెందడానికి కారణమైన పేనుబంక పురుగులను నివారించుకోవాలి.

పెసర, మినుములో వైరస్ తెగుళ్ళ సమగ్ర యాజమాన్యం :

వైరస్ తెగుళ్ళు తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక పురుగుల ద్వారా, కలుపు మొక్కల నుండి పంట మొక్కలకు, పంటలో ఒక మొక్క నుండి ఇతర మొక్కలకు వ్యాప్తి చెందుతాయి. ఈ వైరస్ తెగుళ్ళ నిర్మూలనకు ఎలాంటి క్రిమిసంహారక మందులు లేవు కాబట్టి తెగులు వ్యాప్తి కారకాలైనటువంటి తెల్లదోమ, తామరపురుగులను, పేనుబంక పురుగులను అరికట్టడం ద్వారా మాత్రమే ఈ తెగుళ్ళను నివారించగలము.

- పల్లాకు తెగులును తట్టుకునే రకాలను ఎంపిక చేసుకొని సాగు చేసుకోవాలి.
- **పెసర :** ఎల్.జి.జి 407, ఎమ్.ఎల్ 267, పి.డి.యం-54 మరియు ఎల్.జి.జి 460
- **మినుము :** ఎల్.బి.జి 752, పి.యు-31 మరియు టి-9 రకాలను సాగు చేసుకోవాలి.
- థయామిథాక్సమ్ 70 డబ్ల్యు.ఎస్ 5 గ్రా, లేక ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ 5 మి.లీ ఒక కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసి నాటుకున్నట్లయితే పంట తొలిదశలో ఆశించే రసంపీల్చే పురుగులను నివారించవచ్చు.
- పంట చుట్టూ నాలుగు వరుసల్లో జొన్న లేక మొక్కజొన్న పంటను విత్తుకున్నట్లయితే పక్క పొలాల నుండి తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక పురుగులు రాకుండా నివారించవచ్చు.
- పొలంలోనూ, గట్ల వెంబడి కలుపు లేకుండా చూసుకోవాలి. గట్ల మీది కలుపు మొక్కలను, ఇతర రకాల పంట మొక్కలను గమనిస్తూ తెగులు సోకినా కలుపు లేకుండా చూసుకోవాలి. గట్ల మీద కలుపు మొక్కలను, ఇతర రకాల పంట మొక్కలను గమనిస్తూ తెగులు సోకిన కలుపు మొక్కలను, పిల్లి పెసర వంటి ఇతర పంట మొక్కలను పీకి తగులబెట్టాలి.
- పొలంలో పల్లాకు తెగులు కనిపించిన వెంటనే తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి.
- పొలంలో అక్కడక్కడా జిగురు పూసిన పసుపు పళ్ళాలను ఉంచినట్లయితే తెల్లదోమ ఉనికిని, ఉధృతిని అంచనా

వేసుకోవచ్చు. కాని పల్లాకు తెగులు వ్యాప్తికి ఒకటి లేక రెండు తెల్లదోమలు ఉన్నా సరిపోతుంది. కాబట్టి విత్తన శుద్ధి విధిగా నాటించడం, తెల్లదోమ కనిపించిన వెంటనే పురుగు మందులు పిచికారి చేసినట్లయితే పల్లాకు తెగులు బారి నుండి పంటను రక్షించుకోవచ్చు.

- విత్తిన 15 లేక 20 రోజులకు ఒక లీటరు నీటికి 5 మి.లీ వేపనూనె లేక 5 శాతం వేప గింజల కషాయం కాని పిచికారి చేసినట్లయితే పంటను తెల్లదోమ ఆశించకుండా కాపాడుకోవచ్చు. అంతేకాక అప్పటికే పంటలో ఉన్న తెల్లదోమ గుడ్లను, పిల్ల పురుగులను కూడా నాశనం చేసినట్లు అవుతుంది.
- తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ 1.25 మి.లీ లేక మోనోక్రోటోఫాస్ 2.0 మి.లీ లేక ఎసిఫేట్ 1.0 గ్రా. లేక మెటాసిస్టాక్స్ 2.0 మి.లీ లేక ఎసిటమిప్రిడ్ 0.2 గ్రా. లలో ఏదైనా ఒక దాన్ని ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అవసరాన్ని బట్టి మందును మార్చి పదిరోజుల వ్యవధిలో మరోసారి పిచికారి చేయాలి.
- పేనుబంక నివారణకు డైమిథోయేట్ 2.0 మి.లీ లేక ఎసిఫేట్ 1.0 గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లేక ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ మందుల్లో ఏదైనా ఒకదాన్ని ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

కందిలో వెర్రి తెగులు :

ఈ తెగులు నల్లి (మైట్) ద్వారా వ్యాపిస్తుంది. తెగులు సోకిన మొక్కలు లేత పసుపు రంగు కల చిన్న చిన్న ఆకులను ఎక్కువగా తొడుగుతాయి. ఆకులపైవైపు ముడతలుగా మారుతుంది. ఈ తెగులు సోకిన మొక్కలు పూత పూయవు. కొన్ని సార్లు ఈ వ్యంధత్వం పాక్షికంగా అంటే మొక్క కొంత బాగానికి కూడా కలగవచ్చు. దీని నివారణకు పొలంలో ముందుగా ఈ లక్షణాలతో కనిపించే ఒకటి, రెండు మొక్కలను వెంటనే పీకి కాల్చివేయాలి. తరువాత ఈ వైరస్‌ను వ్యాపింపచేసే నల్లిని నివారించడానికి నీటిలో కరిగే గంధకం పొడిని 3 గ్రా. గాని లేదా డైకోఫాల్ 5.0 మి.లీ గాని ఒక లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

మొవ్వు కుళ్ళు తెగులు :

వేరు శనగ, పొద్దు తిరుగుడు పంటల్లో ఈ తెగులు ఎక్కువగా కనిపిస్తుంది. ఈ తెగులు తామర పురుగుల ద్వారా పంటలో వ్యాప్తి చెందుతుంది. వేరుశనగలో లేత ఆకులపై గుండ్రటి వలయాలు లేక చారలు కనిపిస్తాయి. ముదురు ఆకుల్లో ఈ లక్షణాలు కనిపించవు. లేత దశలో తెగులు ఆశిస్తే మొక్కలు గిడసబారి పోయి ఎక్కువ రెమ్మలు వస్తాయి. ఆకులు చిన్నవిగా అయి లేత ఆకుపచ్చ మచ్చలు కలిగి పాలిపోయి ఉంటాయి. 15 రోజుల తరువాత తెగులు ఆశిస్తే మొవ్వు ఎండిపోయి కుళ్ళిపోతుంది. క్రమంగా మొక్క అంతా ఎండిపోతుంది. వేర్లు, ఊడలు, కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్ళిపోతాయి. ఈ తెగులు సోకిన మొక్కల నుండి వచ్చిన వేరుశనగ విత్తనాలు చిన్నవిగా ఉండి, ముడుచుకుని ఉంటాయి.

పొద్దు తిరుగుడులో ఈ తెగులు సోకినప్పుడు ఆకుల మధ్య ఈనె

దగ్గరగా ఉండే భాగం ఎండిపోయి మొదట బూడిద రంగులోను, తరువాత నల్లగా మారి వంకరలు తిరుగుతుంది. తరువాత కాడకు, కాండానికి, పువ్వుకు వ్యాపించి నల్లగా మాడి ఎండిపోతాయి. లేత మొక్కల్లో ఈ తెగులు ఆశిస్తే మొక్కలు సరిగా పెరగక గిడసబారి ఎండిపోతాయి. పూత దశలో వస్తే పువ్వు పూర్తిగా విచ్చుకోక, మెలితిరిగి వంకర టింకరగా అయిపోతుంది. పుష్పభాగాలు దెబ్బతిని విత్తనం సరిగా గట్టిపడదు.

మొవ్వుకుళ్ళు తెగులు వైరస్ తామర పురుగుల ద్వారా వ్యాపిస్తుంది. నివారణకు మొదట తెగులు సోకిన మొక్కలు పీకి తగులబెట్టాలి. తెగులును తట్టుకునే రకాలైన కదిరి -3, ఆర్-8808 వేమన, ఐసిజిఎస్ 11, ఎసిహెచ్ఎస్ 44 వంటి వేరుశనగ రకాలను విత్తుకోవాలి. వేరుశనగలో సజ్జను 7:1 నిష్పత్తిలో అంతరపంటగా లేక చుట్టు 3 లేక 4 సాళ్ళు జొన్న / సజ్జ / మొక్కజొన్న పంట వేయాలి. కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ మందుతో విత్తన శుద్ధి చేసినట్లయితే తొలిదశలో తామర పురుగులు ఆశించకుండా నివారించవచ్చు. తామర పురుగుల నివారణకు లీటరు నీటికి 1 గ్రా. ఎసిఫేట్ లేక 2 మి.లీ డైమిథోయేట్ లేదా 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేక 1.0 మి.లీ ఫిప్రోనిల్ మందును కలిపి పిచికారి చేయాలి.

^

కొమ్ముజు (జపనీస్ క్వయిల్) పిట్ట మాంసం రుచికరం, ఆరోగ్యం

చాలా మందికి మాంసం అంటే గుర్తొచ్చేది కోడిమాంసం, గొర్రె, మేక మాంసం. ముస్లిం సోదరులు ఎక్కువగా ఇష్టపడే ఎద్దు మాంసం. ఎప్పుడూ వీటినే తినడం వల్ల అప్పుడప్పుడు కొత్తదనం కోరుకోవడం సహజం. ముఖ్యంగా అడవిలో దొరికే పిట్టమాంసం, వేట మాంసం చాలా మంది ఇష్టపడతారు. కొత్త రుచులను కోరుకునే మాంసాహారులకు ఒక కొత్తరకమైన రుచిని, అనుభూతిని కలిగిస్తుంది. "క్వయిల్, కొమ్ముజు పిట్టల" మాంసం. వీటిని మొదటిసారిగా జపాన్ దేశంలో పెంచడం మొదలు పెట్టారు. కాబట్టి వీటిని 'జపనీస్ క్వయిల్స్" అని అంటారు. వీటికి మాంసాహారానికి పనికివచ్చే పక్షులకు ఉండవలసిన అర్హతలన్నీ ఉన్నాయి. వీటిని కూడా బ్రాయిలర్, లేయర్ కోళ్ళ వలె అభివృద్ధి చేసి మాంసం, గుడ్ల కోసం అమ్ముకోవచ్చు. ఈ పక్షి ప్రత్యేకత ఏమిటంటే, ఇవి ఎలాంటి పరిస్థితులలైనా తట్టుకుని బతకగలవు. అంతేగాక ఒక కోడిని పెంచే స్థలంలో 8-10 క్వయిల్ పిట్టలను పెంచుకోవచ్చు. 5 వారాల వయసులో ఇవి 150-160 గ్రాముల బరువు వస్తాయి. ఈ వయసులో వీటిని అమ్ముకోవచ్చు. అంతేగాక 6-7 వారాల వయసులో గుడ్లు పెట్టడం ప్రారంభించి సంవత్సరానికి 250-260 గుడ్ల వరకు పెడతాయి. వీటి గుడ్లు చిన్నవిగా ఉంటాయి. ఒక్కోటి 9-11 గ్రా. బరువు ఉంటాయి. 140 గ్రా. బరువున్న కొమ్ముజ పిట్ట నుండి 100 గ్రా. మాంసం వస్తుంది.

కొన్ని ముఖ్యమైన అంశాలు :

- క్వయిల్ పిట్టల మాంసం, కోడిమాంసం కంటే రుచిగా ఉంటుంది. ఈ మాంసంలో ప్రొటీన్స్, మినరల్స్, విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి.
- చిన్నపిల్లల్లో ఈ మాంసం శరీర మరియు మెదడు అభివృద్ధికి తోడ్పడుతుంది. అంతేగాక గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు క్వయిల్ పిట్ట మాంసం, గుడ్లు ఒక మంచి పౌష్టికాహారం.
- క్వయిల్ మాంసం కొన్ని రకాల, నరాల సంబంధ సమస్యలకు ఔషధంగా తోడ్పడుతుంది. అంతేగాక జీర్ణకోశ సంబంధిత వ్యాధులను నయంచేయటంలో, శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచటంలో, చిన్నపిల్లల్లో జ్ఞాపకశక్తిని పెంపొందించటంలో తోడ్పడుతుంది. పవిత్రమైన బైబిల్ ఖురాన్ గ్రంధాలలో కూడా క్వయిల్ మాంసం విశిష్టత గురించిరాసిన ఆధారాలున్నాయి.
- క్వయిల్ మాంసంతో వివిధ రకాల వంటలను తయారుచేసుకోవచ్చు. వీటిలో మాంసం పచ్చడి, తందూరి క్వయిల్ ముఖ్యమైనవి.
- క్వయిల్ మాంసంలో అత్యధికంగా విటమిన్-బి6 (0.52-0.68 మి.గ్రా / 100 గ్రా.) నియాసిన్ (6.0-10.3 మి. గ్రా / 100 గ్రా.), ధయామిన్ (0.10-0.17 మి.గ్రా. / 100 గ్రా.) ఫాంటోధెనిక్ ఆసిడ్ (0.66-1.1 మి.గ్రా. / 100 గ్రా.) మరియు రైబోప్లావిన్ (0.16-0.50 మి.గ్రా. / 100 గ్రా.) ఉంటాయి.
- క్వయిల్ మాంసంలోనే కాక గుడ్లలో కూడా పోషక విలువలున్నాయి. కోడిగుడ్లతో పోలిస్తే యెక్ శాతం ఎక్కువగా అల్బూమిన్ శాతం తక్కువగా ఉంటుంది.
- కోడిగుడ్లతో పోలిస్తే క్వయిల్ గుడ్లలో 3-4 రెట్లు ఎక్కువ పోషక విలువలుంటాయి. కోడిగుడ్డులో 11 శాతం మాంసకృత్తులు ఉంటే క్వయిల్‌లో 13 శాతం ఉంటాయి.

- క్వయిల్ గుడ్లలో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, పొటాషియం, విటమిన్ బి1, బి2, విటమిన్-ఎక్కువగా ఉంటాయి.
- క్వయిల్ గుడ్డులో శరీరానికి మంచి చేసే గుడ్ కొలెస్ట్రాల్ (హెచ్.డి.ఎల్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఏ వయసు వారైనా ముఖ్యంగా హృద్రోగ వ్యాధిగ్రస్తులు కూడా నిస్సందేహంగా తినవచ్చు.

క్వయిల్, కోడిగుడ్లలో ఉండే పోషకపదార్థాల శాతం

పోషక పదార్థం	క్వయిల్ గుడ్డు	కోడిగుడ్డు
కొవ్వు (ఫ్యాట్%)	10.83	11.50
కొలెస్టాల్ (mg /g యెక్)	16.28	17.97
(ప్రొటీన్) (ప్రొటీన్ శాతం)	13.23	12.80
ఎనర్జీ (కేలరీ / 100 గ్రా.)	155	121
విటమిన్-ఎ (Iu/100g)	2947	174
కాల్షియం(mg/100g)	71.81	34.70

- డా॥ జి. శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్,
డా॥ బి. స్వాతి, అసిస్టెంట్ ప్రొఫెసర్,
డా॥ బి. సంపత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, పౌల్ట్రీసైన్సు విభాగం,
పశు వైద్య కళాశాల, కోరుట్ల, కరీంనగర్, ఫోన్ : 9491367458

అగ్రిక్లినిక్ SM

మాసపత్రికకు ఏజెంట్లు కావలెను

ప్రకాశం, గుంటూరు, వరంగల్, ఖమ్మం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లోని ప్రతి మండలానికి అగ్రిక్లినిక్ వ్యవసాయ మాసపత్రికను పంపిణీ చేయడానికి ఏజెంట్లు కావలెను. గత 5 సంవత్సరాలుగా మల్టీ కలర్‌లో దిగ్విజయంగా వెలువడుతున్న అగ్రిక్లినిక్ సమగ్ర వ్యవసాయ మాసపత్రికను గ్రామ గ్రామానికి అందించేందుకు జిల్లా కేంద్రాల్లో ఏజెంట్లను నియమించాలని పత్రిక యాజమాన్యం భావిస్తుంది.

అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఒక పక్క తాము వ్యవసాయం చేస్తూ, రైతులకు వినూత్న సమాచారాన్ని ఆధునిక యంత్ర పరికరాలతో అధిక దిగుబడులు పొందేందుకు అనుగుణమైన చక్కటి వ్యాసాలు, ఫోటోలతో అన్ని పేజీలు రంగులతో అందిస్తున్న ఏకైక సమగ్ర వ్యవసాయ మాసపత్రిక అగ్రిక్లినిక్

మేము ఆచరిస్తూ, తెలిసిన, తెలుసుకున్న పరిజ్ఞానాన్ని రైతులకు అందించాలన్న తపనతో అధునాతన వ్యాసాలలో మీకు అందించాలన్న ఆసక్తితో 'గ్రామాలే మన దేశానికి పట్టుకొమ్మలు' అన్న సూక్తిని ఆదర్శంగా తీసుకుని అగ్రిక్లినిక్ మాసపత్రికను గ్రామీణ ప్రాంతాల్లోని మారుమూల పల్లెలకు కూడా విస్తరింపచేయాలన్న ఆలోచనతో మీ ముందుకు వస్తున్నాము. **ఈ రంగంలో ఆసక్తి, అనుభవం గల ఏజెంట్లు, పంపిణీదారులు ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.**

జనవరితో మొదలయ్యే చందాదారులు వ్యవసాయ సమాచారంతో పాటు 2015 డైరీని కూడా ఉచితంగా అందుకోగలరు.

మా చిరునామా

అగ్రిక్లినిక్ SM

సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

ప్లాట్ నెం.57, హనుమాన్ నగర్, చిన్నతోకట్ట, న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్-500 011,

ఫోన్ : 040-40206238, 9393275789, 9441887778, ఫ్యాక్స్ : 040-27957081

E-mail : agriclinic.org@gmail.com

Visit us at : www.agriclinic.org

హుపాను ప్రభావం - పంటలను కాపాడుకునే విధానం

పి. గురుమూర్తి, జి. సొజన్య రాయ్, వై. రాజశేఖర్, కె. వీరభద్రరావు,
ఏరువాక కేంద్రం, డాట్ సెంటర్, విజయనగరం, ఫోన్ : 9989623801

ఉత్తరకోస్తా జిల్లాలో హుద్ హుద్ తెనుతుఫాన్ ప్రభావానికి పలు వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఆయా పంటలలోని నష్టాన్ని తగ్గించి పంటలను కాపాడుకోవడానికి రైతులు ఆచరించవలసిన సాంకేతిక పద్ధతులు. వాస్తవానికి హుద్ హుద్ తెనుతుఫాను కనీ వినీ ఎరుగని రీతిలో ఉత్తర కోస్తా జిల్లాలను అతలాకుతలం చేసింది. చేతికి వచ్చిన పలు పంటలు కొన్ని చోట్ల పూర్తిగా కొట్టుకుపోగా, కొన్ని చోట్ల భారీ వర్షాలకు, తెనుగాలులకు కోలుకోలేని దెబ్బతీశాయి. అరటి, కొబ్బరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు, మామిడి, జీడిమామిడి, చెరకు కూరగాయల పంటలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో రైతులు తమ అవశేష పంటలను కాపాడుకునేందుకు తీసుకోవలసిన చర్యలను శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుండి ఆపన్నులను ఆదుకునేందుకు, దెబ్బతిన్న పంటలను, పర్యావరణాన్ని పునరుజ్జీవింప చేసేందుకు శాస్త్రవేత్తలు ఈ కింద ప్రచురించిన విధంగా సూచనలు అందజేస్తున్నారు.

వరి :

1. పొలంలోని అధిక నీటిని బయటకు తీసివేయాలి.
2. పైరు వాలిపోతే, వాలిపోయిన చేనును నాలుగు ఐదు దుబ్బులను పైకి లేపి కలిపి కట్టాలి.
3. పంట త్వరగా కోలుకోవడానికి ఎకరాకు 20 కిలోల యూరియా 10 కిలోల పొటాష్ ఎరువులను బూస్టర్ డోస్‌గా వేయాలి.
4. పైకి లేవదీసి కట్టిన చేనుకు పొడ తెగులు ఆశించే అవకాశం ఎక్కువ. కాబట్టి చేనుపై వేలిడామైసిన్ (లీటరు నీటికి రెండు మి.లీ చొప్పున) లేదా హెక్లాకొనజోల్ (లీటరు నీటికి రెండు మి.లీ చొప్పున) పూత తడిచేటట్లు పిచికారి చేయాలి. పొలంలో అధిక నీరు ప్రవహించినట్లయితే కూడా పై మందులలో ఏదో ఒకదాన్ని పైరుపై పిచికారి చేయాలి.

పత్తి :

జిల్లాలో పత్తి చేను ప్రస్తుతం పూత, కాత దశలో అధిక వర్షాల వల్ల చేలో నిలువ నీటిని బయటకు పంపించాలి. రేగడి నేలలోని నీరు నిల్వ ఉన్న పత్తి పైరు ఆకులు పసుపు రంగుకు మారి వడలిపోయి ఎండిపోతాయి. పూత, పిందెలు రాలిపోతాయి. పత్తి కాయలపై మచ్చలు ఏర్పడి కుళ్ళిపోతాయి. నష్ట నివారణకు రైతులు కింది చర్యలను చేపట్టాలి. పొలంలో నిలువ నీటిని పిల్ల కాలువలు ఏర్పాటు చేసి బయటకు తీయాలి. వర్షం తగ్గిన తరువాత కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి మందును లీటరు నీటికి 3 గ్రా. చొప్పున కలిపి పైరు ఆకులు, కాయలు, మొక్క మొదళ్ళు బాగా తడిచేలా పిచికారి చేస్తే కాయలు కుళ్ళ కుండా ఉంటాయి. ఎండు తెగులు ఆశించదు. మొక్కల

మొదళ్ళకు మట్టిని తోసి ఊతం ఇవ్వాలి. పైరు త్వరగా కోలుకోవడానికి రెండు శాతం 19-19-19 ఎరువు ద్రావణాన్ని పైరుపై పిచికారి చేయాలి. ఎకరాకు 25 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ కలిపి బూస్టర్‌డోస్‌గా మొక్క మొదళ్ళకు రెండున్నర అంగుళాల దూరంలో వేసి మట్టితో కప్పాలి. వర్షాలు తగ్గిన తరువాత పండిన పత్తిని ఏరాలి. తడిసిన పైరులో కాయ కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. కాబట్టి ప్లాంటోమైసిన్ (10 లీ, నీటికి 1.25 గ్రా.), కాపర్ ఆక్సీక్లోరైడ్ (లీటరు నీటికి 3 గ్రా. చొప్పున) మందు ద్రావణాన్ని ఆకులు కాయలపై పిచికారి చేయాలి.

చెరకు :

జిల్లాలోని చెరకు ఎక్కువ దశలో పైరు పక్వదశలో ఉంది, కొంత మేర పెరిగే దశలో ఉంది. అధిక గాలులకు పడిపోయిన చెరకు పైరు గడలను మెల్లగా లేవనెత్తి కలిపి జడ చుట్టడం గాని లేదా వెదురు కర్రలతో ఊతం ఇవ్వడం గాని చేయాలి. చెరకు తోటలో నిలువ నీటిని బయటకు పంపించాలి. పంట త్వరగా కోలుకోవడానికి ఎకరాకు 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ ఎరువులను బూస్టర్‌డోస్‌గా వేయాలి. మొవ్వు కుళ్ళు, రసం పీల్చు పురుగులు ఆశిస్తాయి కాబట్టి పైరుపై కార్బండిజమ్ (లీటరు నీటికి 1 గ్రా.), క్లోరిపైరిఫాస్ (లీటరు నీటికి 2.5 మి.లీ) మందు ద్రావణాన్ని పిచికారి చేయాలి. లేత చెరకు తోటలకు ఎకరాకు 30 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ కలిపి మొక్క మొదళ్ళకు రెండున్నర అంగుళాల దూరంలో వేసి మట్టితో కప్పాలి. వరద ప్రాంతాల్లోని చెరకు పైరుకు ఎర్రకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఎక్కువ కనుక పక్వదశలోని పైరును వీలైనంత త్వరగా షుగర్‌ఫ్యాక్టరీలకు తరలించాలి. లేదా బెల్లం తయారీకి తరలించాలి.

మొక్కజొన్న :

కోత దశలోని మొక్కజొన్న పైరు సైక్లోన్ గాలులకు నేలకొరిగింది. చేలో నీటిని బయటకు తీసివేసి వర్షాలు తగ్గిన తరువాత కోత చేపట్టాలి. మొక్క దశలోని మొక్కజొన్న పైరు నీటి నిల్వను తట్టుకోలేదు. కాబట్టి ఇటీవలి కాలంలో విత్తిన మొక్కజొన్న పైరుకు నీటి నిల్వ లేకుండా చూడాలి. లేత పైరు మూడురోజులపైగా ముంపులో ఉంటే అధిక నష్టం ఉంటుంది. కాబట్టి వర్షాలు తగ్గాక పైరును మరలా విత్తాలి.

కోత దశలో ఉన్న మొక్కజొన్న పైరును సైక్లోన్ వర్షాలు తగ్గిన తరువాత కోత చేపట్టాలి. కోసిన మొక్కజొన్న కండెలను ఆరబెట్టాలి.

గోగు :

గోగు పైరు పెరుగుదల దశలో ఉంది. ఈ దశలో నీటి ముంపు వల్ల ఇసుప తెగులు ఆశించే అవకాశం ఉంది. కాబట్టి చేలో అధిక నీటిని బయటకు తీసి వేయాలి. వర్షాలు తగ్గిన తరువాత కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి మందును లీటరు నీటికి 3 గ్రా. చొప్పున కలిపి పైరు మొదళ్ళు తడిచేలా పిచికారి చేయాలి. పంట త్వరగా కోలుకోవడానికి ఎకరాకు 10 కిలోల యూరియా 10 కిలోల పొటాష్ ఎరువులను బూస్టర్ డోస్‌గా వేయాలి.

మామిడి, జీడిమామిడి, సపోటా, నిమ్మ తోటలు :

తోటలలోని పల్లపు ప్రాంతాల్లో నిలిచి ఉన్న నీటిని బయటకు తీసి వేయాలి. పూర్తిగా వేళ్ళు తెగి స్థానచలనం చెందిన చెట్లను తొలగించి కొత్త మొక్కలు నాటుకోవాలి. ఒక వైపు వేర్లు తెగి వంగిన చెట్లకు వంగిన వైపు తూకంగా ఉన్న కొన్ని కొమ్మలను తొలగించి చెట్టుకు ఒకే సారి కాకుండా విడతలగా ఊతం ఇచ్చి నెమ్మదిగా చెట్టును నిలబడేటట్లు చేయాలి. బయటపడ్డ వేళ్ళను మట్టితో కప్పి కాపర్‌ఆక్సీక్లోరైడ్ పొడి మందు కలిపిన ఇసుకను (ఒక కిలో ఇసుకకు 5 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి చొప్పున)మొక్క మొదళ్ళ చుట్టూ చల్లి మట్టితో కప్పాలి. చెట్టు త్వరగా తేరుకోవడానికి, కుళ్ళు తెగులు ఆశించకుండా ఆ చెట్లపై 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్, 10 గ్రా. పొటాషియం నైట్రేట్ కలిపిన ద్రావణాన్ని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

కొబ్బరి తోటలు :

గాలికి విరిగిపోయిన చెట్లకు, మొదలు దెబ్బతిన్న చెట్లను తొలగించి కొత్త మొక్కలను నాటుకోవాలి. చెట్ల మొవ్వు, తల నుండి తిరిగి పూర్తిగా విడిపోకుండా ఇంకా పట్టున్న చెట్లకు విరిగిన

కొమ్మలు కత్తిరించి మూడు గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్, 10 గ్రా. పొటాషియం నైట్రేట్ చొప్పున కలిపిన ద్రావణాన్ని చెట్ల తలకట్టుపై వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి మందు కలిపిన ఇసుకను (ఒక కిలో ఇసుకకు 5 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి) మొక్క మొదలు చుట్టూ చల్లి మట్టితో కప్పాలి.

అరటి, బొప్పాయి తోటలు :

సైక్లోన్ ఈదురు గాలులకు అరటి, బొప్పాయి తోటలు విరిగి నేలమట్టమయ్యాయి. విరిగిన చెట్లకు ముదురు గెలలు గాని, కాయలు గాని ఉంటే కోసి వెంటనే మార్కెట్ చేసుకోవాలి. లేత గెలలను కూర అరటిగా, కూర బొప్పాయిగా అమ్ముకొని సొమ్ము చేసుకోవచ్చు. విరిగిన అరటి చెట్ల మొదలు నరికి బలమైన శంకు ఆకారంలోని ఒక పిలకను పెరగనిస్తే రెండో పంట త్వరగా తీసుకోవచ్చు. బొప్పాయి మొక్కలు విరిగిపోతే కొత్త మొక్కలు నాటాలి. మొక్కలు విరిగిపోకుండా ఒక వైపుకు వాలి ఉంటే అధిక తేమను కాలువల ద్వారా బయటికి తీసి కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి మందు కలిపిన ఇసుకను (1 కి. ఇసుకకు 5 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి) మొక్క మొదలు చుట్టూ చల్లి మొదల్లోకి మట్టిని ఎగదోసి మొక్కలకు ఊతం ఇవ్వాలి. కొన్ని కాయలను తొలగించి మొక్కకు బరువు తగ్గించాలి. మొక్కలు త్వరగా కోలుకోవడానికి లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజమ్, 10 గ్రా. పొటాషియం నైట్రేట్ కలిపిన ద్రావణాన్ని ఆకులు కాయలపై వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. కొత్తగా వేసిన అరటి, బొప్పాయి తోటల్లో వారం పైగా నీరు నిలువ ఉంటే మొత్తం తోట దెబ్బతింటుంది. కాబట్టి వర్షం తగ్గిన తరువాత కొత్త మొక్కలను నాటుకోవాలి.

తమల పాకుల తోట :

తమలపాకుల తోటలోని నిలువ నీటిని బయటకు తీసివేసి, మొక్కలకు గాలి, వెలుతురు తగిలేలా చేయాలి. తమలపాకుల తీగకు ఆధారమైన అవిస చెట్లు విరిగిపోవడం వల్ల తీగలు కిందపడి ఆకులు వదలి కుళ్ళి పోతాయి. ఇటువంటి తమలపాకుల తీగలను మరలా వెదురుకర్రలతో ఊతమిచ్చి నిలబెట్టాలి. ఆకు ఎండు తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంది. కాబట్టి కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి మందును లీటరు నీటికి 3 గ్రా. కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు ఆకులు తీగలపై పిచికారి చేయాలి.

కూరగాయలు :

నారుమళ్ళు :

సైక్లోన్ కారణంగా అధికవర్షాలకు వంగ, మిరప, టమాట, క్యాబేజి వంటి కూరగాయల నారుమళ్ళలో నీరు చేరి నారుకుళ్ళు తెగులు ఆశించి నష్టపరుస్తుంది. దీని నివారణకు అధిక తేమను బయటకు తీసి కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి మందును లీటరు నీటికి 3 గ్రా. కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు నారుమడిని బాగా తడపాలి.

ప్రధాన పొలంలోని కూరగాయల పైరు :

ప్రధాన పొలంలో ఉన్న కూరగాయల పైర్లు చిక్కుడు, టమాట, మిరప, బెండ ఈ అధిక వర్షాలకు నీటి నిలువ జరిగి వడలిపోవడం, వేరు కాండం కుళ్ళు, తెగుళ్ళు ఆశిస్తాయి. వీటి నివారణకు

1. పొలంలో నిలువ నీటిని పిల్ల కాలువలు ఏర్పాటు చేసి బయటకు తీయాలి.
2. ఎండు తెగులు నివారణకు వర్షం తగ్గిన తరువాత కాపర్ ఆక్సీక్లోరైడ్ పొడి మందును లీటరు నీటికి 3 గ్రా. కలిపి పైరు ఆకులు కాయలు బాగా తడిచేలా పిచికారి చేయాలి.

3. పైరు పూత పిందె దశలో ఉంటే ఒక శాతం యూరియా ద్రావణాన్ని వారం వ్యవధిలో రెండు సార్లు మొక్కలపై పిచికారి చేయాలి.
4. టమాట, వంగ, బెండ పైర్లలో లీటరు నీటికి 10 గ్రా. పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19 ఎరువులలో ఏదో ఒక దాన్ని కలిపి పైరు బాగా తడిచేలా పిచికారి చేయాలి.

u

వార్షిక మునగ సాగులో మెలకువలు

దక్షిణ భారతదేశంలో పెంచే వివిధ బహువార్షిక కూరగాయల్లో మునగకు ఎంతో ప్రాముఖ్యముంది. ఈ మధ్యకాలంలో కొన్ని ఏకవార్షిక రకాలను విడుదల చేయడంతో రైతులు వాణిజ్య పంటగా మునగసాగుకు ఆసక్తి చూపుతున్నారు. వార్షిక మునగ సాగుకు ఖర్చు తక్కువ. నాటిన ఆరునెలలకే దిగుబడివస్తుంది. అంతేగాక మునగకు మార్కెట్ కూడా బాగానే ఉంది. కాయలతో పాటు మునగ ఆకులు వైద్యపరంగా ఉపయోగిస్తున్నారు.

వాతావరణం :

మునగసాగుకు వేడి వాతావరణం కలిగిన ప్రాంతాలు అనుకూలం. 20-30^0 సెం. ఉష్ణోగ్రత ఉంటే పెరుగుదలకు అనుకూలం. 30^0 సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే పూత రాలిపోయి, దిగుబడి తగ్గుతుంది. మునగ మొక్కలు ఎక్కువ చలిని, మంచును తట్టుకోలేవు.

నేలలు :

అన్ని రకాల నేలలు మునగ సాగుకు అనుకూలం. కాని అధిక దిగుబడులు పొందడానికి ఎర్రని గరప నేలలైతే మరింత అనుకూలం. కొద్దిపాటి సున్నం ఉన్న నేలల్లో కూడా మునగ సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చు. నేల ఉదజని సూచిక 6-75 మధ్య ఉంటే మునగ సాగుకు అనుకూలం.

సాగుకు అనువైన వార్షిక రకం పి.కె.యం-1 :

మొక్క 4-6 మీటర్ల ఎత్తు వరకు పెరిగి విత్తిన 160-170 రోజుల్లో పూతకు వస్తుంది. కాయ పొడవు 65-70 సెం.మీ, కాయ బరువు 150 గ్రా. మొక్క నుండి 33 కి. లేదా 200-225 కాయల దిగుబడి ఇస్తుంది.

వ్యాప్తి, విత్తన మోతాదు :

ఏక వార్షిక మునగ రకాలు విత్తనం ద్వారా వ్యాప్తి చెందుతాయి. కిలోకు 2500-2600 గింజలుంటాయి. గింజలను కాయ నుండి తీసిన మూడు నెలల లోపల నాటుకుంటే మొలకల శాతం అధికంగా ఉంటుంది. 250 గ్రా. విత్తనం ఒక ఎకరానికి సరిపోతుంది.

విత్తనాలను బాగా నమ్మకమైన, బాగా కాపునిచ్చే మునగ తోటల నుండి సేకరించి నాటుకోవాలి. నారు పెంచడానికి 7×7 అంగుళాల పాలథీన్ సంచుల్లో ఎర్రమన్ను, పశువుల ఎరువు, ఇసుక 2:1:1 నిష్పత్తిలో కలిపి నింపి సంచులను వరుసల్లో పెట్టుకోవాలి. సంచుల్లో నీరు బయటకు పోయేటట్లు 6-8 రంధ్రాలు చేయాలి. సంచుల్లో

మిశ్రమం బాగా తడిచేటట్లు నీరు పోసి ఆరిన ఒక్కొక్క సంచిలో విత్తనాన్ని 2 సెం.మీ. లోతులో నాటి పలుచగా నీరు పోయాలి. నాటిన విత్తనాలు 10 రోజుల్లో మొలకెత్తుతాయి. 30-40 రోజులకు మొక్కలు 15-20 సెం.మీ పెరుగుతాయి. అప్పుడు వీటిని పొలంలో నాటుకోవాలి. మొక్కలు సంచుల్లో ఉన్నప్పుడు ఆశించే ఆకు పురుగులను 1.6 మి.లీ మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ క్వినాల్‌ఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించుకోవచ్చు.

పొలం తయారీ, నాటే విధానం :

మొక్కలు నాటాల్సిన నేలను 4-5 సార్లు దున్నాలి. వార్షిక రకాలకు 2.5 మీ. ఎడంలో వరుసలు చేసి 45×45×45 సెం.మీ గుంతలు 2.5 మీ. ఎడంలో వరుసల్లో చేయాలి. ప్రతి గుంతలో 10 కిలోలు బాగా మాగిన పశువుల ఎరువు వేసి దానితో పాటు 250 గ్రా. వేపపిండి, 250 గ్రా. సూపర్ ఫాస్ఫేట్ కలిపి దీన్ని పై మట్టితో కలిపి గుంతల్లో నింపాలి. గుంతల్లో నీరు పారించి రెండు మూడు రోజుల తరువాత గుంతల్లోకి సంచుల్లోని మొక్కలను వేరు వ్యవస్థ కదలకుండా సంచులను తీసివేసి మార్చాలి. మొక్క నాటిన తరువాత చుట్టూ గట్టిగా అదమాలి. మొక్కలు నాటిన వెంటనే నీరు పెట్టాలి.

నాటేకాలం :

వార్షిక మునగ ఎప్పుడు నాటినా వేసవి ప్రారంభంలోనే పూతకు వస్తాయి. అందువల్ల వేసవి ప్రారంభానికి ఐదారు నెలల ముందుగా అంటే ఆగష్టు-సెప్టెంబరులో పాలిథీన్ సంచుల్లో గానీ, నేరుగా పొలంలో గానీ విత్తుకోవాలి.

నీటి యాజమాన్యం :

మునగలో తగినంత తేమ ఉన్న పరిస్థితుల్లో పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. తక్కువ నీటి సౌకర్యం లేదా ఎక్కువగా నీరు నిలిచే పరిస్థితులను తట్టుకోలేదు. ఆ సందర్భంలో ఆకులు పసుపు

రంగుకు మారి వడలిపోతాయి. వర్షాకాలంలో నీరు పెట్టనవసరం లేదు. మొక్కలు పెరిగే దశలో 7-9 రోజులకొకసారి కాయ కాసే సమయంలో 4-6 రోజులకొకసారి నీరు పారించాలి. బిందుసేద్యంతో అధిక దిగుబడులు పొందవచ్చు.

ఎరువులు :

మొక్కలు నాటిన 3 నెలలకు ఒక్కొక్క గుంటకు 100 గ్రా. యూరియా, 50 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి నీరు కట్టాలి. మొక్కకు ఆరు నెలలకొకసారి, 9 నెలలకు మళ్ళీ 100 గ్రా. యూరియా, 50 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను వేసి నీరు పెట్టాలి.

చిగుర్లు గిల్లడం :

మొక్కలు 75-90 సెం.మీ పెరగగానే వాటి చివరలు తుంచి వేస్తే పక్క కొమ్మలు బాగా వచ్చి కాపు బాగా వస్తుంది. పక్క కొమ్మలు కూడా రెండు అడుగుల లోపు గిల్లివేస్తే మొక్కలు గుబురుగా పెరిగి ఎక్కువ పూత, కాత వచ్చే అవకాశముంది. ఫిబ్రవరి, మార్చిలో కాయకోసినప్పుడు చెట్టును మూడు అడుగుల ఎత్తు వరకు కత్తిరించి రెండో పంటకు ఒక్కోమొక్కకు 100 గ్రా. యూరియా, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 50 గ్రా. పైన తెలిపిన విధంగా వేసి నీరు పెట్టాలి. ఏకవార్షిక రకాల నుండి ఈ విధంగా మూడు సంవత్సరాల వరకు పంట తీసుకోవచ్చు.

గొంగళి పురుగు :

ఈ పురుగు రాత్రి వేళల్లో ఆకులను తిని, పగలు కాండం మీద అన్నీ ఒకే చోట చేరతాయి. వీటిని నివారించడానికి పురుగులకు తగిలేలా మంటపెట్టాలి. ఆకులు, చిరుకొమ్మలలో కలిపి కట్టిన గూళ్ళను గమనించిన వెంటనే 2.0 మి.లీ క్వినాల్‌ఫాస్ ఒక లీటరు నీటిలో కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. చెట్టుచుట్టూ కార్బోఫ్యురాన్ 3జి గుళికలు 15-30 గ్రా. వేసి మట్టితో కప్పడం వల్ల కోశస్థ దశలో ఉన్న గొంగళి పురుగును నివారించవచ్చు.

కాయతొలిచే ఈగ :

వార్షిక ముసగలో వానాకాలంలో ఈ ఈగ ముసగకాయలను ఆశిస్తుంది. పిందె చివరిభాగంలో ఈ ఈగలు గుడ్లు పెట్టడం వల్ల నులిపురుగులు కాయలోనికి చొచ్చుకొని పోయి గుజ్జు తింటాయి. దీనివల్ల కాయ పూర్తిగా అభివృద్ధి చెందదు. కాయల చివరలు ఎండిపోయి సన్నగా వంకరగా మారతాయి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు కాయల చివరల నుండి రంధ్రాల ద్వారా బంక కారుతుంది. దీని నివారణకు పూత దశలో లీటరు నీటికి ఫాసలోన్ 2 మి.లీ కలిపి పిచికారి చేయాలి. పిందె దశలో లీటరు నీటికి డైక్లోరోవాస్‌ను 1 మి.లీ కలిపి మరలా పిచికారి చేయాలి. అవసరమైతే మరోసారి 25 రోజులకు పిచికారి చేయాలి.

తామర పురుగులు, పేనుబంక :

ఇవి చిగుళ్ళ నుంచి రసం పీల్చడం వల్ల కొత్త చిగుర్లు సరిగ్గా రాక మొక్కలు గిడసబారి చెట్టు వెర్రి తెగులు సోకిన విధంగా మారతాయి. ఈ చెట్లలో పూత, కాత ఉండదు. 2 మి.లీ మెటాసిస్టాక్స్ లేదా 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

వేరు కుళ్ళు, కాండం కుళ్ళు :

వర్షాకాలంలో మురుగు నీరు పోయే సౌకర్యం లేని నేలల్లో ఈ కుళ్ళు ఎక్కువగా వస్తుంది. కాండం చుట్టూ ఉన్న బెరడు కుళ్ళి చెట్టు విరిగిపోతుంది. వేర్లు కూడా కుళ్ళి చెట్లు చనిపోతాయి. దీని నివారణకు మొక్కల మొదలు వద్ద ఒక గ్రా. బావిస్టిన్ లేదా 3 గ్రా. డైథేన్ ఎం-45 మందుపొడిని లీటరు నీటిలో కలిపి తడపాలి. మొదలు దగ్గర నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలి. ప్రతి చెట్టు మొదల్లో ట్రైకోడెర్మా విరిడి (2 కిలోల / ఎకరాకు) కలిపిన పశువుల ఎరువును 5 కిలోల చొప్పున వేయాలి.

కాయ కోయడం :

ఏక వార్షిక ముసగ రకాల గింజలు విత్తిన 6 నెలలకే కాపుకొస్తాయి (ఫిబ్రవరి-మార్చిలో). ప్రతి మొక్కకు మొదటి సంవత్సరం 150-200 కాయలు, రెండవ సంవత్సరం 250-400 కాయలు దిగుబడి వస్తుంది. కాయలు కోసిన తరువాత ఒక మీటరు ఎత్తులో కొమ్మలు కార్చి పంటను తీసుకోవచ్చు. వీలైనంత వరకు కాయలను చల్లని వేళల్లో కోసి, నీటిలో పోసి, సంచుల్లో నింపి మార్కెట్‌కు పంపాలి.

మల్చింగ్ :

మొక్కల మొదళ్ళలో 25-100 గేజ్ పాలిథీన్ షీట్‌తో మల్చింగ్ చేయడం ద్వారా నీటిని ఆదా చేయడంతో పాటు కలుపు తగ్గించవచ్చు. ఎరువులు ఆదా అవుతాయి. మొక్కలు ఆరోగ్యవంతంగా పెరుగుతాయి. మల్చిషీట్‌లలో పైన సిల్వర్ రంగు ఉండి కింద నల్ల రంగు ఉండే షీటులు అనుకూలం. మల్చింగ్ పద్ధతి అవలంబించాలంటే డ్రిప్ ద్వారా నీటిని, ఎరువులను అందించడం అవసరం.

- ఎం. రవీంద్రబాబు, డా॥. వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం,
ఫోన్ : 9849733741

దానిమ్మలో బాక్టీరియా తెగులు-సమగ్ర నివారణ

వాణిజ్యపరంగా పండించే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. మంచి పోషక విలువలతో పాటు ఔషధ గుణాలు మెండుగా కల్గిన ప్రశస్తమైన పండు దానిమ్మ. ఈ పండ్ల రసం, పండ్ల తోలు, ఆకులు, వేర్లను అనేక రకాలైన ఆయుర్వేద మందుల తయారీకి ఉపయోగిస్తారు. దానిమ్మను ఆశించే తెగుళ్ళలో బాక్టీరియా తెగులు అధిక నష్టాన్ని కలుగ చేస్తుంది. గాలిలో తేమ శాతం ఎక్కువగా (70 శాతం) ఉండే మాసాలలో వ్యాధి తీవ్రత అధికమవ్వుతుంది. అంతేకాక వేసవిలో కురిసే వర్షాలవల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితులు కూడా ఈ తెగులు వ్యాప్తికి అనుకూలం. సమగ్ర నివారణ చర్యలను రైతాంగం సామూహికంగా పాటిస్తే ఈ తెగులును అదుపులో ఉంచవచ్చు.

తెగులు లక్షణాలు :

బాక్టీరియా తెగులు దానిమ్మ ఆకులను, కొమ్మలను, కాండాల్ని, పూలను, పండ్లను ఆశిస్తుంది. ఆకులపై అక్కడక్కడ నీటితో తడిచిన మచ్చలుగా ఏర్పడి మచ్చల చుట్టూ పసుపు రంగు వలయం ఏర్పడుతుంది. క్రమేపి మచ్చలు ఒక దానితో ఒకటి కలిసి పెద్దవై ఆకులు రాలిపోతాయి. నీటితో తడిచిన మచ్చల, కొమ్మలపైన, కాండాలపైన ఏర్పడి మచ్చలు ఒకదానితో ఒకటి కలసి పెద్ద మచ్చలుగా ఏర్పడి అక్కడి కణజాలం కుళ్ళి విరిగిపోతుంది.

కాయలపై ఎక్కువ సంఖ్యలో నీటితో తడిచిన మచ్చలు ఏర్పడి, క్రమేపి ఒకదానితో ఒకటి కలసి పెద్ద మచ్చలుగా ఏర్పడతాయి. ఈ మచ్చలపై '+' ఆకారంలో, 'Y' ఆకారంలో చీలికలు ఏర్పడి కాయలు కుళ్ళిపోతాయి.

తెగులు కారకం, వ్యాప్తి :

ఈ తెగులు జాంథోమోనాస్ ఆక్సనోఫోడిస్.పి.వి పునికే అనే బాక్టీరియా వల్ల కలుగుతుంది. ఈ తెగులు ఆశించిన అంటు మొక్కల ద్వారా కత్తిరింపులకు ఉపయోగించే కత్తెరల ద్వారా, గాలితో కూడిన వర్షాల ద్వారా వ్యాప్తి చెందుతుంది.

సమగ్ర నివారణ పద్ధతులు :

- రోగ రహిత అంటు మొక్కలు మాత్రమే ఎన్నుకొని నాటు కోవాలి.
- మొక్కలను 4×4 మీ. దూరంలో నాటుకుంటే తెగులు వ్యాప్తి తగ్గుతుంది.
- తెగులు ఆశించిన కొమ్మల భాగాలను అంగుళం కింది వరకు కత్తిరించి కాల్చివేయాలి. కత్తిరించిన భాగాలకు బోర్డోపేస్టు పూయాలి.
- కత్తిరింపు సమయంలో వాడే కత్తెరలను 1 శాతం సోడియంహైపోక్లోరైట్ ద్రావణంలో 30 నిమిషాలు ఉంచి శుద్ధిచేసి ఉపయోగించాలి.
- సెప్టెంబరు, అక్టోబరులలో వచ్చే పూతను మాత్రమే పంటకు వదలాలి.
- నేలపై రాలిన ఆకులను, తెగులు సోకిన కొమ్మలను ఎప్పటికప్పుడు తీసి కాల్చివేయాలి.
- నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులతో పాటు జింక్, బోరాన్, ఇనుము లాంటి సూక్ష్మధాతువులను వేయడం వల్ల చెట్టుకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- దానిమ్మ మొక్కలపై పిచికారి చేసే శిలీంధ్ర మందులకు తోడుగా జిగురు ద్రావణాన్ని తప్పక కలపాలి.
- చెట్టు పాదుల్లో బ్లీచింగ్ పౌడర్‌ను (8–10 కి. / ఎ) చల్లడం వల్ల రాలిన ఆకుల్లో ఉన్న బాక్టీరియా నశిస్తుంది.
- కత్తిరింపుల తరువాత వచ్చిన కొత్త చిగుర్ల పైన, ఆకాశం మేఘావృతమై అడపాదడపా వర్షాలు పడుతున్నప్పుడు, తెగులు లక్షణాలు కనిపించిన వెంటనే కాపరాక్సిక్లోరైడ్ 30 గ్రా.స్టెరెప్టోసైక్లిన్ 5 గ్రా. 10 లీ. నీటిలో కలిపి 10 రోజుల వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.
- దానిమ్మకు నీటి అవసరం తక్కువ కనుక సరిపడు నీరు మాత్రమే అందించాలి. ఎక్కువ నీరు ఇవ్వడం వల్ల కొత్త చిగుర్లు అధికంగా వచ్చి బాక్టీరియాకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయి.
- పూత సమయంలో కాపరాక్సీక్లోరైడ్‌కు బదులుగా కార్బండిజమ్ (1 గ్రా. 1 లీ.) కలిపి పిచికారి చేయాలి.

- జి. మహేష్‌బాబు, కె. మదన్ మోహన్‌రెడ్డి,
బి. కళ్యాణి, ఎస్. ఓమ్‌ప్రకాశ్,
ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం,
రాజేంద్రనగర్, హైదరాబాద్, ఫోన్ : 9000967399

Partners:

Department of Agriculture & Co-operation
Government of India

Government of Andhra Pradesh
Department of Industry & Commerce
Department of Agriculture & Cooperation

Media Partners :

అగ్రిక్లినిక్ సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

Kisan Media Innovations Pvt. Ltd.

APTDC
Andhra Pradesh Technology Development and Promotion Centre

An Autonomous Society of :

Government of Andhra Pradesh

CII Confederation of Indian Industry

TIFAC

naarm

ANGRAU

ఆధునిక వ్యవసాయానికి
అవసరమయ్యే సాంకేతికత

ఎపి-టెక్ 2014

సదస్సు మరియు ప్రదర్శన

6-8 డిసెంబరు 2014, లాం ఫాం, గుంటూరు, ఆం.ప్ర.

ఎపి-టెక్ 2014 గుంటూరులో

సమావేశం, ప్రదర్శన లక్ష్యం

ఇటీవల ఆవిర్భవిస్తున్న విజ్ఞానాన్ని పంచుకోవడం, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెంచడం మొదలైన వాటి గురించి రైతులకు బోధించి, శిక్షణ ఇచ్చేందుకు వేదికను రూపొందించడం.

ప్రస్తుత వ్యవసాయ విధానాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ రంగం వాణిజ్యీకరణ, పరిశ్రమ అవసరాలు, నాణ్యతా నియంత్రణ, దేశానికి నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో ఎదురయ్యే అవరోధాలను విశ్లేషించి ఈ రంగం అభివృద్ధికి రోడ్ మ్యాప్‌ని రూపొందించడం.

వివిధ మార్కెట్లలో అవకాశాలను గుర్తించి అవగాహన, వాటిని పొందే విధానాన్ని తెలియజేయడం.

వ్యవసాయ రంగంలో వాణిజ్య అవకాశాల కొరకు ఎదురు చూస్తున్న భారతీయులకు మరియు విదేశీయులకు వ్యవసాయ ఉత్పత్తుల విలువలను పెంచడంలో దిశానిర్దేశం చేస్తుంది.

వ్యవసాయదార్లను ప్రపంచ మార్కెట్‌తో పోటీపడి సాధించవలసిందిగా అభ్యర్థిస్తుంది.

ప్రదర్శకుల ప్రొఫైల్

❖ ప్రభుత్వ ఏజన్సీలు ❖ జాతీయ, అంతర్జాతీయ ఏజన్సీలు ❖ వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, పనిముట్ల తయారీ దారులు ❖ వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారస్థులు ❖ నీటి పారుదల, నీటి యాజమాన్య పరిష్కారాన్ని చూపేవారు ❖ విత్తన, ఎరువుల, రసాయన పరిశ్రమలు ❖ ప్లాస్టిక్ కల్చర్ ఇండస్ట్రీలు ❖ ఫుడ్ ప్రాసెసింగ్ పరికరాల తయారీ దార్లు ❖ అగ్రి మరియు ఫుడ్ ఎక్స్‌పోర్టు కంపెనీలు ❖ వ్యవసాయ మార్కెటింగ్, కాంట్రాక్టు వ్యవసాయం ❖ గ్రీన్ హౌస్ వ్యవసాయ నిపుణులు ❖ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థలు ❖ వ్యవసాయ నిపుణులు ❖ వ్యవసాయ బీమా కంపెనీలు ❖ హార్టికల్చర్, ఫ్లోరికల్చర్ కంపెనీలు ❖ ఆర్గానిక్ మరియు ఇనార్గానిక్ కంపెనీలు ❖ పాడి, కోళ్ళ, ఆక్వా కల్చర్ కంపెనీలు ❖ అగ్రి వేస్ట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు ❖ స్టోరేజ్ పరికరాలు, సైలోస్ తయారీదార్లు ❖ భూసార పరీక్షా కేంద్రాలు / ధృవీకరణ కంపెనీలు ❖ అగ్రో ఫారెస్ట్రీ కంపెనీలు

ప్రవేశం ఉచితం

APTDC

మరిన్ని వివరాలకు సంప్రదించండి :

ఎస్. జ్యోతి కుమార్
డైరెక్టర్ & హెడ్

డా. ఇ. నారాయణ
ఎ.డి.ఆర్., ఆర్.ఎ.ఆర్.ఎస్., గుంటూరు.

ఎమ్. దినేశ్‌బాబు
ఈవెంట్ కో-ఆర్డినేటర్, మొబైల్ : 8008234556

ఆంధ్రప్రదేశ్ టెక్నాలజ డెవలప్‌మెంట్ & ప్రమోషన్ సెంటర్
ప్లాట్ నెం. 7, 2వ ఫ్లోర్, రీగల్ హౌస్, మోతిలాల్ నెహ్రూ నగర్,
బేగంపేట, హైదరాబాద్ - 500 016
ఫోన్ : 91-40-27765835 / 37
ఫ్యాక్స్ : 91-40-27765836
Email: macha.dinesh@cii.in, dinesh@aptdc.com, jkumar@cii.in

పత్తిలో చీడపీడలు - నివారణ చర్యలు

సాధారణంగా పత్తి విత్తిన 50-60 రోజుల వరకు రసంపీల్చే పురుగులైన పేనుబంక, పచ్చదోమ, తామర పురుగులు ఆశించేవి. కాని మారిన సాగు పద్ధతులు, వాతావరణ పరిస్థితుల వల్ల పేనుబంక, పచ్చదోమ దాడాపు పంట చివరి కాలం వరకు ఆశించి నష్టపరుస్తున్నాయి. అలాగే పైరు పూత, పిందె, కాయ దశల్లో తెల్లదోమ, పిండి పురుగు, నల్లి, కాయతొలిచే పురుగులైన నల్లమచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు, పొగాకు లద్దె పురుగు, గులాబి రంగు పురుగులు ఆశించి ఎక్కువ నష్టం కలుగచేస్తాయి.

రసం పీల్చే పురుగులు :

పేనుబంక ఆశించిన మొక్కలు 10-20 శాతం, పచ్చదోమలు ఆకుకు 2, తెల్లదోమ తల్లి పురుగులు ఆకుకు 6, పిల్ల పురుగులు 20, తామర పురుగు తల్లి పురుగులు ఆకుకు 10 ఉన్న ఎడల ఆయా పురుగుల వల్ల పంటకు నష్టం అధికంగా ఉంటుంది.

రసం పీల్చే పురుగులు-యాజమాన్యం :

పచ్చ, తెల్ల దోమలను తట్టుకునే రకాలను సాగు చేయాలి. కిలో విత్తనానికి తగినంత జిగురు కలిపి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ 70 డబ్ల్యుఎస్ లేక 4 గ్రా. థయోమిథాక్సమ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తితే 30-40 రోజుల వరకు పురుగులను నివారించవచ్చు. కిలో విత్తనానికి పై విధంగా 40-50 గ్రా. కార్బోసల్ఫాన్‌తో శుద్ధి చేసి విత్తితే 30 రోజుల వరకు రసం పీల్చే పురుగుల నుండి రక్షణ ఉంటుంది. మోనోక్రోటోఫాస్ లేదా మిథైల్ డెమటాన్, నీరు1:4 నిష్పత్తిలో లేక ఇమిడాక్లోప్రిడ్ 200 యస్.యల్, నీరు 1:20 నిష్పత్తిలో కలిపిన ద్రావణం విత్తిన 20, 40, 60 రోజుల్లో పురుగుల నష్ట పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్క లేత కాండానికి బ్రష్‌తో పూస్తే రసం పీల్చే పురుగులను అదుపులో ఉంచుతుంది. ఈ పద్ధతి వల్ల పురుగు మందు ఖర్చు తగ్గడమే కాక వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది. చివరిగా అవసరాన్ని బట్టి లీటరు నీటికి మోనోక్రోటోఫాస్1.6 మి.లీ లేదా మిథైల్ డెమటాన్ 2 మి.లీ లేదా ఇమిడాక్లోప్రిడ్ 200 యస్.యల్ 0.4 మి.లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథాక్సామ్ 0.2 గ్రా. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. మోతాదులో కలిపి పిచికారి చేయాలి.

గమనిక :

1. ఇమిడాక్లోప్రిడ్‌తో విత్తన శుద్ధి చేసిన విత్తనాలను విత్తడానికి ముందు నీళ్ళలో నానబెట్టరాదు.
2. రసం పీల్చే పురుగుల నివారణకు తొలిదశలో ఎక్కువసార్లు పురుగు మందులు పిచికారి చేయరాదు.
3. తెల్లదోమ ఉధృతి ఎక్కువగా ఉంటే పసుపు రంగు డబ్బాలకు జిగురుపూసి ఉంచితే తెల్లదోమలు ఆకర్షింపబడి జిగురుకు అంటుకొంటాయి.
4. తెల్లదోమ ఆశించినప్పుడు పైరిత్రాయిడ్ మందుల వాడకాన్ని వెంటనే నిలిపివేయాలి.
5. తెల్లదోమను అదుపులో ఉంచడానికి లీటరు నీటికి 2 మి.లీ ట్రైజోఫాస్ లేక ప్రొఫినోఫాస్ 5 మి.లీ వేపనూనె కలిపి ఆకుల అడుగు భాగాన పడేటట్లు పిచికారి చేయాలి.
6. ఈ పురుగు తొలిదశలో అక్కడక్కడ కనిపించినప్పుడు పురుగు సోకిన మొక్క భాగాలను కత్తిరించి తగులబెట్టాలి. లేదా పిండిపురుగు ఆశించిన ఎండిపోయిన మొక్కలను పీకి తగులబెట్టాలి.

7. పిండినల్లి పంట దశలోనే గుర్తించి, కాండానికి మందు పూత ద్వారా నివారించుకోవాలి. లేదా లీటరు

నీటికి 1 మి.లీ డైక్లోరోవాస్‌తో పాటు 3 మి.లీ మిథైల్ పెరాథియాన్ లేక మలాథియాన్ లేదా ట్రైజోఫాస్ లేదా మోనోక్రోటోఫాస్ లేదా ప్రొఫినోఫాస్ పిచికారి చేయాలి.

8. ఎర్రనల్లిని అదుపులో ఉంచడానికి లీటరు నీటికి 3 గ్రా. 50 శాతం నీళ్ళలో కరిగే గంధకం లేక 5 మి.లీ డైకోఫాల్ కలిపి పిచికారి చేయాలి.

కాయతొలుచు పురుగులు :

10 శాతం పూతకు నష్టం వాటిల్లినప్పుడు మొక్కకు ఒక పచ్చ పురుగు గుడ్డు లేదా లార్వా ఉన్నప్పుడు 10 మొక్కలకు ఒక లద్దె పురుగు గుడ్డు సముదాయం గమనించినప్పుడు 10 శాతం గులాబి రంగు పురుగు ఆశించిన గుడ్డి పూలు గుర్తించినప్పుడు కాయతొలుచు పురుగుల వల్ల పంటకు నష్టం అధికంగా ఉంటుంది.

కాయతొలుచు పురుగుల సమగ్ర సస్యరక్షణ :

1. పంట మార్పిడి పద్ధతి అవలంబించాలి.
2. వేసవి దుక్కులు లోతుగా దున్నాలి.
3. 25 శాతం సేంద్రియ ఎరువులు 75 శాతం రసాయన ఎరువులు వాడాలి.
4. అలసంద, కొర్ర, సోయాచిక్కుడు, పెసర, మినుము, గోరుచిక్కుడు 1:2 నిష్పత్తిలో అంతర పంటలుగా వేయాలి. చేను చుట్టూ నాలుగు వరుసల జొన్న లేక మొక్క జొన్న కంచె పంటగా వేయాలి.
5. లద్దె పురుగును ఆకర్షించడానికి ఎకరాకు 50 ఆముదపు మొక్కలు చేనంతా అక్కడక్కడ పెట్టి, ఆముదపు మొక్కలపై పెట్టిన లద్దె పురుగు గుడ్లను, జల్లెడ ఆకులను ఏరి నాశనం చేయాలి.
6. శనగపచ్చ పురుగును ఆకర్షించటానికి ఎకరానికి 100 పసుపు రంగు పూలు పూచేబంతి మొక్కలు పెట్టి మొగ్గలు, పూలలో ఉన్న పురుగులను ఏరి వేయాలి.
7. లద్దె పురుగుల వలసను నియంత్రించడానికి చేనుచుట్టూ అడుగులోతున చాలు తీసి ఫాలిడాల్ లేక లిండేన్ పొడి మందు చల్లుకోవాలి.
8. శనగపచ్చ పురుగు, లద్దె పురుగుల ఉనికిని, ఉధృతిని అంచనా వేయడానికి ఎకరాకు 4 లింగాకర్షణ బుట్టలు పెట్టాలి. ప్రతి బుట్టలో కొన్ని రోజులు వరుసగా రోజుకు గులాబి రంగు పురుగులు 8, శనగపచ్చ పురుగులు 10, పొగాకు లద్దె పురుగులు 20, మచ్చల పురుగులు 15 పడిన ఎడల సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
9. విత్తిన 80-100 రోజుల మధ్యకాలంలో శనగపచ్చ పురుగు సోకిన మొక్కల తలలు తుంచాలి.
10. పురుగు గుడ్లను, మొదటిదశ పిల్ల పురుగులను నివారించడానికి 5 శాతం వేపగింజల ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి.
11. బాక్టీరియా సంబంధిత మందులు ఎకరాకు 400 గ్రా. లేక 400 మి.లీ పిచికారి చేయాలి.
12. పురుగులను తినే పక్షులు వాలడానికి వీలుగా 'టి' ఆకారపు కర్రలను లేక పంగల కర్రలను ఎకరాకు సుమారు 15-20 పెట్టాలి.
13. గులాబిరంగు పురుగు ఉధృతి తగ్గడానికి గడ్డి వ్యూలను ఏరివేయాలి.

14. పురుగుల నష్ట పరిమాణం దృష్టిలో ఉంచుకొని లీటరు నీటికి ట్రైజోఫాస్ 2 మి.లీ లేదా క్వినాల్‌ఫాస్ 2.5 మి.లీ లేదా క్లోరిపైరిఫాస్ 3 మి.లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. పిచికారి చేయాలి. ఒకే మందు ఎక్కువ సార్లు పిచికారి చేయకుండా మందులు మార్చి వాడుకోవాలి.
15. పచ్చపురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మూడవదశ దాటిన పచ్చపురుగును చేతితో ఏరివేసి ఇండాక్సాకార్బ్ లీటరు నీటికి 1 మి.లీ లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా. కలిపి పిచికారి చేయాలి.
16. పొగాకు లద్దె పురుగును అదుపు చేయడానికి విషపు ఎరను వాడాలి. (ఎకరానికి 10 కిలోలు తవుడు 2 కిలోలు బెల్లం వీటితో పాటు 750 మి.లీ క్లోరిపైరిఫాస్ లేదా 300 గ్రా. థయోడికార్బ్ జోడించి ఈ మిశ్రమానికి తగినన్ని నీళ్ళు కలిపి చిన్న చిన్న ఉండలుగా చేసుకొని సాయంత్రం సమయంలో పొలమంతా వెదజల్లాలి.

గమనిక :

1. మొక్క లేత ఆకులపైన, మొగ్గలపైన పెట్టే పచ్చపురుగు గుడ్లను నాశనం చేయాలి.
2. మూడవదశ దాటిన పచ్చపురుగు మీద పురుగు మందులు ఆశించినంత సమర్థవంతంగా పనిచేయవు కాబట్టి చేతితో ఏరివేసి సస్యరక్షణ చేపట్టాలి.
3. పంట కాలంలో సింథటిక్ పైరిత్రాయిడ్ మందులు ఒకటి లేక రెండుసార్లు అవసరాన్ని బట్టి పిచికారి చేయాలి.
4. మందు ద్రావణాన్ని సిఫారసు చేసిన మోతాదులో సిఫార్సు చేసిన సస్యరక్షణ పరికరాలతో సరైన పద్ధతిలో పిచికారి చేయాలి.

- డి. మౌనిక (రీసెర్చ్ అసోసియేట్, ఎంటమాలజి),
డా. ఎ. శ్రీనివాస్ (ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్),
వి. జ్యోతిస్వరూప (రీసెర్చ్ అసోసియేట్, సేద్య విభాగం),
డా. యు. పావని (రీసెర్చ్ అసోసియేట్, హార్టికల్చర్),
కృషి విజ్ఞాన కేంద్రం, పందిరిమామిడి,
తూర్పుగోదావరి జిల్లా, ఫోన్ : 9490179720

దుక్కి దున్నకుండా (జీరో టిల్లేజ్) మొక్కజొన్న సాగు

నేల దున్నకుండా పంటను సాగుచేసే పద్ధతిని జీరోటిల్లేజి పద్ధతి అంటారు. ఈ కాలంలో దున్నడానికయ్యే ఖర్చులు పెరగడం, సమర్థవంతమైన కలుపు మందులు రావడం వల్ల జీరోటిల్లేజి మొక్కజొన్న ప్రాచుర్యం పొందుతోంది. వరి చేను కోసిన తరువాత పొలంలో దుక్కి దున్నకుండానే పదును చూసుకుని మొక్కజొన్న విత్తనాలను నేరుగా విత్తాలి. ఈ విధానంలో రైతుకు ఎకరాకు రూ.1500/- వరకు ఖర్చులు ఆదా అవడమే కాక నెల రోజుల పంట కాలం కలసి వస్తుంది.

విత్తన శుద్ధి :

కిలో విత్తనానికి 3.0 గ్రా మాంకోజెబ్ లేదా థైరమ్ లేదా కాప్టాన్‌తో విత్తనశుద్ధి చేసుకున్నట్లైతే తొలి దశలో మొక్కలను ఆశించే తెగుళ్ల బారి నుండి కాపాడుకోవచ్చు.

విత్తు కాలం :

వరి కోతల అనంతరం నవంబరు నుండి డిసెంబరు వరకు విత్తుకోవచ్చు.

విత్తు పద్ధతి :

జీరోటిల్లేజి పద్ధతిలో భూమిని దుక్కి చేయవలసిన అవసరం లేదు. నేల స్వభావాన్ని బట్టి మొక్కజొన్న విత్తనం మొలకెత్తడానికి అనువైన తేమ నేలలో ఉండేటట్లు వరికి ఆఖరి తడి ఇచ్చు కోవాలి. వరి కోత అనంతరం తాడును ఉపయోగించి హెక్టారుకు సుమారుగా 60,000 -80,000 మొక్కల సాంద్రత ఉండేటట్లు చూసుకోవాలి. విత్తనాలను ఒక అంగుళం లోతులో విత్తుకోవాలి. పది రోజుల తరువాత కుదురుకు ఒక మొక్కజొన్నను ఉంచి మిగతావి పీకేయాలి.

ఎరువుల యాజమాన్యం :

హెక్టారుకు 200-240 కిలోల నత్రజని, 80 కిలోల భాస్వరం, 80 కిలోల పోటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. నత్రజని ఎరువును 1/4వ వంతు విత్తేటపుడు, 1/4వ వంతు 25-30 రోజుల మధ్య, 1/4వ వంతు 45-50 రోజుల మధ్య, మిగిలిన 1/4వ వంతు 60-65 రోజుల మధ్య వేయాలి. మొత్తం భాస్వరం ఎరువును విత్తే సమయంలో వేయాలి. పొటాష్ ఎరువును సగం విత్తే సమయంలో, మిగతా సగం విత్తిన 60-65 రోజుల మధ్యలో వేసుకోవాలి.

కలుపు యాజమాన్యం :

వరి మాగాణుల్లో భూమిని దున్నడం ఉండదు కనుక కలుపు ఎక్కువగా వస్తుంది. దీని నివారణకు హెక్టారుకు 2.5 కిలోల అట్రాజిన్ 50 శాతం పొడి, 500 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 48 గంటల లోపు నేలంతా బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

నీటి యాజమాన్యం :

వరి మాగాణుల్లో తేమను నిలుపుకునే శక్తి ఎక్కువగా ఉంటుంది కాబట్టి అవసరాన్ని బట్టి 3-4 నీటి తడులు ఇస్తే సరిపోతుంది. ముఖ్యంగా పంట సున్నిత దశలలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి.

దిగుబడి :

హెక్టారుకు మధ్యకాలిక రకాలు 7-8 టన్నులు, దీర్ఘకాలిక రకాలు 8-10 టన్నుల దిగుబడినిస్తాయి.

లాభాలు :

1. ప్రధాన పొలం తయారయ్యే ఖర్చును ఆదా చేసుకోవచ్చు.
2. ప్రధాన పొలం తయారుకు అయ్యే సమయాన్ని తగ్గించుకోవచ్చు.
3. నేల స్వభావాన్ని బట్టి 2-3 నీటి తడులు ఆదా చేసుకోవచ్చు.
4. అంతర కృషి చేయవలసిన అవసరం లేదు.
5. మొక్క మొలకెత్తినప్పటి నుండి వేరు వ్యవస్థ బలంగా ఉండి గాలికి మొక్క పడిపోదు.
6. మొక్కల ఎత్తు ఒకే రకంగా ఉండి, కంకి కూడా ఒకే సైజులో ఉండి దిగుబడి పెరిగే అవకాశం ఉంది.
7. రాత్రిపూట కరెంటు సమయాలలో కూడా నీటిని కూలీ అవసరం లేకుండా పారించవచ్చు.
8. 10-15 రోజులు ముందుగా కోతకు వస్తుంది.
9. వరి కోతకాలు భూమిపై సమాంతరంగా పరుచబడి కలుపును తగ్గించడమే కాకుండా, తేమ తొందరగా ఆరిపోకుండా ఉండి మొక్కకు నిరంతరం పోషక పదార్థాలను అందించడం వల్ల జొన్న దిగుబడులు పెరుగుతాయి.

- జ్యోతి స్వరూప వడ్లమూడి (రీసెర్చ్ అసోసియేట్)

డా॥ ఎ. శ్రీనివాస్ (ప్రోగ్రాం కో-ఆర్డినేటర్),

ఐ. గోవర్ధనరావు (ఎస్ఎంఎస్), డి. మౌనిక (రీసెర్చ్ అసోసియేట్),

యు. పావని (రీసెర్చ్ అసోసియేట్) కృషి విజ్ఞాన కేంద్రం

పందిరిమామిడి, తూర్పు గోదావరి జిల్లా, ఫోన్ : 9490179720

అపరాలపై పెచ్చరిల్లుతున్న మారుక మచ్చల పురుగు

ఈ జీవలి కాలంలో అపరాల సాగునకు మారుక మచ్చల పురుగు తీవ్ర అవరోధంగా పరిణమించి అధిక ప్రాధాన్యతను సంతరించుకొంది. మారుక మచ్చల పురుగు పప్పు (లెగ్యూమ్) జాతికి చెందిన పెసర, మినుము, చిక్కుడు, సోయచిక్కుడు, జనుము, అలసంద, జీలుగ, వేరుశనగ, పిల్లిపెసర వంటి పంటలు, ఇతర కలుపు మొక్కల, చెట్ల మీద తన జీవిత చక్రం పూర్తి చేసుకొంటుంది. ఏదాది పొడుగునా ఏదో ఒక ఆహారం అందుబాటులో ఉండటం వలన ఈ పురుగు సంతతి అభివృద్ధి చెందుతూనే ఉంటుంది. మారుక మచ్చల పురుగును మారుక గూడు పురుగు అని కూడా అంటారు.

జీవిత చక్రం :

మారుక మచ్చల పురుగు తల్లి పురుగు ముందు రెక్కలు కాఫీ పొడి రంగులో ఉండి, తెల్లటి గద ఆకారంలో మచ్చ కలిగి ఉంటాయి. తల్లి రెక్కల పురుగు అండాకారంలో గల లేత పసుపు పచ్చని గుడ్లని ఒక్కొక్కటిగా లేక గుంపుగా లేత ఆకులపై, మొగ్గలపై, పూత పై, లేత కొమ్మలపై పెడుతుంది. గుడ్ల నుండి 4-5 రోజుల్లో పిల్ల పురుగులు వెలువడతాయి. మొదట తెల్లగా ఉండే పిల్ల పురుగులు తర్వాత లేత పసుపు రంగులోకి మారతాయి. పెరిగే కొద్దీ శరీరం పై భాగంలో రెండు వరుసల్లో నల్లటి మచ్చలు ఏర్పడతాయి. ఒక్కోసారి మచ్చలుండవు. ఈ దశలో 5 సార్లు కుబుసం విడిచి చివరగా గూడులో గాని, నేలలో గాని, ప్యూపాగా (కోశస్థ దశలోకి) మారతాయి. లార్వా దశ 10-15 రోజులుంటుంది. కోశస్థ దశకు చేరుకోకముందు రెండు రోజులు ఆహారం తీసుకోదు. శరీరం పైన మచ్చలు మాయమవుతాయి. కోశస్థ దశ నుండి 6-10 రోజులలో రెక్కల పురుగులు బయటికి వస్తాయి. లార్వా, కోశస్థ దశల కాలవ్యవధి పురుగు తినే ఆహారంలోని పోషకాలు, ఆయా సమయాలలో నెలకొని ఉన్న ఉష్ణోగ్రతలపై ఆధారపడి ఉంటుంది. ఈ పురుగు ఏ దశలోను నిద్రావస్థలోకి వెళ్ళదు.

నష్టపరిచే విధానం :

గుడ్ల నుండి వెలువడిన పిల్ల పురుగులు మొగ్గలలోకి వెళ్ళి, లోపలి భాగాలను తింటాయి. తరువాత లేత చిగుర్లను, పూతను, పిందెలను కలిపి గూడుగా చేసి లోపల ఉండి, పూతను, పిందెలను తింటాయి. ఈ పురుగులు సాయంత్రం, రాత్రి వేళల్లో ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తాయి. మూడో దశ నుండి కాయలను తొలిచి తింటాయి. పిందెలకు, కాయలకు అడుగు భాగంలో రంధ్రం చేసి లోపలికి వెళ్ళి గింజలను తింటాయి. పురుగు తిన్న గూళ్ళు, కాయలు అవి విసర్జించిన పదార్థంతో నిండి బూజు వలే కనిపిస్తుంది. పూత దశలో కనుక మారుక ఆశించినట్లైతే, అవి చేసిన గూళ్ళు ఎండిపోయిన తరువాత రాలిపోయి, ఒక్కోసారి పూత రానట్లుగా అనిపిస్తుంది.

ఉధృతి పెరగటానికి కారణాలు :

మారుక మచ్చల పురుగుకు తేమతో కూడిన మబ్బు వాతావరణం చాలా అనుకూలమైనది. పైరు పూత, కాయ దశలో ఇటువంటి వాతావరణం కనుక ఉన్నట్లయితే ఇతర మొక్కలపై ఉన్న మారుక పురుగు పైరును ఆశించి నష్టం కలుగ జేస్తుంది. స్వల్పకాలిక రకాలు, గుత్తిలో కాయల అమరిక దగ్గరగా ఉన్న రకాలలో దీనివల్ల నష్టం తీవ్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న ఏదో ఒక పంటపై మనుగడ సాగిస్తూ ఈ పురుగు సంవత్సరంలో సుమారు 7-9 తెరలుగా అభివృద్ధి చెందుతుంది. అందువల్లనే మాగాణులలో ఖరీఫ్ వరి తరువాత పండించే మినుము, పెసర పంటలను ఆశించి తీవ్రంగా నష్టపరుస్తుంది.

ఈ విధంగా ఖరీఫ్ పంటల నుండి రబీ పంటలకు, అదేవిధంగా రబీ కాలంలో ముందుగా విత్తిన పైర్లను అంటే పూత దశకు చేరిన క్రమంలో పంటలను ఆశిస్తుంది. వరి మాగాణులలో పెసర, మినుములను వేసినపుడు తక్కువ కాలపరిమితి గల పెసరను ముందుగా ఆశించి తరువాత పూతకువచ్చే మినుముకు మళ్ళుతుంది. మినుము విత్తటం ఆలస్యమైన తరుణంలో ఆ పైరుపై దీని ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఈ విధంగా ఏడాది అంతటిలో ఒక పైరు నుండి ఇంకో పైరుకు పురుగు యొక్క తరాలు వ్యాపిస్తూ, వాతావరణ పరిస్థితులు, ఆహారం అనుకూలంగా ఉన్నప్పుడు ఉధృతి స్థాయి పెరిగి నష్టాన్ని కలిగిస్తుంది. అంతేకాక సాధారణంగా పత్తిని ఆశించే శనగ పచ్చపురుగు మొదటితరాలు పత్తిపై పూర్తిచేసుకొని అక్టోబర్, నవంబర్ నాటికి పూతదశలో ఉన్న కంది పైకి మళ్ళుతుంది. ఐతే బిటి పత్తి వాడుకలోకి వచ్చిన గత దశాబ్ద కాలంగా పత్తి, అనేక పంటలతోపాటు కందిపై శనగ పచ్చ పురుగు ఉధృతి తగ్గిపోయిన నేపథ్యంలో మారుక మచ్చలపురుగు ఉధృతి పెరిగి ప్రాధాన్యత పొందుతుంది. మాగాణి మినుములో సిఫార్సు చేసిన విత్తన మోతాదు (16 కిలోలు) కంటే ఎక్కువగా (22 నుండి 25 కిలోలు) వాడటం వలన మొక్కల సాంద్రత దట్టంగా ఉండటం , అలాగే పంటకాలం మధ్యలో 1-2 పర్యాయాలు నీటితడి ఇవ్వడం వల్ల పురుగుకు అనుకూల వాతావరణం ఏర్పడి ఉధృతి పెరుగుతుంది.

గట్లపై కంది, పశువుల మేత కొరకు అలసందలు వేయటం ఆనవాయితి. సాధారణ పరిస్థితులలో మాగాణి మినుములో డిసెంబరు రెండవ పక్షంనుండి తన ఉనికిని చాటుకొంటూ, ఫిబ్రవరి మాసాంతానికి తారాస్థాయికి చేరుకుంటుంది. మరల వేసవి కాలంలో పిల్లిపెసర, జీలుగ వంటి ప్రత్యామ్నాయాలపై, చిక్కుడు వంటి కూరగాయ పంటలపై మనుగడ కొనసాగిస్తుంది.

సస్యరక్షణ :

మారుక మచ్చల పురుగులు గూళ్ళలో ఉండి నష్టపరుస్తాయి కాబట్టి వాటి ఉనికిని సరైన సమయంలో గుర్తించకపోతే దాదాపు 80 శాతం వరకు నష్టం కలిగే అవకాశం ఉంది. కాబట్టి పూత దశ ముందు నుండే ఎప్పటికప్పుడు గమనిస్తూ సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. గట్ల పై జనుము మొక్కలను ఎర పంటగా ముందుగా వేసినట్లైతే తల్లి రెక్కల పురుగులు పూత దశలో ఆకర్షితమై వీటి పై గుడ్లు పెడతాయి. లార్వా దశలు జనుముపై ఎదగలేవు కనుక ప్రధాన పంట పై ఈ పురుగు ఉధృతిని నివారించవచ్చునని పరిశోధనలు చెపుతున్నాయి. సాధ్యమైనంత వరకు కందిని మొక్కజొన్న, జొన్న, రాగులతో అంతర పంటలుగా వేయాలి. పొలం గట్లపై కలుపు మొక్కలు ముఖ్యంగా పప్పు జాతికి చెందిన కలుపు మొక్కలు లేకుండా చేయాలి. పైరు పూత దశకు వచ్చినపుడు 5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేస్తే రెక్కల పురుగులు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చు. పూత దశలో పిల్ల పురుగులను గమనించినట్లైతే ఎకరాకు క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 400 మి.లీ. లేదా ప్రొఫినోఫాస్ 400 మి.లీ పిచికారీ చేయాలి. పురుగు యొక్క తరువాత దశలు గూళ్ళలో ఉండి నష్టపరుస్తాయి, కాబట్టి ఊదర స్వభావమున్న మందులు కలిపి పిచికారి చేయాలి. ఈ దశలో క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 400 మి.లీ. లేదా నొవాల్యురాన్ 200 మి.లీ. లేదా థయోడికార్బ్ 200 గ్రా. లను, డైక్లోర్‌వాస్ 200 మి.లీ. తో కలిపి ఎకరానికి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నట్లైతే ఎకరానికి స్పైనోశాడ్ 60 మి.లీ. లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా. లేదా ఫ్లుబెండయమైడ్ 40 మి.లీ. లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 40 మి.లీ పిచికారీ చేయాలి.

ఇటీవలి కాలంలో మచ్చల పురుగు పై సమర్థవంతంగా పనిచేసే అనేక మందులు అందుబాటులో ఉన్నప్పటికీ ఖరీదయిన ఈ మందులు అనేక పర్యాయాలు పిచికారీ చేయడం వల్ల సస్యరక్షణ ఖర్చు విపరీతంగా పెరిగి గిట్టుబాటు కాని పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి మచ్చల పురుగు జీవిత చక్రంపై అవగాహన కలిగి ఉండి ఒక క్రమపద్ధతిలో సరైన సమయానికి తగు సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లైతే ఈ పురుగుని సమర్థవంతంగా నివారించి అధిక దిగుబడులు పొందడానికి ఆస్కారముంటుంది.

- ఎస్.వి.ఎస్. గోపాలస్వామి, ఆర్.లక్ష్మీపతి, డి.భాస్కరరావు,
పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్,
బాపట్ల, గుంటూరు. ఫోన్ : 9440356811

క్యాబేజి సాగులో మెలకువలు

భారత దేశంలో సాగు చేస్తున్న కూరగాయల్లో క్యాబేజి నాల్గవ స్థానంలో ఉంది. క్యాబేజి సాగులో ప్రపంచంలో అన్ని దేశాల్లోకెల్లా భారతదేశం మొట్టమొదటిస్థానంలో ఉంది. సాగులో ఉన్న విస్తీర్ణం 0.23 మి.హె, ఉత్పత్తి 5.62 మె.ట. క్యాబేజిలో ఉన్న పోషక పదార్థాల లభ్యత ప్రతి 100 గ్రా., నీరు 91.9.1, శక్తి 27 కి.గ్రా, ప్రొటీన్స్ 1.8 గ్రా., కొవ్వు పదార్థం 0.1 గ్రా., కార్బోహైడ్రేడ్స్ 4.6 గ్రా., కాల్షియం 39 గ్రా., భాస్వరం 49 మి.గ్రా., ఐరన్ 0.8 మి.గ్రా, విటమిన్ 12.4 మి.గ్రా.

మామూలుగా క్యాబేజిని కడుపునొప్పి, తలనొప్పి, లావు, చర్మ సమస్యలు మొదలగు వాటి నివారణకు వాడతారు. కాని క్యాబేజిలో ఉన్న పోషక విలువలు చాలా వ్యాధులను నివారించడానికి ఉపయోగపడతాయి. వాటి వివరాలు..

క్యాబేజిలో ఉన్న పోషకం	దానివల్ల లాభం
విటమిన్-సి	సర్వరోగ నివారిణి, క్యాబేజిలో విటమిన్ 'సి' నారింజ పండులో ఉన్నంతగా ఉంటుంది.
పీచు పదార్థం	మనం తినే ఆహారపదార్థాలలో సరిపడే అంత పీచుపదార్థం లేకపోవడమే చాలా వ్యాధులకు మూలం. క్యాబేజిలో పీచుపదార్థం చాలా అధికమోతాదులో ఉంటుంది.
సల్ఫర్	సల్ఫర్ అనేది శరీరానికి రోగనిరోధకశక్తిని పెంపొందిస్తుంది. క్యాబేజిలో సల్ఫర్ అధికంగా ఉంటుంది.
ఆంటీ క్యాన్సర్ పదార్థాలు	క్యాబేజిలో క్యాన్సర్ నిరోధక గుణం కలిగిన ల్యూడిడ్, నల్ఫోరాఫీన్‌లు అధికంగా ఉంటాయి.
కంటికి ఆరోగ్యం	క్యాబేజిలో బీటాకరోటిన్ ఎక్కువగా ఉండడం వల్ల కంటికి సంబంధించిన వ్యాధులను నివారించవచ్చు.
బరువు తగ్గడం	90 శాతం నీటి పదార్థం ఉండడం వల్ల క్యాలరీపరంగా 1 కప్ వండిన క్యాబేజిలో 33 గ్రా శక్తి మాత్రమే వస్తుంది.
మెదడు-చురుకుదనం	విటమిన్ కె, ఐయోడిన్, ఆంథోసయనిక్స్ ఉండడం వల్ల
ఎముకల దృఢత్వం	క్యాబేజి క్రూసిఫెరస్ జాతికి చెందినది కావడంవల్ల కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.
రక్త సరఫరా	క్యాబేజిలో పొటాషియం అధికంగా ఉండడం వల్ల రక్తసరఫరా బాగా జరిగి గుండె సంబంధిత వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు.
రక్తశుద్ధి	క్యాబేజిలో ఫ్రీ రాడికల్స్, యూరిక్ ఆసిడ్ లాంటి మలినాలను రక్తం నుండి తొలగించి వేస్తుంది.

ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే క్యాబేజి సాగు విషయానికొస్తే....

వాతావరణం :

క్యాబేజి చల్లని వాతావరణంలో బాగా పెరుగుతుంది, చలిని తట్టుకుంటుంది. పగటి ఉష్ణోగ్రత 30^0 సెం. మించకుండా ఉంటే దిగుబడి అధికంగా వస్తుంది. రబీ సీజనులో పంట బాగా వస్తుంది.

నేలలు :

చౌడు, క్షార నేలలు పనికి రావు. ఉదజని సూచిక 5.5-6.5 గల నేలలు మిక్కిలి అనుకూలం.

విత్తన మోతాదు :

ఒక ఎకరా విత్తుకోవడానికి సూటి రకాలకు 300 గ్రా., హైబ్రిడ్‌లకు 100-150 గ్రా. విత్తనం సరిపోతుంది. కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్‌ను కలిపి విత్తన శుద్ధి చేయాలి.

రకాలు :

గోల్డెన్ ఏకర్, ఎర్లీడ్రమ్‌హెడ్, ఫైడోఆఫ్ ఇండియా, లేట్ డ్రమ్‌హెడ్, పూసాడ్రమ్‌హెడ్, పూసాముక్త

హైబ్రిడ్స్ : మహికో, ఇండోఅమెరికన్, నామ్‌ధాం మొదలగునవి.

నారుమడి తయారి :

నారుమడి 4 మీ. పొడవు, 1 మీ. వెడల్పుతో తయారుచేయాలి. విత్తిన మడిని ఎండు ఆకులతో కప్పాలి. మొక్కలు మొలకెత్తిన తరువాత నారుకుళ్ళు తెగులు సోకకుండా లీటరు నీటికి 3 గ్రా. COC తో నేలను తడపాలి. ఆకుతినే పురుగుల బారిన పడకుండా 2.5 మి.లీ మలాథియాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

నాటడం :

దీర్ఘకాలిక రకాలను 60×45 సెం.మీ, స్వల్పకాలిక రకాలకు 45×45 సెం.మీ దూరాన్ని ఉంచి నాటాలి. 25-30 రోజుల వయసు గల నారును నాటు కోవాలి.

ఎరువులు :

30-40 కి. భాస్వరం, 40 కి. పొటాష్, 8-10 టన్నుల పశువుల పెండతో పాటు 30 కి. నత్రజనిని ఎకరాకు అందించాలి.

నీటి యాజమాన్యం :

ఎరువులు వేసిన వెంటనే నీరు పెట్టాలి. తేలిక నేలల్లో వారం రోజులకు ఒకసారి, బరువైన నేలల్లో 10 రోజులకు ఒకసారి నీటి తడిని ఇవ్వాలి.

కలుపు నివారణ :

పెండిమిథాలిన్ 30 శాతం, అలాక్లోర్ 1 లీ. / 200 లీ. నీటిలో కలిపి నాటిన 2 రోజులలోపు పిచికారి చేయాలి.

1. డైమండ్‌బ్యాక్‌మాత్ :

గుడ్ల నుండి వెలువడిన పిల్ల పురుగులు ఆకుల కణజాలాన్ని గీకితీని జల్లెడాకులాగా చేస్తాయి. పెద్ద లార్వాలు ఆకులపై రంధ్రం చేస్తాయి. పురుగు ఎక్కువగా ఆశించిన పైరులో ఆకులన్నీ రంధ్రాలతో ఉండి పూర్వ గోబీ పరిమాణం చిన్నవిగా ఉంటాయి. నివారణకు ప్రతి 25 వరుసల క్యాబేజికు 2 వరుసల ఆవాలు నాటుకోవడం ద్వారా క్యాబేజిని ఆశించే పురుగులు ఆవాల మీదకు ఆకర్షింపబడి గుడ్లు పెడతాయి. 5 శాతం వేప ద్రావణాన్ని పిచికారి చేయాలి.

2. క్యాబేజి తొలుచు పురుగు :

లార్వాలు చిన్న ఆకులను ఈనెల వెంబడి తొలచి, తెల్లటి కాగితం వలె చేస్తాయి. పెద్ద లార్వాలు ఆకుల పత్రహరితాన్ని తింటూ దారాల ద్వారా చేసుకున్న గూడులో ఉంటాయి. నివారణకు క్వినాల్‌ఫాస్ 2.0 మి.లీ లేదా కార్బరిల్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

3. పేనుబంక :

గుంపులుగా పేలు ఆకుల అడుగు భాగాల నుండే కాక మొక్కల అన్ని భాగాల నుండి రసాన్ని పీల్చి, మొక్కల ఎదుగుదలను ఆపివేస్తాయి. ఈ పురుగులు విసర్జించే తేనెవంటి పదార్థానికి నాణ్యత బాగా తగ్గుతుంది. నివారణకు డైమిథోయేట్ 1 మి.లీ లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

4. క్యాబేజి నల్లి :

పిల్ల, పెద్ద పురుగులు రసంపీల్చుట వల్ల ఆకులు పసుపు పచ్చగా మారి ఎండి రాలిపోతాయి. నివారణకు డైక్లోరోవాస్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

5. ఆకు, తల తొలుచు పురుగు :

ఈ పురుగులు ఆకులకు రంధ్రాలు చేసి, ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే మొత్తం ఆకులను తినేసి మధ్య ఈనెలను మిగుల్చుతాయి. నివారణకు కార్బరిల్ 3 గ్రా. లేదా స్పైనోసాడ్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి నివారణ చేయవచ్చు.

6. బాక్టీరియా నల్లకుళ్ళు :

ఆకు అంచుల వద్ద పత్రహరిత రహిత ప్రదేశాలుగా మారి ఈ మచ్చలు ఆకుల మధ్య భాగానికి వ్యాపించి "V" ఆకారంగల

పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. ఫూసార్డ్రమ్‌హెడ్, ఫూసాముక్త నల్ల కుళ్ళును తట్టుకుంటాయి. నివారణకు 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ 30 గ్రా. COC ని 10 లీ. నీటిలో కలిపి చల్లాలి.

7. పుట్టవేరు :

చెట్టు వేర్లు ఒక ఆకారంలోకాక మామూలు వాటికంటే చాలా రెట్లు పెద్దవిగా ఉంటాయి. తెగులు వేర్లలో బాగా వ్యాప్తి చెందిన తరువాత మాత్రమే తెగులు లక్షణాలు అనగా మొక్కలు గిడసబారడం,పేలవంగా ఉండడం కనబడుతుంది. ఈ తెగులు ఆమ్ల గుణం కలిగిన నేలల్లో బాగా వృద్ధి చెందుతుంది. కనుక 2.5-3.5 టన్నుల సున్నం పైరు నాటేముందు (1-1 1/2 నెల ముందు) వేసి దున్నాలి. నారును బినోమిల్ ద్రావణంలో 1 గ్రా. / 2 లీ. నీటిలో కలిపి తయారు చేసి అందులో 15-20 నిమిషాలు ముంచి నాటాలి.

8. బూజు తెగులు :

ఆకుపై భాగంలో మచ్చలు పసుపు పచ్చగా ఉంటాయి. పువ్వు గోబి పూల చివర్లు గోధుమరంగులో కన్పిస్తాయి. కాండంపైన ముదురు గోధుమరంగు మచ్చలు లేదా చారలు ఏర్పడి చారలపై కూడా బూజు

ఏర్పడుతుంది. పైరుపై లీటరు నీటికి 2 గ్రా. మ్యాంకోజెబ్ లేదా మెటలాక్సిల్ కలిపి పిచికారి చేసి నివారించవచ్చు.

కోత, దిగుబడి :

గట్టిగా, లేతగా ఉన్న గడ్డలను కోయాలి. ఎకరాకు 14 వేల నుండి 16 వేల కిలోల దిగుబడి వస్తుంది.

డ్రైహైడ్రేషన్ పద్ధతి :

1. క్యాబేజిని బాగా కడిగి బయట ఆకులను తీసి వేయాలి.
2. క్యాబేజిని సన్నగా తరగాలి.
3. వేడి నీటిలో 2 నిమిషాలు ఉంచి తరువాత తీసి చల్లటి నీటిలో వేసి తీయాలి. ఇలా చేయడాన్ని బ్లీచింగ్ అంటారు.
4. 100^0 ఉష్ణోగ్రత వద్ద డిహైడ్రేటర్‌లో 18 గం. పాటు ఉంచి తేమను తీసివేయాలి.
5. ఇలా చేసిన క్యాబేజిని జాగ్రత్తగా కడిగి, ఆరబెట్టిన తేమలేని పాత్రలో నిల్వ చేయాలి.
6. వీటిని సూపులలో, వంటల తయారీలో వాడవచ్చు.

- ఎ. నిర్మల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎపిటి, పాలాస,
ఎస్. ఓం ప్రకాశ్ సైంటిస్టు (ఎంటమాలజీ), ఆర్ఎఆర్ఎస్,
జగిత్యాల, ఫోన్ : 8330940330

నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్

మీకు అందిస్తుంది అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడిన ఒక సరికొత్త ఉత్పాదన

నోవా వండర్ C.W.D.G గుళికలు

నోవా అగ్రిటెక్ మీకు అందిస్తుంది అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడిన ఒక సరికొత్త ఉత్పాదన. అదే నోవా వండర్ గుళికలు, ఈ గుళికలు Controled Water Dispensible Granule Technologyతో తయారుచేయబడి Soil-Conditionerగా, Plant Energizerగా, Flowering Stimulantగా, Plant canopy enhancerగా, Yield Boosterగా అద్భుతంగా పనిచేస్తాయి.

1. నోవా వండర్ గుళికలు CWDG సాంకేంతిక పరిజ్ఞానంతో తయారు చేయబడుట వలన మొక్కకు కావలసిన అన్ని రకాల పోషక పదార్థములు కలిగి ఉండి పంట దశను బట్టి ఎంత అవసరమో అంతే పరిమాణంలో మొక్కకు అందుబాటులో ఉంచుట వలన పోషకాలు వృధా కాకుండా సమర్థవంతంగా ఉపయోగపడుతాయి.
2. నోవా వండర్ గుళికలలో మొక్కకు కావలసిన స్థూల, సూక్ష్మ పోషకాలు, సేంద్రియ ఆమ్లాలు, ఎంజైమ్‌లు, కో-ఎంజైమ్‌లు మరియు హార్మోన్‌లు తగిన పరిమాణాల్లో ఉంటాయి.
3. నోవా వండర్ గుళికలు రసాయనిక ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచి వాటిని వృధా కాకుండా చేస్తుంది.
4. ప్రతి నోవా వండర్ గుళికలు అన్నిరకాల పోషక పదార్థాలు సమ పరిమాణంలో కలిగి ఉండుట వలన పంట ఎదుగుదల సమానంగా ఉంటుంది.
5. నోవా వండర్ గుళికలు మొక్క వేరు వ్యవస్థను వృద్ధి చేసి భూమినుండి అధిక మోతాదులో పోషకాలను గ్రహించేలా చేస్తుంది.
6. నోవా వండర్ గుళికలు పంటకు నీటి ఎద్దడిని, చీడపీడలను తట్టుకొనే శక్తిని ఇస్తాయి.
7. నోవా వండర్ గుళికలు పూత త్వరగారావడానికి, పిందె శాతం పెరగడానికి తోడ్పడతాయి.

మోతాదు: 1.5 నుండి 3 కేజి ల నోవా వండర్ గుళికలు ఒక ఎకరానికి

వాడువిదానము : సిఫార్సు చేసిన మోతాదు మేరకు మొక్క మొదళ్ళ దగ్గర పై పాటుగా ఇతర కాంప్లెక్స్ ఎరువులలో కలిసి గాని, విడిగా కాని వేసుకొనవచ్చును.

పంటలు : వరి, పసుపు, మిరప, ప్రత్తి, చెఱకు, టమాట, వంగ, బెండ, దోస, పుచ్చకాయ, అరటి, వేరుశనగ, ఆపరాలు, మామిడి, మరియు ఇతర కూరగాయలు, పండ్ల తోటలు.

తయారు చేయువారు మరియు మార్కెట్ చేయువారు:

నోవా అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాద్ - 500 011.

కస్టమర్ కేర్ నెం. +91-40-27957082

E-mail : info@novaagritech.com

Visit us at : www.novaagritech.com

...for better HARVEST

An ISO 9001:2008 Certified Company

సమస్య - పరిష్కారం

నోవా రైతు సేవా కేంద్రం వారి సౌజన్యంతో

మీ ప్రశ్నలు పంపించవలసిన చిరునామా :
అగ్రి క్లినిక్ సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
ప్లాట్ నెం. 5, MJR రెసిడెన్సి,
విరల్ నగర్, చినతోకట్ట,
న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్ - 11
Phone : 040 - 40206238
E-mail : agriclinic.org@gmail.com

Q వరిలో దోమల నివారణకు ఏం చేయాలి?

యమ్. లింగయ్య,నీరునేముల (గ్రామం),
రామన్నపేట(మండలం), నల్గొండ(జిల్లా),
ఫోన్ : 9951514992

- సుడిదోమ వరి దుబ్బుల యొక్క మొదళ్ళ భాగంలో ఉండి రసాన్ని పీల్చడం వల్ల ఎరుపు రంగుకు మారి క్రమంగా పైరు సుడులు సుడులుగా తిరిగి ఎండిపోతుంది. దీని నివారణకు **నోవా వారి ఎన్-కిక్** 300 మి.లీ./ ఎకరానికి లేదా **ఎన్-కిక్ గోల్డ్** 250 మి.లీ./ ఎకరానికి పిచికారి చేసి నివారించుకోవచ్చు.

Q మిరప పంటలంతో ఆకుముడత నివారణ తెల్పండి?

శంకర్, పెద్దరాజు తండా (గ్రామం)
మోతె (మం), నల్గొండ (జిల్లా),
ఫోన్ : 9640004576

- మిరపలో నల్లి తామర పురుగులు ఆకుల రసాన్ని పీల్చడం వల్ల ఆకుల అంచులు కిందకు పైకు ముడుచుకుంటాయి. నల్లి ఆశించిన ఆకులు కాడలుసాగి ముదురు ఆకుపచ్చ రంగుకు మారతాయి. తామర పురుగులు ఆశించిన ఆకులు, పిందెలు రాగి రంగులోకి మారి పూత నిలిచిపోతుంది. దీని నివారణకు **నోవా వారి స్నైపర్** 250 మి.లీ./ఎకరానికి, **పినాకిల్** 250 మి.లీ /ఎకరానికి కలిపి పిచికారి చేయడం వల్ల ఈ ముడతను నివారించుకోవచ్చు

Q వేరుశనగలో పచ్చపురుగు, లద్దెపురుగు నివారణ తెల్పండి?

ఎస్. ఎల్లయ్య, మేడపల్లి (గ్రామం)
నల్లబెల్లి (మండలం), వరంగల్ (జిల్లా)
ఫోన్ : 8179678456

- వేరుశనగలో పచ్చపురుగు అనేది లార్వా దశలో ఆకులను, పూతను, కాయలను తింటూ ఉంటుంది. శీతాకోక చిలుక దశలో పూతపైన, కాయలపైన గుడ్లను ఒక్కొక్కటిగా పెడుతుంది. గుడ్ల నుండి వచ్చిన పురుగు కాయలను తొలచి గింజలను తింటుంది. లద్దెపురుగు వేరుశనగలో తల్లిరెక్కల పురుగులు ఆకుల అడుగు భాగాన గుంపుగా గుడ్లు పెడతాయి. పిల్ల పురుగులు గుంపులు గుంపులుగా ఉండి ఆకుల పత్రహరితాన్ని గోకి తినేసి జల్లెడాకులుగా మారుస్తాయి. బాగా ఎదిగిన పురుగులు ఆకులను తినివేస్తాయి. రాత్రిపూట ఇది మొక్కలను ఆశించి ఆకులను పూర్తిగా తినివేస్తాయి. పగటివేళ ఈ పురుగులు భూమిలో దాగి ఉంటాయి. ఈ పచ్చపురుగు, లద్దె పురుగు నివారణకు **నోవా వారి నోమోర్** 150 మి.లీ./2 ఎకరాలకు కలిపి పిచికారి చేసి నివారించవచ్చు.

Q పత్తిలో రసంపీల్చు పురుగుల నివారణ తెల్పండి ?

వెంకటరాములు, అరవెల్లి పాడూరు (గ్రామం)
బోరవెల్లి (మం), మహబూబ్‌నగర్ (జిల్లా),
ఫోన్ : 9949378037

- పేను గాని, దోమ గాని పత్తిలో ఉన్నట్లయితే ముడత వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. రసం పీల్చు పురుగులు ఆకులలోని రసాన్ని పీల్చడం వల్ల ఆకులు జీవాన్ని కోల్పోయి ఎండిపోతాయి. దీని వల్ల పంట దిగుబడిలో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దీని నివారణకు **నోవా వారి ఎన్ కౌంటర్ ప్లస్** 100 మి.లీ./ఎకరానికి, **బిటి ఎక్సల్** 250 మి.లీ / ఎకరానికి కలిపి పిచికారి చేసినట్లయితే రసం పీల్చు పురుగులను నివారించవచ్చు.

Q వరిలో ఎరుపు రంటు మచ్చలు ఎక్కువగా వచ్చి మాడిపోతుంది. దీని నివారణ తెలపండి?

శ్రీనివాస్, గోపాల పురంగ్రామం)
కరీంనగర్ (మండలం) & (జిల్లా)
ఫోన్ : 9963176403

- వరిలో అకాల వర్షాల కారణంగా ఆకులు ఎర్రబడుతున్నాయి. దీనివల్ల పంట ఎదుగుదల ఆగిపోతుంది. దీని నివారణకు **నోవా వారి తారక్** 250 గ్రా. / ఎకరాకు కలిపి పిచికారి చేసుకోవాలి.

Q కంది పంటలో పురుగు నివారణ తెల్పండి?

భీమన్న, పుల్లాలపాలెం (గ్రామం)
వజ్రకరూర్ (మం), అనంతపురం (జిల్లా),
ఫోన్ : 9000376231

- లద్ద పురుగులు సోకిన మొక్కలయొక్క ఆకులు జల్లెడలా మారతాయి. దీనివల్ల ఆకులు ఎండిపోయి, రాలిపోతాయి. శనగ పచ్చ పురుగులు సోకిన పూతపైన, చిన్న చిన్న రంధ్రాలు పడతాయి. ఈ పురుగులు, కాయలను, పూతను తింటూ విపరీతంగా పంటకు నష్టం చేస్తాయి. వీటిని సులభంగా గుర్తించవచ్చు. ఎక్కువగా పురుగులు ఉన్న మొక్కలను పీకి పంటకు దూరంగా వేసి నాశనం చేయాలి.

ఇవే కాకుండా కందిలో కాయతొలిచే పురుగు, కొమ్మ తొలిచే పురుగు ఇలా అనేక రకాల పురుగులు పంటను ఆశించి నష్టపరుస్తూ ఉంటాయి. ఈ పురుగుల నివారణకు **నోవా వారి స్వర్ణ** 0.15- 0.3 మి.లీ. / లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవచ్చు.

X వరిలో కాండం తొలుచు పురుగు నివారణ తెల్పండి?

సుధాకర్, వేపకుంట్ల (గ్రామం)
ఖమ్మం అర్బన్(మండలం), ఖమ్మం(జిల్లా)
ఫోన్ : 9959123824

ఈ పురుగు ఆకుల చివర్ల నుండి కాండంలోపలికి చొచ్చుకొని కాండాన్ని నష్టపరుస్తుంది. దీనివల్ల మొవ్వును పీకినట్లయితే తేలికగా వచ్చేస్తుంది. ఈ పురుగు దాని గుడ్లను ఆకుల చివరి భాగంలో పెడుతుంది. కాబట్టి నాటుకునే ముందు ఆకుల చివర్లను తుంచి నాటుకున్నట్లయితే ఈ పురుగు ఉధృతి తగ్గించవచ్చు. దీని నివారణకు **నోవా వారి కాన్ఫిడార్ 1** మి.లీ / లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవచ్చు.

X టమాటాలో పురుగుబెడద ఎక్కువగా ఉంది. దీని నివారణ తెలపండి?

రమేష్, గస్టింపల్లి (గ్రామం)
వి.కోట (మం), చిత్తూరు (జిల్లా),
ఫోన్ : 9492071676

- ఈ పురుగు లేత ఆకులను, కొమ్మలను తినేస్తుంది. కాయదశలో ఉన్నప్పుడు కాయలను తొలచి నాశనం చేస్తుంది. దీనివల్ల పంట కు తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది. అదేవిధంగా పంట దిగుబడి కూడా తగ్గుతుంది. దీని నివారణకు బంతిని ఎర పంటగా వేసుకోవాలి. అదే విధంగా **నోవా వారి నోమోర్** 150 మి.లీ./ ఎకరాకు, **కాన్ఫిడార్** 100 మి.లీ./ఎకరానికి పిచికారి చేసుకోవాలి.

u

నోవా రైతు సేవా కేంద్రం

వ్యవసాయ సలహాలకై సంప్రదించు సమయం : ఉ॥ 9 గంటల నుండి సా॥ 6 గంటల వరకు

రైతులు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు :
7842024789, 7416061789
7416068789, 8008503789
9177515789

అగ్రిక్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

చందా వివరములు

విడి ప్రతి రూ. 30/-

సంవత్సర చందా	
సంస్థలు, కంపెనీలు	రూ. 360/-
రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు	రూ. 300/-
3 సంవత్సరముల చందా :	
సంస్థలు, కంపెనీలు	రూ. 1,000/-
రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు	రూ. 850/-
జీవిత చందా :	
సంస్థలు, కంపెనీలు	రూ. 5,000/-
రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు	రూ. 3,500/-

చదవండి! చదివించండి!! నేడే చందాదారులు కండి.

డిడి/చెక్‌లు అగ్రిక్లినిక్, హైదరాబాద్ పేరుమీద ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

అగ్రిక్లినిక్ సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
ఫ్లాట్ నెం. 5, M.J.R. రెసిడెన్సి, విరల్‌నగర్, చిన్నతోకట్ట,
న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్ - 500 011.
Phone : 040-40206238, Fax : 040-27957081
Email : agriclinic.org@gmail.com

వివిధ తెలుగు ఛానళ్ళు - వ్యవసాయ కార్యక్రమాలు

అన్నదాత ఈ టీవి
ప్రతిరోజూ ఉ॥ 6.30 నుండి 7.00 గం. వరకు

రైతే రాజు సి.వి.ఆర్ న్యూస్
ప్రతి రోజు ఉ॥ 6.30 నుండి 7.00 గం. వరకు

రైతన్న రాజ్యం సాక్షి
ప్రతి రోజు ఉ॥ 6.30 నుండి 7.00 గం. వరకు

జైకిసాన్ ఈ టీవి - ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
ఆది - శని సా॥ 6.30 నుండి 7.00 గం. వరకు

రైతు నేస్తం సప్తగిరి ఛానెల్
ప్రతి రోజు సా॥ 5.30 నుండి 6.00 గం. వరకు


అన్నపూర్ణ టివి 5
ప్రతి రోజు సా॥ 5.30 నుండి 6.00 గం. వరకు


చేను-చెలక టి న్యూస్
ప్రతి రోజు సా॥ 6.30 నుండి 7.00 గం. వరకు


వ్యవసాయ వార్త హెచ్.ఎం.టి.వి
ప్రతి రోజు సా॥ 5.00 నుండి 5.15 గం. వరకు

భూమిపుత్ర మా టి.వి (ప్రతి శనివారం ఉ॥ 8.00 గం.లకు)
మా గోల్డ్ (ఆదివారం సా॥ 5.30 గం.లకు)

రైతన్న మహాటివి
(సోమ, మంగళ) సా॥ 5.30 నుండి 6.00 గం. వరకు

శనగ సాగులో మేలైన పద్ధతులు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శనగ రబీ పంటగా నల్ల రేగడి భూముల్లో సాగు చేస్తారు. ఈ రెండు రాష్ట్రాల్లో సుమారు 16 లక్షల ఎకరాల్లో సాగవుతుండగా 8.57 లక్షల టన్నుల ఉత్పత్తితో సరాసరి ఎకరాకు 500 కిలోల దిగుబడి వస్తోంది.

విత్తే సమయం :

అక్టోబర్-నవంబర్‌లో విత్తుకోవచ్చు. నవంబర్ తరువాత విత్తిన ఎడల దిగుబడులు తగ్గుతాయి.

నేలలు :

సారవంతమైన నల్లరేగడి నేలలు పంటకు అనుకూలం. నల్లరేగడి నేలల్లో నిలువ ఉండే తేమను ఉపయోగించుకుంటూ శీతాకాలంలోని మంచుతో మొక్కలు పెరుగుతాయి. చౌడు భూములు పనికిరావు.

నేల తయారి :

తొలకరిలో వేసిన పైరు కోసిన తరువాత భూమిని నాగలితో ఒకసారి, గొర్రుతో రెండు సార్లు మెత్తగా దున్ని చదును చేయాలి.

రకాలు :

1. సి.సి-11 : ఇది 100-105 రోజుల్లో కోతకు వస్తుంది. ఎకరాకు సరాసరి 8-10 క్వింటాళ్ళ దిగుబడినిస్తుంది. ఇది ఎండు తెగులును తట్టుకుంటుంది. లావుపాటి గింజలు గల దేశీయరకం.

2. అన్నెగిరి : ఇది 100-110 రోజుల్లో కోతకు వస్తుంది. మొక్క గుబురుగా పెరిగి కొమ్మలు ఎక్కువగా వేస్తుంది. గింజలు గోధుమ రంగులో నున్నగా లావుగా ఉంటాయి.

3. కె.ఎ.కె-2 : ఇది లావుగింజ గల కాబూలి రకం. మొక్క ఎత్తుగా పెరుగుతుంది. 95-100 రోజుల్లో కోతకు వస్తుంది. ఎకరాకు సరాసరి 8-10 క్వింటాళ్ళ దిగుబడి నిస్తుంది.

4. లామ్‌శనగ (యల్.బి.ఇజి-7) : లావు గింజగల కాబూలి రకం. ఇది 90-95 రోజుల్లో కోతకు వస్తుంది. ఎకరాకు సరాసరి 8-10 క్వింటాళ్ళ దిగుబడినిస్తుంది.

5. జె.ఎ.కె.ఐ-9218 : ఇది 95-100 రోజుల్లో పంటకు వస్తుంది. ఎండు తెగులును తట్టుకునే లావు గింజ గల దేశీయ రకం. ఈ రకం ఎకరాకు సరాసరి 8-10 క్వింటాళ్ళ దిగుబడినిస్తుంది.

6. క్రాంతి (ఐ.సి.సి.వి-37) : ఇది ఎండు తెగులును తట్టుకునే దేశీయరకం. గుబురుగా పెరుగుతుంది. ఎకరాకు సరాసరి 8-10 క్వింటాళ్ళ దిగుబడినిస్తూ 100-105 రోజుల్లో పంట కోతకు వస్తుంది.

7. ఐ.సి.సి.వి-10 : ఇది 100-110 రోజుల్లో కోతకు వస్తుంది. ఎకరాకు సరిసరి 8-10 క్వింటాళ్ళ దిగుబడినిస్తూ ఎండు తెగులును మరియు వేరు కుళ్ళు తెగులును తట్టుకుంటుంది.

విత్తనం :

ఎకరాకు 30-40 కి. విత్తనం అవసరం (గింజ సైజును బట్టి). ఆలస్యంగా నవంబర్‌లో వేస్తే విత్తన మోతాదు 20 శాతం పెంచాలి. కాబూలి రకాలకు 40-50 కిలోల విత్తనం అవసరమవుతుంది.

విత్తన శుద్ధి :

ఎండు తెగులున్నచోట కిలో విత్తనానికి 4 గ్రా. ట్రైకోడెర్మా విరిడి వాడితే మంచి ఫలితం ఉంటుంది. 8 కిలోల విత్తనానికి 200 గ్రా. రైజోబియం కల్చర్ పట్టించి విత్తితే 20-30 శాతం అధిక దిగుబడి పొందవచ్చు.

విత్తడం :

గొర్రుతోగాని, బుర్రలతోగాని జడ్డిగంతోగాని విత్తుకోవాలి. పదును తక్కువగా ఉన్నప్పుడు నాగలితో కూడా విత్తుకోవచ్చు.

విత్తేదూరం :

సాలుకు సాలుకు మధ్య దూరం 30 సెం.మీ మరియు మొక్కకు మొక్కకు మధ్య 10 సెం.మీ ఉండేటట్లు విత్తుకోవాలి.

ఎరువులు :

ఎకరాకు 8 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్‌నిచ్చు ఎరువులను చివరి దుక్కిలో వేసుకోవాలి.

నీటి యాజమాన్యం :

శనగ వర్షాధారపు పంట. తేలికపాటి నీటితడులను ఇచ్చి అధిక దిగుబడులను పొందవచ్చు. నీటి తడులు పెట్టేటప్పుడు నీరు నిల్వ కుండా చూడాలి. పూత దశకు ముందు ఒకసారి, కాయదశలో మరోసారి నీటి తడులు ఇవ్వాలి.

కలుపు నివారణ, అంతరకృషి :

విత్తే ముందు ప్లూక్లోరాలిన్ 45 శాతం ఎకరాకు లీటరు చొప్పున పిచికారి చేసి, భూమిలో కలియదున్నాలి. లేదా పెండిమిథాలిన్ 30 శాతం ఎకరాకు 1.0-1.5 లీటర్ల చొప్పున పిచికారి చేసి, భూమిలో కలియదున్నాలి. లేదా పెండిమిథాలిన్ 30 శాతం ఎకరాకు 1.0-1.5 లీటర్ల చొప్పున విత్తిన వెంటనే గాని, మరుసటి రోజున గాని పిచికారి చేయాలి. విత్తిన 20, 25 రోజులప్పుడు గొర్రుతో అంతరకృషి చేయాలి.

శనగ పచ్చ పురుగు :

ఇది పూత దశలో పూతను, కాయ దశలో కాయను తింటూ ఉంటుంది. సీతాకోకచిలుక దశలో పూతపైన, కాయలపైన గుడ్లను ఒక్కొక్కటిగా పెడుతుంది. గుడ్ల నుండి వచ్చిన పురుగు, కాయలను తొలచి గింజలను తింటుంది. దీని నివారణకు 2.0 మి.లీ క్వినాల్‌ఫాస్ లేదా ఎసిఫేట్ 1.0 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పూత, పిందె దశల్లో 10 రోజుల వ్యవధితో మందులను మార్చి మార్చి 2-3 సార్లు పిచికారి చేయాలి.

రబ్బరు పురుగు :

పైరు తొలిదశలో రబ్బరు పురుగు ఆశించి పంటను నష్టపరుస్తుంది. ఈ పురుగు మొదటి రెండు ఆకుల మధ్య మొగ్గదగ్గర ఉండి పత్రహరితాన్ని గీకి తిని నష్టం కలుగచేస్తుంది. దీని నివారణకు ఎసిఫేట్ 1.0 గ్రా. లేదా క్వినాల్‌ఫాస్ 2.0 మి.లీ లేదా క్లోరిపైరిఫాస్ 2.5

మి.లీ లేక డైఫ్లూబెంజురాన్ 1.0 మి.లీ లీటరు నీటికి కలిపి 2-3 సార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు :

ఎండు తెగులు సోకిన మొక్కలు తొలిదశలో త్వరగా చనిపోతాయి. కొంచెం పెరిగిన మొక్కల్లో ఆకులు వడలిపోయి ఆలస్యంగా చనిపోతాయి. ఈ తెగులు నేలలో ఉన్న శిలీంధ్రాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. థైరమ్, కాప్టాన్, కార్బండిజమ్ 2.5 గ్రా./ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. ఐ.సి.సి.వి-37, ఐ.సి.సి.వి-2, ఐ.సి.సి.వి-10 రకాలు ఎండు తెగులును బాగా తట్టుకొంటాయి. తెగులుకు లొంగిపోయే రకాలను వరుసగా 3-4 సంవత్సరాలు ఒకే పొలంలో విత్తుకోకూడదు. పంటమార్పిడి, విత్తన శుద్ధి చేయాలి.

వేరు కుళ్ళు తెగులు :

ఈ తెగులు పూతదశలో నీటి ఎద్దడి, 30^0 సెం. ఉష్ణోగ్రత

ఉన్నప్పుడు ఆశిస్తుంది. దీని నివారణకు థైరమ్ లేదా కాప్టాన్ లేదా కార్బండిజమ్ 2.5 గ్రా. కిలో విత్తనానికి పట్టించి విత్తుకోవాలి. ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోయి అక్కడక్కడ పొలమంతటా కనిపిస్తాయి. వేళ్ళు పెళుసుగా ఉంటాయి. ఐ.సి.సి.వి-10 రకం ఈ తెగులును కొంత వరకు తట్టుకొంటుంది.

- డా॥ ఆర్. శ్రీనివాసరావు, శాస్త్రవేత్త,
డా॥ జె. హేమంత్ కుమార్, కో-ఆర్డినేటర్, డాట్‌సెంటర్, ఖమ్మం,
డా॥ యం. వెంకట్రాములు, శాస్త్రవేత్త,
డా॥ సి. చేరాలు, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, వరంగల్,
ఫోన్ : 9010056667

నీటిని సంరక్షించుకోవాలి

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా పెంపొందించాలని, వ్యవసాయంతో పాటు ఆరోగ్య, కుటుంబ నియంత్రణ, శక్తి తదితర శాఖలను అనుసంధానం చేసి శక్తివంతం చేయాలని ప్రకాశం జిల్లా, దర్శి, కృషిజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డా॥ పి సంధ్యారాణి పేర్కొన్నారు. అక్టోబరు 16వ తేదీ "ప్రపంచ ఆహార దినోత్సవా"న్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం దర్శి వారి ఆధ్వర్యంలో స్థానిక ఏపి మోడల్ స్కూల్‌లో అక్టోబరు 16వ తేదీన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, మనదేశంలోని 190 మిలియన్‌ల ప్రజలు భూమిలోని నీటిని వినియోగించి ఆహార ఉత్పత్తిని చేపట్టడంలో నీటిని సంరక్షించుకోవల్సిన అవసరం ఉందని, దేశంలోని దాదాపు 24 శాతం మంది ప్రజలు ఆహారపు కొరతతో జీవిస్తున్నారని, అందువల్ల దారిద్ర్యాన్ని పారద్రోలి, వాతావరణాధారిత సుస్థిర వ్యవసాయ సాగువైపు దృష్టి సారించాలని, ఆహార గింజల పంటల ఉత్పత్తులు స్థిరంగా నిలబడిపోవడాన్ని అధిగమించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ప్రపంచ ఆహార దినోత్సవాన్ని మొట్టమొదటిసారిగా 1945లో ఆహారం, వ్యవసాయ శాఖ నిర్వహించిందని, ఈ సంస్థ ప్రతి ఏటా ఒక అంశాన్ని ఎంచుకొని దానికి ప్రాధాన్యతనిస్తూ కృషి సలుపుతోందని, ఈ 2014 సం॥ కిగానూ "కుటుంబ వ్యవసాయం-ధరిత్రిని కాపాడుతూ ప్రపంచాన్ని పోషించాలి" అన్న అంశాన్ని ప్రధానాంశంగా ఎంచుకొన్నదని ఆమె వివరించారు.

అధికంగా రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడం వల్ల ఆహారం ఏ విధంగా విషతుల్యమౌతోందో వివరిస్తూ, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని విస్తరణ శాస్త్రవేత్త డా॥ ఒ. శారద

వివరించారు. ఎంతో మంది రైతులు వ్యవసాయాన్ని వీడి వెళుతున్న ప్రస్తుత తరుణంలో నేటి తరం యువత వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని ఆమె సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. పోషకాహార లోపం, సమతుల్య ఆహారం ప్రాముఖ్యత గురించి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి పి. అపర్ణ వివరించారు. చిరుధాన్యాలను తీసుకోవడం మనం దైనందిన జీవితంలో ఒక భాగంగా చేర్చుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో రీసెర్చ్ అసోసియేట్ కుమారి కె. ఇందిర పండ్లు, కూరగాయల పోష క విలువల గురించి తెలిపారు.

కృషి విజ్ఞాన కేంద్రం ఫామ్ మేనేజర్ డి. రాధ, ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్. ఉష, ఉపాధ్యాయులు, పలువురు ఇంటర్ విద్యార్థులు దాదాపు 70 మంది పైగా కార్యక్రమంలో పాల్గొన్నారు. సభానంతరం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఏపి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులతో ర్యాలీ కూడా నిర్వహించారు.

- అగ్రిక్లినిక్ డెస్క్

ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏలూరి సేవలు అభినందనీయం

ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా, ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో ఈ నెల 12న నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఇంకొల్లు మండల అధ్యక్షులు షేక్ మెహర్‌తాజ్ ప్రారంభించారు. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్, ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ఇప్పటి వరకు 25 ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి సుమారు 22 వేల మందికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఈ సందర్భంగా వలువురు అభినందించారు. కంటి వైద్య శిబిరంలో 750 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా 455 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. వీరికి 19,20,21,26 తేదీల్లో శస్త్రచికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు సర్పంచి తానికొండ వెంకటేశ్వర్లు, ఉప

సర్పంచ్ షేక్ మాబాషా, స్థానిక ఎస్.ఎస్.ఎల్.హెచ్.ఆర్. మేనేజర్ రమేష్ చౌదరి, చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కొల్లూరి నాయుడమ్మ, చినగంజాం ఎం.పి.పి. వీరయ్య, మాజీ జెడ్.పి.టి.సి. సభ్యురాలు యార్లగడ్డ లక్ష్మి, డాక్టర్ రఫీ, హరిబాబు, నాయుడు హనుమంతరావు, నోవా అగ్రిటెక్ రీజనల్ మేనేజర్ అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

- అగ్రిక్లినిక్ డెస్క్

హరిత గృహాలు - రైతు ఆనంద లోగిళ్ళు

ప్రపంచ వాణిజ్య సరళీకృత విధానాలను అనుసరించి వివిధ దేశాలతో వ్యవసాయ ఉద్యాన రంగాల్లో పోటీ ఎదుర్కోవాలంటే మనం కూడా అధిక దిగుబడులతో పాటు మంచి నాణ్యతగల ఉత్పత్తులను పండించాల్సిన అవసరం ఎంతో ఉంది. నాణ్యమైన దిగుబడికి అనుకూల వాతావరణ పరిస్థితులు ఎంతో ముఖ్యం. అనువైన వాతావరణం ప్రకృతి సిద్ధంగా లేనప్పుడు కృత్రిమంగా పంటకాలంలో అందించగలిగితే అధిక దిగుబడులు పొందవచ్చు.

ఇందుకు గాను వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో "హరిత గృహాలు" ఎంతో ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. వాటిని గురించి వివరంగా పొందుపరచబడింది. పంటలు సాగు చేయడానికి సరిపడు విస్తీర్ణంలో సపోర్టింగ్ స్ట్రక్చరుపై పారదర్శక పదార్థంతో (200 మైక్రాన్లు అనగా 800 గేజి యు.వి స్టెబిలైజ్డ్ షీటు) కప్పబడి లోపలి వాతావరణాన్ని కొద్దిగా గానీ, పూర్తిగా గానీ నియంత్రించి మొక్కలకు అనుకూల పరిస్థితులను ఏర్పాటు చేయడానికి నిర్మించిన కట్టడాలను హరిత గృహాలు అంటారు.

ప్రతికూల పరిస్థితిలో కూడా సంవత్సరం పొడవునా కోరుకున్న వివిధ పంటలను పండించడానికి నిర్దేశించి అభివృద్ధి చేసినవే ఈ గ్రీన్‌హౌస్‌లు. వీటిలో పండించే పంటలు అధిక దిగుబడితో పాటు మంచి నాణ్యత కలిగి విదేశీ మార్కెట్‌లో అధిక ధర లభించే అవకాశాలు ఉంటాయి. ప్రస్తుతం మనదేశంలో సుమారు 2500 హెక్టార్ల విస్తీర్ణంలో గ్రీన్‌హౌస్‌లు ఉన్నాయి. వీటిలో 60 శాతం మహారాష్ట్రలోని పూనే, కర్ణాటకలోని బెంగుళూరులో విస్తరించి ఉన్నాయి. ఈ మధ్యకాలంలో మన రాష్ట్రంలో హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో చాలా సంస్థలు విదేశీమార్కెట్‌లో ఉన్న గిరాకీని అనుసరించి వాణిజ్యపరంగా పూల మొక్కలు సాగుచేస్తున్నారు. వివిధ రకాల పూలు ప్రత్యేకించి నాణ్యమైన గులాబీలు గ్రీన్‌హౌస్‌ల్లో ఉత్పత్తి చేసి ఎగుమతి చేస్తున్నారు.

హరిత గృహాలు-ఉపయోగాలు

1. పంట దిగుబడులు బాహ్య ప్రదేశంలో కంటే చాలా ఎక్కువగా (3-4 రెట్లు) ఉంటాయి.
2. ప్రతికూల వాతావరణ పరిస్థితిలో కూడా మొక్కలకు కావలసిన వాతావరణం కృత్రిమంగా కల్పించి సంవత్సరం పొడవునా పంటలు పండించవచ్చు.
3. అధిక విలువ (వాణిజ్య) పంటలైన ఔషధ, సుగంధ, పూలు, కూరగాయలు పండించి ఎక్కువ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించవచ్చు.
4. అరుదుగా లభించే మొక్కలను సాగు చేసుకోవచ్చు.
5. 2-3 పంటలు కూడా వేసుకోవచ్చు.
6. పారదర్శక షీట్ వల్ల మట్టిలోని నీరు ఆవిరి తక్కువ అవుతుంది. అందుచేత మొక్కకు అందించాల్సిన నీరు తగ్గించవచ్చు.
7. సూక్ష్మసాగు పద్ధతి అవలంబించి నీటిని, ఎరువులను ఆదా చేయవచ్చు.
8. చీడ పీడలను సమర్థవంతంగా అడ్డుకొని మొక్కలను సంరక్షించవచ్చు
9. చీడ పీడలకు వినియోగించే రసాయనాల ఖర్చు, దానికి సంబంధించిన కూలీల ఖర్చు తగ్గించవచ్చు.
10. అధిక గాలి, వర్షం, మంచు, వడగండ్లు మొదలగు వాటి నుండి పంటను కాపాడవచ్చు.
11. పక్షులు, వన్యప్రాణుల నుండి పంటను కాపాడవచ్చు.
12. తక్కువ సమయంలో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు, అంట్లు కటింగ్స్‌ను ఉత్పత్తి చేయవచ్చు.
13. టిష్యుకల్చర్ ద్వారా ఉత్పత్తి చేయబడిన మొక్కలను దృఢపరచడానికి ఉపయోగించవచ్చు.

గ్రీన్‌హౌస్ స్థలం ఎంపిక

1. భూమి చదునుగా (లెవల్) ఉండాలి
2. దగ్గరలోని మార్కెట్‌కు రోడ్డు సదుపాయం ఉండాలి
3. విద్యుత్ సదుపాయం ఉండాలి. హైటెన్షన్ విద్యుత్ తీగలు కనీసం 5 మీ. దూరంలో ఉండాలి
4. మంచి నీటి సదుపాయం ఉండాలి.
5. 30 మీ. దూరం లోపు చుట్టూ గాలి వేగానికి అడ్డంకులు ఏమీ ఉండరాదు.
6. రసాయనిక పదార్థాలను గాలిలోకి వెదజల్లే పరిశ్రమలకు దగ్గరగా వీటిని నిర్మించ రాదు.

హరిత గృహాలు-రకాలు

నిర్మాణ ఖర్చు, వాతావరణ నియంత్రణ పరికరాల అమరిక ఆధారంగా ఇవి మూడు రకాలు

1. **తక్కువ ధర (చ.మీ.కు రూ. 250/-) :** సహజ పద్ధతుల (వెంటిలేటర్లు, పక్క పరదాలు) ద్వారా వాతావరణాన్ని కొంత వరకు నియంత్రించవచ్చు.
2. **మధ్యస్థ ధర (చ.మీ. రూ. 1,000/-) :** ఎయిర్ కూలర్, ఫాగర్స్, ఫాన్ - ప్యాడ్, మిస్టింగ్ మొదలగునవి ఉపయోగించి వాతావరణాన్ని చల్లబరచవచ్చు.
3. **ఎక్కువ ధర (చ.మీ. రూ. 4,000/-) :** ఇది ఆధునిక సాంకేతిక రకం. వీటిలో అన్ని వాతావరణ నియంత్రణ పరికరాలు కంప్యూటరీకరణతో అనుసంధానించబడి ఉంటాయి. అన్ని వాతావరణ పరిస్థితులు (గాలిలో తేమ, ఉష్ణోగ్రత, కార్బండైఆక్సైడ్) మొదలగు వాటిని అనుకూలపరచుకోవచ్చు.

హరిత గృహాల నిర్మాణం :

హరిత గృహ నిర్మాణంలో ముఖ్యంగా నాలుగు భాగాలున్నాయి.

1. సపోర్టింగ్ స్ట్రక్చరు :

దీనికి వెదురు, సరుగుడు, ఇనుము, ఉక్కు, జి.ఐ, యం.ఎస్, అల్యూమినియం పైపులు వాడతారు. ఇందులో హూప్స్, ఫౌండేషన్ పైపులు, ఎండ్ ఫ్రేములు, లేటరల్ సపోర్టు రిడ్జిలైన్ మెకానిజం, పాలిగ్రిప్ అసెంబ్లి మొదలగునవి ఉంటాయి. ఇవి హరితగృహాల ఆకారాన్ని నిర్ధారిస్తుంది.
ఉదా : గోతిక్, గేబుల్, క్వీన్‌సెట్, సాటూత్, ఆర్చ్‌రూఫ్, లీన్‌ల రకాలు.

2. పై కప్పు :

సపోర్టింగ్ స్ట్రక్చరుపైన, ఇరువైపులా, ముందు, వెనుక వాడే పారదర్శక 200 మైక్రాన్స్ మందం కలిగి అతినీలలోహిత, పరారుణ కిరణాలకు తట్టుకోగల పాలిఇథలిన్ షీట్లను పై కప్పు లేదా క్లాడింగ్ అంటారు. దీని ద్వారా 80 శాతం సూర్యరశ్మిలోనికి ప్రసరించడంతో పాటు గాలి, వర్షం వల్ల మొక్కలపై ఏర్పడే ప్రతికూల పరిస్థితులను తొలగించవచ్చు.

3. వాతావరణ నియంత్రణ పరికరాలు :

హరిత గృహాలలో మొక్కలకు అనుకూల వాతావరణ పరిస్థితులను కల్గించడానికి ముఖ్యంగా షేడ్‌నెట్స్ (25-90శాతం) నీడనిచ్చేవి, మిస్ట్‌లు, ఫాగర్స్ వెంటిలేటర్లు (40-60 శాతం), లైటు, ఫాన్లు మొదలగునవి ఏర్పాటు చేస్తారు.

4. నీటి పారుదల పద్ధతి :

సాధారణంగా హరితగృహాల్లో మొక్కలకు బయటికంటే తక్కువ నీరు సరిపోతుంది. ఎందుకంటే మొక్కలు నేల నుండి ఆవిరి రూపంలో జరిగే నీటి నష్టం చాలా తక్కువ. సూక్ష్మ నీటిపారుదల పద్ధతులైన బిందు, సూక్ష్మపోషక పదార్థాలను "ఫర్టిగేషన్" అనే ప్రక్రియ ద్వారా అందించవచ్చు. దీనివల్ల కూలీల ఖర్చు తగ్గడంతోపాటు ఎరువులు వృధాకాకుండా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు.

హరితగృహ నిర్మాణంలో పాటించాల్సిన మెలకువలు :

- అతి నీలలోహిత, పరారుణ కిరణాలను తట్టుకునే మంచి పారదర్శకత (85 శాతం సూర్యరశ్మిని ప్రసరింపచేయగల) కల్గిన 200 మైక్రాన్ అనగా 800 గేజి షీటునే పైకప్పుగా వాడాలి.
- ఒంటరిగా నిర్మించే హరితగృహాలను ఏ దిశలోనైనా నిర్మించవచ్చు కానీ, ఒకటి కంటే ఎక్కువగా కలిపి నిర్మించేటప్పుడు గట్టర్ సహాయంతో ఒకదానినొకటి కలపాలి.
- గట్టర్ దిశ ఉత్తర-దక్షిణ దిక్కులో ఉండేటట్లు నిర్మించాలి.
- దగ్గరగా పెద్ద, పెద్ద చెట్లు గానీ, గుట్టలు గానీ, కొండలు గానీ ఉండరాదు.

- గాలి దిశను అనుసరించి వెంట్‌ని తెరవడం మూయడం చేయాలి.
- గ్రీన్‌హౌస్ ఎత్తు కనీసం 4 మీ. అనగా 11-13 అడుగులు ఉండాలి. 6.5 మీ. వరకు అత్యధికంగా పెట్టుకోవచ్చు.
- కాంతి తీవ్రత, సూర్యరశ్మి తీవ్రత తగ్గించడానికి 50-70 శాతం షేడ్‌నెట్‌ను ఉపయోగించాలి. సుమారు 400 వార్ట్స్ కాంతి తీవ్రత అనుకూలం. మబ్బు పట్టి ఉన్న రోజుల్లో షేడ్‌నెట్‌ను తీసి ఉంచాలి.
- వేసవిలో మొక్కలకు కాంతి తీవ్రత ప్రభావం లేకుండా తూర్పు పడమరగా తెల్లని సున్నం వేయాలి.
- ఆకుల తయారీకి, పూత, కాతకు సరిపడా అనుకూల ఉష్ణం నియంత్రించి పాటించాలి.
- గ్రీన్‌హౌస్ లోపల మొక్కలకు సరిపడే తేమ ఉండేలా పాటించాలి.
- నెలకొకసారి గ్రీన్‌హౌస్‌పై భాగాన్ని మురికి, చెత్త పేరుకోకుండా శుభ్రం చేసుకోవాలి.

వివిధ పంటలకు కావలసిన అనుకూల వాతావరణ పరిస్థితులు

పంట	పగటి ఉష్ణోగ్రత (సెల్సియస్)	రాత్రి ఉష్ణోగ్రత (సెల్సియస్)	గాలిలో తేమ శాతం
కూరగాయలు / పండ్లు			
టమాట	21-28	15-20	60-65
సిమ్లా మిర్చి	22-23	18-19	70-75
వంగ	22-27	17-22	50-65
దోస	20-25	18-20	70-90
ఖర్బూజ	20-26	18-20	70-75
పుచ్చ	21-23	15-18	70-80
సమ్మర్ స్క్వాష్	20-25	16-18	70-75
లెట్యూస్	21-22	18-20	65-70
స్ట్రాబెరి	21-22	17-19	60-65
పూలు			
చేమంతి	18-20	16-17	68-70
గులాబి	21-27	16-17	60-62
కార్నేషన్	16-19	12-13	70-72
జెర్బెరా	20-24	13-15	65-70
గ్లాడియోలస్	16-20	10-12	70-75
జురేనియం	20-21	17-18	65-70

పై వాతావరణ పరిస్థితులే కాకుండా బొగ్గుపులుసు వాయువు (కార్బన్‌డయాక్సయిడ్) పరిమాణం 300-1000 పిపియం, సూర్యరశ్మి 250-450 మైక్రోమోల్స్/చ.మీ. ఉండేటట్లు చూసుకోవాలి. (టమాట, వంగ, గులాబి మాత్రం 450-750 మైక్రోమోల్స్/చ.మీ. ఉండాలి.)

నేషనల్ హార్టికల్చర్ మిషన్ వారి నుండి రాయితీలు :

ఎ. సాంకేతిక రకం (ఫ్యాన్ & ప్రాడ్)	రూ. 1650/చ.మీ వరకు (500 చ.మీ. వరకు)	నిర్మాణఖర్చులో 50 శాతం వరకు ప్రభుత్వ రాయితీ ఇస్తుంది. అలాగే లబ్దిదారుడు పొందే విస్తీర్ణం 4000 చ.మీ వరకు ఉండును.
	రూ. 1465/చ.మీ (500 నుండి 1008 చ.మీ)	
	రూ. 1420 / చ.మీ (1008 నుండి 2080 చ.మీ వరకు)	
	రూ. 1400 / చ.మీ. (2080నుండి 4000 చ.మీ వరకు)	
	పై రాయితీలు కొండ ప్రాంతాలకు 15 శాతం అదనంగా ఇవ్వబడుతుంది.	
బి. సాధారణ రకం 1. జి.ఐతో నిర్మాణం	రూ. 1060/చ.మీ (500 చ.మీ. వరకు)	
	రూ. 935/చ.మీ. (500 నుండి 1008 చ.మీ వరకు)	
	రూ. 890/చ.మీ (1008నుండి 2080 చ.మీ. వరకు)	
	రూ. 844/చ.మీ (2080 నుండి 4000 చ.మీ వరకు)	
	పై రాయితీలు కొండ ప్రాంతాలకు 15 శాతం అదనంగా ఇవ్వబడుతుంది.	
2. కర్రతో నిర్మాణం	రూ. 540/చ.మీ	50% నిర్మాణ ఖర్చులు ఒక లబ్దిదారుడు 20 యూనిట్ల వరకు పొందవచ్చు (1=200 చ.మీ.)
	రూ. 621/చ.మీ. (కొండ ప్రాంతాలకు)	
3. వెదురుతో నిర్మాణం	రూ. 450/చ.మీ	
	రూ. 518/చ.మీ. (కొండ ప్రాంతాలకు)	

- డి. బేబిరాణి, రీసెర్చ్ అసోసియేట్ (ఉద్యానవనం),
యల్. సుహాసిని, సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఉద్యానవనం),
డా. డి. చంద్రమౌళి, ప్రొఫెసర్ & (పిన్సిపల్ ఇన్వెస్టిగేటర్),
ప్రెసిషన్ ఫార్మింగ్ డెవలప్‌మెంట్ సెంటర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రి ఇంజనీరింగ్ & టెక్నాలజీ, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, రాజేంద్రనగర్, హైదరాబాద్, ఫోన్ : 9959986597

అన్ని రకాల పంటలలో వివిధ సూక్ష్మపోషక లోపాల నివారణకు మరియు నాణ్యమైన అధిక దిగుబడులకు

నోవా అగ్రిటెక్ వారి విశిష్ట ఉత్పాదనలు

నోవా ఎస్.ఒ.పి. (Sulphate of Potash)

కె-మ్యాగ్ (Potassium Schoenite)

నోవా మ్యాగ్ (Magnesium Sulphate 9.6%)

నోవా సిఎల్ఎక్స్ (AP Formula I)

లిక్విమ్యాక్స్ (AP Formula VI)

నోవా మ్యాక్స్ (AP Formula IV)



నోవా సూపర్ 789 (AP Formula IV Chelated)



నోవా బూస్ట్ (AP Formula VII)

నోవా బోరాన్ (Boron 10.5%)

నోవా జింక్ 33% (Zinc Sulphate Mono Hydrate 33%)

నోవా జింక్ 12% (12% EDTA Chelated)

ఎన్-కప్ (Copper Sulphate 24%)

నోవా ఫెర్ (12% EDTA Chelated)

నోవా ఫెర్ 19%



నోవా జింక్ 33% (Soil Application)

నోవా జింక్ 12% (Soil Application)

నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్

(సూక్ష్మపోషక ఉత్పత్తులు, నీటిలో కరిగే ఎరువుల విభాగం)

సికింద్రాబాద్ - 11 కస్టమర్ కేర్ నెం. 040-27957082

Visit us at : www.novaagritech.com

An ISO 9001 : 2008 Certified Company ...for better HARVEST



ఆధునిక సేద్యంతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న రంగారెడ్డి రైతులు

పాలిహౌస్‌లలో సాగుకు సై అంటున్న బడుగులు

తరతరాలుగా, చారిత్రక భాగ్యనగర పౌరుల అవసరాల నిమిత్తం కూరగాయలు, పూలు, పండ్లు, పాలు ఇతర నిత్యజీవిత ఉత్పత్తులను పండించి, సేవలందిస్తున్న నగర పరిసర ప్రాంత జిల్లా రైతులు ప్రస్తుతం హరిత గృహాల్లో నూతన సాంకేతిక విప్లవానికి వారసులుగా నిలుస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిస్థితుల్లో మార్పురావడం, వాతావరణం, నీరు, భూమి కలుషితమై పంటలపై ప్రభావాన్ని చూపించి, ఉత్పత్తులు కుంటుబడడం, అకాల వర్షాలు, అరుదైన వర్షపాతంతో పంటల ప్రణాళికలను సాంప్రదాయ పద్ధతిలో కొనసాగించలేకపోవడం, చెరువులు, తటాకాలు, చిన్న చిన్న నీటి వనరులు అడుగంటిపోవడంతో ప్రపంచ మార్కెట్‌తో పోటీపడేందుకు ఇక్కడి రైతులు కూడా సిద్ధపడుతున్నారు. ముఖ్యంగా ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిపోయిన నేపథ్యంలో కూరగాయలు, పూలు, పండ్లతో పాటు ప్రజల ప్రధాన అవసరమైన మాంసం కొరతను తీర్చడానికి అనేక నూతన సాంకేతిక పద్ధతుల్లో రైతులు ముందడుగు వేస్తున్నారు.

దీనికి అనుగుణంగానే ప్రత్యామ్నాయ సాగు విధానాల్లో భాగమైన హరిత గృహాల్లో వ్యవసాయ ఉత్పత్తులు తీయడానికి యజ్ఞంలాగా రైతాంగం కదలి ముందుకు వస్తున్నది. అన్ని రంగాల్లో ముందుకు వస్తున్న, దళిత, గిరిజన రైతులు కూడా ఈ యజ్ఞంలో పాలు పంచుకుని తాము ఎవ్వరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు. తరతరాలుగా వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్న వీరు ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పుణ్యమో, ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాల ఫలితమో తామూ సస్యవిప్లవంలో మెరుగైన పాత్రను నిర్వహించడానికి సిద్ధపడుతున్నారు.

రైతు చింతలు తీర్చే మూడు చింతలపల్లి :

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల హరిత గృహాల స్థాపనకు రూ. 320 కోట్లు మంజూరు చేయడం, రాజధాని చుట్టుపక్కల జిల్లాల్లో వెయ్యి ఎకరాల్లో పాలీహౌస్‌ల స్థాపనకు రైతులను ప్రోత్సహించడం ద్వారా చుక్కలంటిన కూరగాయల ధరలను భూమికి దించడం, పండుగలు, ఉత్సవాలు, వ్యక్తిగత శుభకార్యాల సమయంలో వినియోగించే ఆధునిక విదేశీ అలంకరణ పుష్పాల సాగుకు సహకారం అందిస్తామని ప్రకటించింది. ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినేట్ సమావేశానంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయంగా ఈ విషయాన్ని ప్రకటించడం ఇక్కడి రైతుల్లో ఆనందాన్ని పురికొల్పింది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా షామీర్‌పేట్ మండలం కూరగాయలు, పూలు పెంపకానికి ప్రసిద్ధి చెంది ఉండడం, రైతులు స్వయంగా కోళ్ళ ఫారాల నిర్వహణ, ఇతర వ్యవసాయానుబంధ రంగాల ఉత్పత్తిలో నూతన చైతన్యంతో పురోగమించడం, వారి అభివృద్ధి బాటకు పాలీహౌస్‌ల ద్వారా సాగు చేపట్టడం ఎంతో ఉపయోగపడే విషయమని ప్రతి రైతు గమనించి ఆ విధంగా ముందుకు వెళుతున్నారు.

మండలంలోని మూడుచింతలపల్లి గ్రామంలోనే దాదాపు ప్రతి ఇంటా ఒక పాలీహౌస్ ఉందంటే నమ్మశక్యంగాని విషయం. అయినప్పటికీ, చిన్న కమతాల రైతులు, దళితులు ఎక్కువగా ఈ

పద్ధతిలో సాగు నిర్వహించి లాభాల బాటన పయనిస్తున్నారు. అదేవిధంగా ఉద్దమర్రి, నాగిశెట్టిపల్లి, తిమ్మాపురం సమీపంలోని నల్గొండ జిల్లా బొమ్మల రామారం మండలం పోతారం గ్రామ రైతులు ఈ పూల సాగులో ముందున్నారు. మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన మహిళారైతు రాజమ్మ విజయగాధను ఇప్పుడు మనం తెలుసుకుందాం...

ఎందరో మహిళలకు స్ఫూర్తి... దళిత రైతు 'రాజ'మ్మ :

వ్యవసాయ కూలీగా జీవితాన్ని ప్రారంభించి, చిన్న వయసులోనే లారీ ప్రమాదంలో భర్తను పోగొట్టుకున్న రాజమ్మ ఉన్న ఎకరన్నర పొలానికి నీటి సౌకర్యం లేక ముగ్గురు పిల్లలను పోషించడానికి, వారిని పెంచడానికి అనేక అష్టకష్టాలు పడింది. ఇద్దరు పిల్లలను చేతనైనంత మేరకు చదివించి, సమీపంలోని బయోటెక్ కంపెనీలో ఉద్యోగాలు చేసుకునే విధంగా తీర్చి దిద్దింది. మరో కుమారుడు జాము రవి సర్వ్ వ్యాపారం ద్వారా స్వయం ఉపాధిని పొంది, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మరో 25 మందికి ఉపాధి కల్పిస్తున్న సమయంలో ఆయనకు వ్యవసాయంపై మక్కువ కలిగి, గ్రామంలోని ఇతర యువరైతులు సాగిస్తున్న వ్యవసాయ విధానాలను ఔపోసనపట్టాడు. ముఖ్యంగా పాలీహౌస్‌ల్లో విదేశీ అలంకరణ పుష్పాల సాగుకు లభిస్తున్న ప్రోత్సాహం, ఆకర్షణీయమైన మార్కెట్ స్థితిగతులను అర్థం చేసుకున్నాడు. దానితో పాటు దళితులకు నూరు శాతం సబ్సిడీ ఉన్న బిందు సేద్యాన్ని తన పొలంలో నిర్వహించాలని తపన పడ్డాడు.

రవి ఉత్సాహానికి పాలీహౌస్ రైతుల సంఘం ప్రోత్సాహం లభించింది. తనకున్న ఉమ్మడి ఆస్థి ఎకరంన్నర పొలంలో వెంటనే పాలీహౌస్ నిర్మించి జర్బెరా పూల సాగును ప్రారంభించాడు. మిగిలిన పొలంలో సీజన్‌ను బట్టి బంతిపూల సాగు, టమాటా, సొర, బీర ఇతర పందిరి పంటలతో పాటు బెండ సాగుచేస్తున్నారు. రాజమ్మ మిగిలిన ఇద్దరు కుమారులు ఫ్యాక్టరీలో పని అనంతరం పొలంలో తాము కూడా దిగి సాగుకు ఉపక్రమిస్తారు. వృద్ధాప్యంలో కూడా రాజమ్మ వారికి అండగా నిలిచి పెద్ద దిక్కుగా రోజంతా పొలంలోనే ఉండి కార్యక్రమాలను తానే చక్కబెడుతుంది. ఎకరన్నర భూమిలో చాలినంత ఆదాయాన్ని పొందుతూ ఆ కుటుంబం సామాజికంగా,

ఆర్థికంగా ఎంతో ముందుకువెళుతున్నది. సహజంగా ఉండే న్యూనతాభావాన్ని వదలి సమాజ జీవితంలో భాగమైన రాజమ్మ కుటుంబం నేడు మూడుచింతలపల్లిలోనే కాక ఒక ఆదర్శ కుటుంబంగా వెలగడానికి ఈ వ్యవసాయ ఆధునీకరణతో పాటు పాలీహౌస్ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతోందని ఈ యజ్ఞానికి మూలకారకుడైన జాము రవి అగ్రిక్లినిక్ ప్రతినిధికి తెలియచేశారు.

దీనిలో లోటుపాట్లపై వివరిస్తూ రవి అధికార యంత్రాంగం ఇంకా వేగంగా నిర్ణయాలు తీసుకుని, పథకాలను అమలు చేయడం ద్వారా రైతులకు మరింత న్యాయం చేయగలరని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ముఖ్యంగా సబ్సిడీ మంజూరులో జరుగుతున్న జాప్యం రైతులను అప్పులపాలు చేస్తుందని, సకాలంలో రైతులకు ఫలితాలు లభిస్తే, వడ్డీ భారం నుండి విముక్తి కావచ్చునని తెలిపారు.

నల్గొండ జిల్లా, బొమ్మల రామారం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన లకావత్ మాన్‌సింగ్ నాలుగున్నర ఎకరాల రైతు పాలీహౌస్‌లో పూల సాగుకు ముందు ఆయన సాంప్రదాయ పద్ధతిలో వరి, టమాటా, బెండ, సొర వంగ పంటలను వేస్తూవస్తున్నారు. తక్కువ భూమిలో ఎక్కువ ఫలసాయాన్ని పొందడానికి అనేక పంటల సాగు ద్వారా ఆయన ఒక పథకం ప్రకారం పైన తెలిపిన వివిధ రకాల పంటలను పండిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో పాలీహౌస్‌ల నిర్మాణం వేగం పుంజుకోవడంతో తాను కూడా ఆ రకమైన సాగుకు నడుంకట్టారు. సాంప్రదాయకంగా గిరిజన ప్రాంతాల్లో సాంకేతికత

అంతగాలేని సమయంలో ఆయన ప్రస్తుతం 1120 చ.గజాలలో పాలీహౌస్‌ను నిర్మించి, జర్బెరా పుష్పాలను పండించి, సుదూరంలో ఉన్న గుడిమల్‌కాపూర్ పూల మార్కెట్‌కు వాటిని పంపిస్తున్నారు. సగటున ప్రతిరోజూ వెయ్యి పూలు ఉత్పత్తికాగా మార్కెట్ పరిస్థితిని బట్టి ప్రతి పువ్వుకు రూ. 1 నుండి రూ. 20 వరకు సందర్భాన్ని బట్టి ధర పలుకుతుందని వివరించారు. అంటే సగటున వెయ్యి పూలకు రోజుకు రూ. 3 చొప్పున రూ. 3 వేలు ఆదాయం లభిస్తుందని వివరించారు. దానితోపాటు ప్రతిరోజూ కూరగాయలను రైతు బజారుకు, మార్కెట్‌కు పంపడం వల్ల అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. తమ ఇంటి అవసరానికి పండించే బియ్యం సరిపోతాయని, వచ్చే ఆదాయంతో గౌరవ ప్రదమైన జీవనాన్ని సాగించడానికి, అవకాశం లభించిందని తెలిపారు. పాలీహౌస్‌తో పాటు బంతి పూల సాగువల్ల కూడా అధిక ఆదాయం లభిస్తుందని వెల్లడించారు. ఈ సం॥ రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగ, మహంకాళీ జాతర, వినాయక నిమజ్జనం, బతుకమ్మ పండుగలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించడంతో బంతి రైతులకు మంచి గిట్టుబాటు ధర లభించిందని మాన్‌సింగ్ తెలిపారు. బిందు సేద్యంపై దళితులకు, గిరిజనులకు పూర్తి సబ్సిడీ లభించడంతో మిగిలిన రైతులతో పాటు తాము కూడా వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడిలో కీలకపాత్ర వహిస్తున్నామని తెలిపారు.

షామీర్‌పేట్ మండలం, పోతారం గ్రామానికి చెందిన మరో గిరిజన రైతు రాములు విజయగాథ మరింత ఆసక్తికరమైనది. కొన్నేళ్ళ క్రితం హరిత గృహాల సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తొలిదశలోనే రాములు 1120 చ.గజాలలో తన స్వగ్రామంలో పాలీహౌస్‌ను ప్రారంభించి సంచలనం సృష్టించారు. పాలీహౌస్‌లలో జర్బెరా, కార్నేషన్ పూల సాగుతో పాటు సాంప్రదాయ బద్ధంగా కూరగాయలు, బంతి ఇతర ఆహార పంటలను పండిస్తున్నారు. సమర్థవంతమైన సస్యయాజమాన్యం, నీటి యాజమాన్యం, మార్కెటింగ్ అవగాహనతో, పాలీహౌస్, బిందు సేద్య వ్యవస్థ ద్వారా ఆయన ఇప్పటికీ విజయవంతంగా వ్యవసాయం చేసి లాభాలబాటలో పయనిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో పాలీహౌస్‌లు స్థాపించిన తొలి 8 మందిలో రాములు ఒకరుకాగా మిగిలిన వారిలో 6గురు వివిధ కారణాల వల్ల ఈ ఒరవడిలో సాగు కొనసాగించలేకపోయారు.

పాలీహౌస్ రైతుల సంఘం విశిష్ట కృషి :

రంగారెడ్డి జిల్లా, షామీర్‌పేట్ మండలం, నాగిశెట్టిపల్లి గ్రామానికి చెందిన రామిడి నరసింహారెడ్డి తొలిసారిగా ఈ ప్రాంతంలో పాలీహౌస్ స్థాపించారు. 1620 గజాలలో మూడు పాలీహౌస్‌లను స్థాపించి జర్బెరా, కార్నేషన్ పూలతో పాటు, అలంకరణ పుష్పాల బొకేలకు వినియోగించే ఆస్పరాగస్ గడ్డిని కూడా డ్రిప్ సహాయంతో సాగు చేస్తున్నారు. మూడెకరాల ఆయన తోటలో ఆటవీ, పుష్ప, ఫలాల వృక్షాలు వినూత్నమైనవి వందల సంఖ్యలో పెంచడం విశేషం. హెడ్ మాస్టర్‌గా రిటైరై విశ్రాంత జీవితానికి వెళ్ళవలసిన ఆయన వ్యవసాయంపై మక్కువతో ఆధునిక సేద్యబాటను పట్టారు. తాను స్వయంగా సేద్యం చేయడంతో పాటు పాలీహౌస్‌ల పరిజ్ఞానాన్ని తోటి రైతులకు అందించేందుకు నరసింహారెడ్డి పాలీహౌస్ రైతుల సంఘాన్ని స్థాపించారు.

కొద్దిమంది రైతులతో ప్రారంభమైన పాలీహౌస్ రైతుల సంఘం నేడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద రైతు సంఘంగా అవతరించింది. సుమారు 400 మంది అభ్యుదయ రైతుల సమ్మేళనంగా ఈ సంస్థ అనేక విజయాలను సాధించి, పాలీహౌస్‌ల విస్తరణకు విశేషంగా కృషి చేసింది. ప్రస్తుతం హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పాలీహౌస్‌ల విస్తరణ ఒకయజ్ఞంలాగా సాగుతుంది. ఈ జిల్లాలతోపాటు నిజామాబాద్,

ఖమ్మం, వరంగల్, చిత్తూరు, కడప, గుంటూరు, కృష్ణా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా అనేక చోట్ల పాలీహౌస్‌లలో కూరగాయలు, పండ్లు పండించేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. పాలీహౌస్‌లకు ప్రత్యేక పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాలీహౌస్, డ్రిప్, మల్చింగ్ ఇతర సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి కొరకు ఒక ప్రత్యేక వ్యవసాయ మిషన్‌ను స్థాపించింది. భారత మాజీ రాష్ట్రపతి డా॥ అబ్దుల్‌కలాం చేతులమీదుగా ఈ మిషన్ ఉద్యాన రాజధానిగా అభివృద్ధి చెందుతున్న అనంతపురం జిల్లాలో ప్రారంభించడం విశేషం.

పాలిహౌస్‌ల అభివృద్ధి - సానుకూల అంశాలు :

1. పాలిహౌస్‌లలో జర్బెరా, కార్నేషన్, గ్లాడియోలస్, గులాబి, ఎల్స్‌ోనియా వాటికి అనుబంధంగా ఆస్పరాగస్ గడ్డి, పూల సాగుతో నికర ఆదాయాన్ని పొందడం.
2. మిగిలిన పొలంలో మిశ్రమ రకాల పంటలు, మొక్కలు, వృక్షాలు పెంచడం ద్వారా స్వల్ప, దీర్ఘకాలిక ఆదాయాన్ని సమకూర్చుకోవడం.
3. బిందు సేద్యంతో, ఫర్టిగేషన్ ట్యాంకుల సహాయంతో నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యాన్ని మెరుగుపరచడం.

4. ప్రకృతి సహజ సిద్ధమైన ఎరువులను, సేంద్రియ ఎరువులను వినియోగించుకోవడం. అందుకొరకు పూలు, ఆకులు, కూరగాయల వ్యర్థాలను తగుల బెట్టకుండా తగిన సమయం ఇచ్చి వాటిని ఎరువుగా మార్చుకునే ప్రక్రియ, వర్మికంపోస్టు ద్వారా స్వంత ఎరువును తయారు చేసుకోవడం వంటి ప్రక్రియలను ఇప్పటికే చైతన్య వంతమైన రైతులు చేపట్టారు.

పాలిహౌస్ రైతుల సమస్యలు - పరిష్కార మార్గాలు

1. పాలిహౌస్‌లో పూలు సాగు చేస్తున్న రైతులకు మార్కెట్ భద్రత లేదు. సీజన్‌లో పది రూపాయలు అమ్మిన పూవు మామూలు సమయంలో ఒక్క రూపాయి మాత్రమే రేటు పలుకుతుంది. ఈ హెచ్చు, తగ్గుల వలన రైతులకు రక్షణ లభించడం లేదు.
2. మన రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ సమీప ప్రాంతాలలో

ఈ రకమైన సాంకేతిక నిపుణత ద్వారా పూలు, క్యాప్సికమ్ పండిస్తున్న రైతులకు ఇతర రాష్ట్రాల ఉత్పత్తిదారుల నుండి తీవ్రపోటీ ఎదురవుతున్నది. పూల సాగులో ముందున్న కర్ణాటక రాజధాని బెంగుళూరు సరిహద్దుల్లో ఉన్న బిజాపూర్, బీదర్, గుల్‌బర్గా జిల్లాల నుండి పూలు దిగుమతి కావడంతో ఇక్కడి రైతులు సమస్యలను ఎదుర్కొంటున్నారు.

3. ఇరు తెలుగు రాష్ట్రాలలో అతిపెద్దదైన గుడిమల్కాపూర్ పూల మార్కెట్‌లో పాలీహౌస్‌లలో పండించే పూలు, కూరగాయల రైతులకు ప్రత్యేకంగా ఒక మార్కెట్ స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. అయితే దానిలో ఇంత వరకు నిర్మాణాలు గాని, మౌలిక వసతులు కాని ఏర్పాటు కాలేదు. ప్రభుత్వం, నాబార్డు, బ్యాంకుల సహాయంతో ఒక వేలం కేంద్రం, మార్కెట్, సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేసేందుకు పాలీహౌస్‌లలో వ్యవసాయ ఉత్పత్తులు నిర్వహించే రైతుల సంఘం నిర్ణయించింది. దీని కొరకై పరస్పర సహాయ సహకార పరపతి సంఘాన్ని స్థాపించి, ఉత్పత్తుల ధరలపై సాధికారతను రైతులకే అందించేందుకు సంఘం నిర్ణయించింది. అయితే తక్షణం ధరల నిలకడ వచ్చేదాకా సరుకును నిల్వ చేసుకునేందుకు ఈ మార్కెట్ పరిధిలో శీతల గిడ్డంగులను నిర్మించాలని సంఘం కోరుతున్నది.
4. పాలిహౌస్ నిర్మాణానికి సబ్సిడీని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 80 శాతం వరకు పెంచింది. ప్రస్తుతమున్న వెయ్యి గజాల పరిమితిని మూడెకరాల వరకు పెంచేందుకు ఇటీవలనే క్యాబినేట్ నిర్ణయం తీసుకుంది. ఐతే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో

సాధ్యమైనంత ఎక్కువ భూమిలో సాగు చేసుకునేందుకు ఉన్న అవకాశాలను ఇక్కడి ప్రభుత్వాలు కూడా అనుమతిస్తే ఉత్పత్తి పెరగడమేగాక ఇతర రాష్ట్రాల పోటీని తట్టుకోగలుగుతారు.

5. ప్రస్తుతం ఈ పద్ధతిలో సాగుచేస్తున్న రైతుల విజయగాధలను తెలుసుకుని మరింత మంది రైతులు దీనిపై ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. రైతుల ఆసక్తిని గమనించి ప్రభుత్వం శిక్షణా తరగతులు నిర్వహించడం, ఇతర రాష్ట్రాలకు తీసుకువెళ్ళి మరింత పరిజ్ఞానాన్ని అందజేసేందుకు పథకాలను రూపొందించాలి.
7. వడగళ్ళు, ఈదురు గాలులు, తుఫానులు వచ్చినప్పుడు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలి.
8. మార్కెట్ అస్తవ్యస్థ పరిస్థితులను అధిగమించేందుకు, పూలను ఎక్కువ రోజులు భద్రపరచేందుకు కోల్డుస్టోరేజీలను నిర్మించాలి.
9. పూల సాగుకు అవరోధంగా పరిణమించిన ప్లాస్టిక్ పూల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, పర్యావరణాన్ని కాపాడడంతో పాటు రైతును ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలి.
10. పూల రంగులను అద్దకాల పరిశ్రమలోనూ, వంటలలోనూ, ఐస్‌క్రీమ్‌లు ఇతర తినుబండారాలను తయారు చేయడంలో వినియోగిస్తున్నందున పూల ఆధారిత ప్రక్రియ పరిశ్రమల స్థాపన ఆవశ్యకత ఉంది.
11. భారతీయ పూలకు ఇతర దేశాలలో ఆదరణ ఉన్నందున హైదరాబాద్ కేంద్రంగా బెంగుళూరు తరహాలో ప్రత్యేక పాలిహౌస్ ఉత్పత్తుల ఆర్థిక జోన్‌ను ఏర్పాటు చేసి, నిష్ణాతులైన తెలుగు రైతులకు విస్తృత అవకాశాలు కల్పించి మరింత ముందుకు వెళ్ళే విధంగా పథకాలను రూపొందించాలి.
12. ఇతర రాష్ట్రాలు ముఖ్యంగా ఉద్యానవన రాజధానిగా భాసిల్లుతున్న బెంగుళూరు, కర్నాటక రాష్ట్రం నుండి తెలుగు మార్కెట్లలోకి ముఖ్యంగా హైదరాబాద్ పూల మార్కెట్‌లోకి ఉత్పత్తుల దిగుమతిపై ఆర్థిక ఆంక్షలు, పన్నుల పెంపు ద్వారా ఆంక్షలు విధించి హైదరాబాద్ సమీపంలోని, ఇతర జిల్లాల్లోని పాలిహౌస్ రైతుల ఇక్కట్లను దూరం చేయవచ్చు.
13. పెరుగుతున్న నగరీకరణ, ప్రజల జీవన శైలి మార్పు సందర్భంలో ప్రతి ఇంటా అలంకరణ పుష్పాలకు డిమాండ్ బాగా పెరిగింది. ఏ చిన్న వేడుకైనా నగరాలు, పట్టణాల్లోని ప్రజలు పూల అలంకరణపై మక్కువ పెంచుకున్న నేపథ్యంలో అలంకరణ పుష్పాలైన జర్బెరా, గ్లాడియోలస్, గులాబి, కార్నేషన్, ఎల్స్‌ోనియా పుష్పాలకు, బొకేలలో అల్లిక కొరకు ఆస్పరాగస్ గడ్డికి బాగా డిమాండ్ పెరిగింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగకు 45 టన్నుల పూలను ప్రభుత్వ పరంగా సేకరించడం, తిరుమలలో బ్రహ్మోత్సవాలు, భద్రాచలంలో శ్రీరామ పట్టాభిషేకం, నవమి వేడుకలు, కార్తీక మాస సేవలకు, శివరాత్రి సందర్భంగా శివాలయాల్లో వందల టన్నుల పూల వినియోగాన్ని అర్చకులు ప్రోత్సహిస్తున్నారు. ఈ దేవాలయాల్లో టెండర్ల ద్వారా పూలు కొనుగోళ్ళు చేయడం వల్ల దళారులు లాభపడడం తప్ప ఫలితం నేరుగా రైతులకు దక్కడం లేదు. పాలిహౌస్ రైతుల సంఘం లేదా పూల రైతుల సంఘం నుండి నేరుగా పూలు సేకరించడం వల్ల రైతుల ఆదాయ వనరులు వృద్ధి అవుతాయని రైతు నేతలు చెబుతున్నారు.
14. ప్రస్తుతం విదేశీ పూల నర్సరీ మన రెండు రాష్ట్రాల్లో లేదు. అలాగే ఈ మొక్కల సాగుపై సమగ్రమైన, పరిశోధన, తెగుళ్ళు, పురుగుల నివారణపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఒక పరిశోధనా కేంద్రం కూడా అవసరం. ఐసిఎఆర్‌కు ప్రత్యేక వినతులు పంపడం ద్వారా నర్సరీ స్థాపనకు అదేసమయంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు సస్యరక్షణ, నీటి యాజమాన్యం, మార్కెట్ వ్యూహాలను రైతులకు అందజేసేందుకు సమగ్ర పూల పరిశోధనా కేంద్రాన్ని స్థాపించి ప్రభుత్వాలు రైతులకు అండగా నిలవాలి. దానితోపాటు వర్మికంపోస్టు యూనిట్లు, సేంద్రియ ఎరువుల తయారీకి కూడా రైతులకు ఆర్థికంగా తోడ్పడాలి.

తెలంగాణ ప్రభుత్వం నేరుగా రైతులకు సహాయపడే విధంగా పాలిహౌస్ నిర్మాణాలకు రూ. 320 కోట్లు కేటాయించగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలనే ఒక వ్యవసాయ మిషన్‌ను ఏర్పాటు చేసి ఆధునిక ఉద్యానవన ప్రక్రియలకు ప్రోత్సాహకాలను ప్రకటించింది. బిందు పరికరాలను అమర్చడంలో ఇరు రాష్ట్రాలలో ఎస్.సి/ఎస్.టి లకు నూరుశాతం రాయితీ ఇస్తుండగా పాలిహౌస్‌ల ఏర్పాటుకు జాతీయ ఉద్యానవన మిషన్ నేరుగా సబ్సిడీలను ప్రకటించింది. రాష్ట్ర విభజన జరిగినా, ఇంకా ఉద్యానవనశాఖలో విభజన పర్వం పూర్తికాక పోవడంతో రైతులకు స్పష్టమైన కార్యాచరణ లభించడంలేదు. మార్చి వరకు ఈ ప్రక్రియ పూర్తయి, ఇరు రాష్ట్రాల్లో పాలిహౌస్‌లలో సాగు ఒక వెల్లువలా కొనసాగనున్నది. తెలంగాణలోని 10 జిల్లాల్లో కూడా పాలిహౌస్‌లలో సాగుకు అనుకూల వాతావరణం ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాజిల్లాల్లో తరచుగా సంభవించే వాయుగుండాల, తుఫానుల వల్ల పరిస్థితి అనుకూలంగా ఉండదు. కాని రాయలసీమ నాలుగు జిల్లాల్లో పాలిహౌస్‌లలో కూరగాయలు, పూల సాగు ద్వారా కర్నాటక రాష్ట్రానికి ధీటుగా ఉద్యానవన విప్లవాన్ని సాధించవచ్చు.

- అగ్రీక్లినిక్ డెస్క్

నోవా అగ్రిటెక్ వారి అద్భుత ఉత్పాదన

Promin

ప్రోమిన్

A Naturally Derived Premium Product

తయారు చేయువారు మరియు మార్కెట్ చేయువారు:

నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్

హైదరాబాద్ - 500 011.

E-mail : info@gmail.com,
nova.agritech@gmail.com
Visit us at : www.novaagritech.com

మోతాదు : 2.5 గ్రా. - 5 గ్రా. ప్రోమిన్ లీటరు నీటికి

An ISO 9001 : 2008 Certified Company

... for better HARVEST

యంత్రాలతో 'శ్రీ' వరి సాగు

డా॥ జె. హేమంతకుమార్, డా॥ యమ్. వెంకటరాములు
కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త, ఏరువాక కేంద్రం, ఖమ్మం

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో వరి సాగు చేస్తున్నారు. సాంప్రదాయ వరిసాగులో నీటి అవసరం ఎక్కువగా ఉండటంతో నీటి అవసరాన్ని తగ్గించేందుకు 'శ్రీ' వరిసాగు పద్ధతి ద్వారా కొంత విస్తీర్ణంలో వరిని సాగుచేసి అధిక దిగుబడులు సాధించినప్పటికీ 'శ్రీ' వరి నాటేందుకు అంతరసేద్యంలో కూలీల అవసరం ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో 'శ్రీ' వరి సాగును కొద్దిగా మార్పు చేసి యంత్రపరికరాల ద్వారా 'శ్రీ' (యమ్.యస్.ఆర్. ఐ) వరి సాగుతో రైతుకు మేలు జరుగుతుంది. కూలీలపై ఆధారపడకుండా యంత్రాల సహాయంతో నారుమడి తయారీ, ప్రధాన పొలం తయారీ, నాట్లు వేయడమనేది ఈ పద్ధతిలోని ప్రధాన అంశాలు. తద్వారా రైతులకు 'శ్రీ' పద్ధతిపై ఉన్న అపోహలను తొలగించి వరి సాగును గిట్టుబాటు చేయాలనే ఉద్దేశంతో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విద్యాలయం వారు రాష్ట్రంలోని పన్నెండు ప్రాంతాల్లోని వ్యవసాయ పాలిటెక్నిక్‌ల ద్వారా నూతన 'శ్రీ' పద్ధతిని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. అంతే కాకుండా ప్రైవేటు వ్యక్తులు కూడా ఈ పద్ధతిలో వరిసాగు చేసేందుకు యంత్రాలను వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీపై పొందవచ్చు.

యంత్రాలతో 'శ్రీ' (యమ్.యస్.ఆర్.ఐ) వరిసాగు వల్ల లాభాలు :

- ఈ పద్ధతి ద్వారా వరిసాగు చేసి కూలీల కొరతను అధిగమించడంతో పాటు నీటిని కూడా ఆదా చేయవచ్చు.
- ఈ పద్ధతి ద్వారా 14-17 రోజుల వయస్సు గల నారును యంత్రాల ద్వారా నాటడం వల్ల నాటేటప్పుడు ఉన్న వత్తిడిని తగ్గించడంతో పాటు నారు వయస్సు తక్కువగా ఉండడం వల్ల బాగా దుబ్బు చేసే వీలుంటుంది.
- ఈ పద్ధతిలో లోతు దమ్ము చేయడం ఉండదు కాబట్టి నేల యొక్క ఆరోగ్యాన్ని కూడా కాపాడే వీలుంది.

సాగు పద్ధతిలో మెలకువలు

నారుమడి తయారీ :



ఈ పద్ధతిలో నారును ట్రేలలో పెంచుకోవాలి. సుమారు ఎకరాకు 70-80 ట్రేలు అవసరమవుతాయి. ఈ ట్రేలు 58 సెం.మీ × 28 సెం.మీ పరిమాణంలో ఉంటాయి. మూడుపాళ్ళు బాగా పొడిచేసిన

మట్టి, ఒకపాలు పశువుల ఎరువు లేదా వానపాముల ఎరువు మూడుపాళ్ళు కలిపిన మిశ్రమంతో నింపి అందులో రకాన్ని బట్టి గింజ లావును బట్టి ఒక ట్రేకి 160-180 గ్రా. విత్తనం అవసరమవుతుంది. విత్తనాన్ని ఉప్పు ద్రావణంలో వేసి తాలు గింజలు లేకుండా చేసి మంచినీటితో శుభ్రంగా కడిగి 24 గంటలు నానబెట్టిన తరువాత 24 గంటల పాటు మండెకట్టాలి. ఈ విధంగా మండెకట్టి ఆరబెట్టిన విత్తనాన్ని సీడింగ్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ ట్రేలో వేసి సమానంగా పరచాలి. విత్తనాన్ని ట్రేలో పరచిన తరువాత మరలా దానిపై మట్టి మిశ్రమంతో పలుచగా కప్పి దానిపై ఆకులు లేదా వరిగడ్డితో కప్పి నారు తయారయ్యే వరకు నెమ్మదిగా నీరుపోస్తూ ఉండాలి. ట్రేలలో పెంచిన నారు వయస్సు 14-17 రోజుల మధ్య ఉన్నప్పుడు నాటాలి. సాధారణంగా ఎకరం పొలం నాటడానికి సన్నరకాలైతే 12-15 కిలోల విత్తనం సరిపోతుంది.

ప్రధాన పొలం తయారీ :

పొడి దుక్కి చేసిన నేలను లేజర్ గైడెడ్ లెవలర్ అనే యంత్రంతో బాగా చదును చేయాలి. నాటు వేయడానికి కనీసం 5-6 రోజుల ముందు పొలాన్ని దమ్ము చేయాలి. దుక్కి చేసి, చదును చేసిన నేలలో 5-10 సెం.మీ వరకు నీటిని నిల్వబెట్టి రోటోవేటర్ (దమ్ముయంత్రం)తో మొదటిగేర్‌తో (నెమ్మదిగా) దమ్ము చేసిన తరువాత రెండోసారి మామూలుగా దమ్ము చేయాలి. దమ్ము చేసిన తరువాత కనీసం ఒకటి నుండి రెండు రోజుల వరకు పొలాన్ని అలాగే వదలాలి. ఈ విధంగా చేయడం వల్ల సుమారు 35-40 శాతం నీరు వృధా కాకుండా ఆపవచ్చు.

నాట్లు వేయుట :

నాటేటప్పుడు పొలంలో 1 నుండి 2 సెం.మీ నీరు ఉంచినట్లయితే యంత్ర పనితనం బాగా ఉంటుంది. నారుమడి నుండి ట్రేలను ఒక గంట ముందుగా నాటి మడి గట్ల మీద ఉంచాలి. నారు ట్రేలను నాటే సమయంలో తీస్తే నాట్లకు ఆటంకం కలుగుతుంది. ఎక్కువ సమయం గట్లపై ఉంచితే నారు వాడిపోయే ప్రమాదం ఉంది.

ఈ యంత్రంలో వేర్ల వంటి భాగంలో నారు మ్యాట్ కింద భాగం నుండి మొక్కలను తీసుకుంటుంది. అలానే క్రమపద్ధతిలో నాటుతుంది. అవసరాన్ని బట్టి (రకం, పంటకాల పరిమితిని బట్టి) కుదుళ్ళ మధ్య దూరాన్ని సరిచేసుకోవచ్చు. కాని వరుసల మధ్య దూరం 30 సెం.మీ ఉండి కుదురుకు 4-7 మొక్కలు ఉంటాయి. నారు నాటిన తరువాత పొలంలో ఎక్కువ నీరు లేకుండా చూడాలి. ఈ యంత్రం ద్వారా 4-5 ఎకరాలు ఒక రోజులో నాటవచ్చు. ఈ నాటు యంత్రాలు కొన్ని 6, కొన్ని 8 వరుసలు కలిగి ఉంటాయి.

ఎరువుల వాడకం :

ఎరువుల మోతాదు ప్రకారం పూర్తి భాస్వరాన్ని, సగం పొటాష్‌ను ఆఖరి దమ్ములో వేసి కలియదున్నాలి. నత్రజనిని మూడు సమ భాగాలుగా నాటేటప్పుడు పిలక దశలో, చిరుపొట్టదశలో పొటాష్‌తో కలిపి వాడుకోవాలి.

కలుపు యాజమాన్యం :

నాటిన 3-5 రోజుల్లోపు బుటాక్లోర్ 1.0-1.5 లీటర్లు లేదా 500 మి.లీ ప్రెటిలాక్లోర్ లేదా 35 నుండి 50 గ్రా. ఆక్సాడయార్జిల్‌ను అరలీటరు నీటిలో కరిగించి దాన్ని 20-25 కిలోల ఇసుకలో కలిపి పొలంలో నీరు పలుచగా ఉంచి ఒక ఎకరా పొలంలో చల్లుకోవాలి.

నాట్లు వేసిన 20 రోజుల నుండి 40 రోజుల వ్యవధిలో 2-3 సార్లు వీడర్ నడిపినట్లయితే మిగిలిన కలుపును నివారించడంతో పాటు వేరు వ్యవస్థకు గాలి తగిలి పిలకలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.

పంటవయస్సు 45-50 రోజులు దాటిన దశలో అంటే పూతదశలో సాధారణ నీటి తడిని అంటే 5 సెం.మీ నీటిని పొలంలో ఉంచాలి. ఈ పద్ధతిలో వరిసాగు చేస్తే కూలీల సమస్యను అధిగమించడంతో పాటు పంట పక్వానికి సమానంగా రావడం వల్ల కోత దశలో నష్టాన్ని చాలా వరకు తగ్గించడంతో పాటు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించవచ్చు. H



రైతు రుణ మాఫీకి చంద్రబాబు శ్రీకారం

గన్నవరం వద్ద సాధికార సంస్థ ఏర్పాటు

ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలోనూ చాలా మంది నాయకులు ఎన్నెన్నో వాగ్దానాలు చేస్తుంటారు. ఓట్లు రాబట్టుకోవడానికి అదో ఎత్తుగడ. ఓటమిపాలైనవారు వాటిని నెరవేర్చడానికి అవకాశం ఉండదు. నేరవేర్చలేదేమని నిలదీసేవారు, నిగ్గదీసేవారూ ఉండరు. గెలుపొందిన చాలా మంది పదవులు అలంకరించిన తరువాత ఆ వాగ్దానాలను మర్చిపోవడం సహజం. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనానంతరం ముఖ్యమంత్రిగా ఎన్నికైన చంద్రబాబునాయుడు అందుకు భిన్నంగా ఎన్నికల హామీలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తూ వ్యవసాయం లాభ సాటిగా మార్చడానికి శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు.

చంద్రబాబు నాయుడు గత ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళల రుణ మాఫీ చేస్తానని పలుమార్లు వక్కాణించారు. ప్రతిపక్షాల వారు, గిట్టని వారు అవన్నీ ఎన్నికల హామీలని చులకనగా మాట్లాడారు, హేళనచేశారు. కానీ ఆ వాగ్దానాల అమలులో భాగంగా అక్టోబరు 21వ తేదీన విజయవాడకు సమీపంలోని గన్నవరం వద్ద రైతు సాధికారక సంస్థను ఏర్పాటు చేసి రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టారు. దీపావళి కానుకగా అక్టోబరు 22న 50 వేల లోపు రుణాలున్న రైతుల ఖాతాలను, ఆ మొత్తాలను బ్యాంకులకు జమ చేసి ఆయా రైతులను రుణ విముక్తి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

రైతు రుణమాఫీ మింగుడుపడని బ్యాంకర్లు ఇప్పటి వరకు రైతుల రుణ జాబితాలను ప్రభుత్వాలకు అందించకపోవడం వల్ల, అందుకు కేటాయించిన 5 వేల కోట్ల రూపాయలను రైతు సాధికార సంస్థకు జమ చేశారు. రైతుల, డ్వాక్రా మహిళల రుణమాఫీ ఆషామాషీ విషయం కాదు. సుమారు 87 వేల కోట్ల రూపాయల భారమని ప్రాథమిక అంచనా. అయినా ముఖ్యమంత్రి వెనకడుగు వేయలేదు. ప్రజలకిచ్చిన వాగ్దానాలకు కట్టుబడి రైతుల్ని రుణవిముక్తుల్ని చేయడానికే ముందుకు సాగుతుంటే సహించలేని, భరించలేని కొందరు హైకోర్టును కూడా ఆశ్రయించి రుణమాఫీకి అవరోధాలు కల్పించారు. ఆగస్టులో రుణమాఫీకి ప్రభుత్వం విడుదల చేసిన 174 జీవోను సవాలు చేస్తూ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. రుణాలమొత్తాన్ని వడ్డీతో సహా రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించినప్పుడు వాటి ఆర్థిక వ్యవస్థ కుదేలౌతుందని పిటీషన్ దాఖలు చేయడం సబబు అనిపించుకోదు. ఇటు ఆంధ్ర ప్రాంతం నుండి, అటు రాయల సీమ ప్రాంతం నుండి కూడా కోర్టులో ఇలాంటి పిటీషన్లు దాఖలయ్యాయి.

కానీ అన్నదాతల రుణమాఫీ సమంజసమేనని హైకోర్టు తీర్పునిస్తూ ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి మనోధైర్యాన్ని అందించింది. దాంతో ముఖ్యమంత్రి 21వ తేదీ కార్యక్రమం నిర్విఘ్నంగా, నిరాటంకంగా జరిగి అన్నదాతలకు ఊరటనిచ్చింది.

గన్నవరం విమానాశ్రయానికి సమీపంలో పశుసంవర్ధక కళాశాలలో రైతు సాధికారక సంస్థను ప్రారంభించిన ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన వ్యవసాయ వస్తు, యంత్ర ప్రదర్శనను కూడా లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి పత్తిపాటి పుల్లారావు అధ్యక్షత వహించిన సభలో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా ప్రసంగించారు. వ్యవసాయ కమీషన్‌తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానశాఖ తదితర కార్యాలయాలన్నీ ఇక్కడే ఏర్పాటవుతాయని ముఖ్యమంత్రి హామీఇచ్చారు. ప్రస్తుతం రైతు సాధికారక సంస్థకు తొలివిడతగా రూ. 5 వేల కోట్ల నిధి సమకూర్చామని, భవిష్యత్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే నిధులన్నీ ఈ సాధికారక సంస్థ ద్వారానే ఖర్చుచేయడం జరుగుతుందన్నారు. కొన్ని చోట్ల బ్యాంకులు రుణాలు చెల్లించాలని, వడ్డీ కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని, ఒక్కపైసా కూడా కట్టవద్దని, రైతులకు, డ్వాక్రా మహిళలకు హితవుపలికి, అవన్నీ ప్రభుత్వ పరంగా చెల్లిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచడం కూడా సాధికారక సంస్థ చేపడుతుందని అన్నారు. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు 9 జిల్లాల్లో తీర ప్రాంతం ఉందని, జీవనదులైన కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రప్రదేశ్‌లో సముద్రంలో కలుస్తూ వేల టి.యం.సిల నీరు ఏటా సముద్రం పాలవుతోందన్నారు. ఆ నీటిని అదుపు చేయడం వల్ల దక్షిణ భారతదేశంలోనే నీటికరువు ఉండదన్నారు. మన రాష్ట్రం నుండే గతంలో ఏటా ఆరులక్షల టి.యం.సిల నీరు సముద్రంలో కలిసేదని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి చినరాజప్ప, ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, నీటి పారుదల శాఖామంత్రి దేవినేని ఉమ, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాస్, మత్స్య శాఖా మంత్రి కె. రవీంద్ర, దేవాదాయ శాఖా మంత్రి పి. మాణిక్యాలరావు, ఎం.పిలు సుజనాచౌదరి, సి.ఎం రమేష్, కొనకళ్ళ నారాయణ, కేశినేని శ్రీనివాసరావు, మాగంటి బాబు, జి. గంగరాజు, జడ్.పి చైర్మన్, శ్రీమతి గద్దె అనురాధ, శాసన సభ్యులు గద్దె రాంమ్మోహన్, వల్లభనేని వంశీ తదితరులు పాల్గొన్నారు.

- దాసరి ఆళ్వారస్వామి,
ఫోన్ : 9393818199

బ్రిటన్‌కు సౌహార్ద్ర ప్రతినిధిగా ఏలూరి

నవంబర్ 3న లండన్ బయలుదేరిన పర్చూరు శాసనసభ్యులు

ప్రతిష్టాకరమైన లండన్ పార్లమెంటు సమావేశంలో పాల్గోవడం విశేషం

ప్రకాశం జిల్లా, పర్చూరు శాసన సభ్యులు, అగ్రిక్లినిక్ పత్రిక సంపాదకులు ఏలూరి సాంబశివరావు, నవంబరు 3వ తేదీన ఒకప్పటి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యంలో పర్యటనకు బయలుదేరి వెళ్ళారు. భారత్‌తో సంబంధాల పటిష్టతకు, ఇరు దేశాల మధ్య మెరుగైన అవగాహనకు ఉద్దేశించిన దక్షిణాది శాసన సభ్యుల బృందంలో ఏలూరి సభ్యుడిగా ఉన్నారు. బ్రిటీష్ హైకమీషన్ ప్రకటించిన కార్యక్రమం ప్రకారం నవంబరు 4వ తేదీ నుండి ఆయన పర్యటన ప్రారంభం కానుంది. శతాబ్దాలుగా ఇంగ్లాండుతో మనకున్న సంబంధాలను పటిష్టపరచుకోవడం, అనేక రంగాల్లో అభివృద్ధి, సాంస్కృతికపరమైన సంబంధాల పెంపు, రాజకీయ, శాసనపరమైన అంశాలపై ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో అభిప్రాయాలను పంచుకోవడం కొరకు ఈ బృందం యాత్ర నిర్వహిస్తున్నది.

ఇంగ్లాండు రాజధాని లండన్‌లో పలుకుబడి కలిగిన రాజకీయవేత్తలతో మరియు పార్లమెంటు సభ్యులతో ముఖాముఖి, బ్రిటన్ పార్లమెంటు సమావేశాల తీరును ప్రత్యక్షంగా పరిశీలించడం, అక్కడి సాంప్రదాయాలను అవగాహన చేసుకోవడం, ఎంపిలు నేరుగా ఆ దేశపు ప్రధాని డేవిడ్ కామెరూన్‌తో ప్రశ్నోత్తరాల కార్యక్రమాలను వీక్షించి, వాటి సమాధానాల తీరును పరిశీలించడం జరుగుతుంది. లండన్‌లోని ప్రఖ్యాత వెస్ట్ మినిష్టర్ ఆవరణలోగల ఇంగ్లండ్ పార్లమెంట్ ప్రపంచంలోనే అతి పురాతనమైనది. ప్రపంచ ప్రజాస్వామ్య మనుగడకు మకుటాయమానంగా ఉన్న ఈ పార్లమెంటు ఉభయ సభల్లో సభాప్రక్రియలను తిలకించే భాగ్యం అతికొద్ది మందికే లభిస్తుంది. ఈ ప్రతినిధి బృందంలో సభ్యుడిగా ఏలూరి సాంబశివరావు పాల్గొనడం, తొలిసారిగా శాసన సభకు ఎన్నికైన యువతేజం ఏలూరికి ఈ అవకాశం లభించడం గర్వకారణం. ఇంతకు ముందే నోవా అగ్రిటెక్ కంపెనీ చైర్మన్ హోదాలో చైనా, ఇజ్రాయిల్, థాయిలాండ్, శ్రీలంక, తదితర ఆసియా దేశాలలో వ్యవసాయ నిపుణత అంశాలపై పర్యటించి వచ్చిన సాంబశివరావుకు యూరప్ ఖండంలో పర్యటించే అవకాశం రావడం ఇది తొలిసారి.

ఈ పర్యటనలో భాగంగా ఆయన ఐర్లాండ్ రాజధాని బెల్‌ఫాస్ట్, లండన్ స్థానిక పార్లమెంటరీ నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో కూడా పర్యటించనున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు, లండన్‌లోని ఇంగ్లాండ్ తెలుగుదేశం పార్టీ స్వాగత సత్కార కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. స్థానికంగా ఉన్న భారతీయ, తెలుగు ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకునేందుకు కార్యక్రమాలను ఏర్పాటు చేసింది.

వ్యవసాయ నిపుణుడు, స్వయంగా రైతు, రైతు బిడ్డ అయిన సాంబశివరావు లండన్‌లోని అతి ప్రఖ్యాత రాయల్ హార్టికల్చర్ సొసైటీని, ప్రపంచంలో పారిశ్రామిక విప్లవానికి కేంద్రమైన మాంచెస్టర్ నగరాన్ని కూడా సందర్శించే అవకాశం ఉంది. ఇంగ్లాండులో అమలవుతున్న వ్యవసాయ పద్ధతులను, అక్కడి శాస్త్రజ్ఞుల పరిశోధనా పటిమను సాంబశివరావు తెలుసుకొని తెలుగు రైతులకు వాటిని అందజేసేందుకు ఈ పర్యటనను వినియోగించుకోనున్నారు.

- అగ్రిక్లినిక్ డెస్క్

రబీ వరి సాగులో మెలకువలు, చీడ పీడలు-సస్యరక్షణ

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రబీలో వరి సాగును ముఖ్యంగా కాలువలు, బోరు బావుల కింద చేపట్టడం జరుగుతుంది. రబీ కాలంలో వరి పైరులో అధిక దిగుబడులు, నాణ్యమైన దిగుబడులు సాధించాలంటే కొన్ని ప్రత్యేక మెలకువలు పాటించాలి. సాధారణంగా ఖరీఫ్ కంటే రబీ పంట కాలంలో అత్యధిక దిగుబడులు సాధించడానికి వీలుంటుంది. కాబట్టి రబీలో వరి సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, చీడపీడలు వాటి నివారణలో తగు జాగ్రత్తలు వహించాలి.

1. రబీ పంట కాలంలో ప్రత్యేక పరిస్థితులు :

1. రబీ పంట కాలంలో చలి వాతావరణం నారుమడి పిలకదశలో ఉంటుంది. కాబట్టి రకాల ఎంపిక, విత్తే సమయం, చలి ప్రభావం నుండి బయటపడే మార్గాలను ఆచరించాలి.
2. రబీ పంట కాలానికి అనువైన రకాలను మాత్రమే ఎన్నుకోవాలి. ముఖ్యంగా నీటి లభ్యత, చలి ప్రభావం, చీడపీడల ఉధృతి వంటి ఆధారంగా ఎన్నుకోవాలి.
3. ఖరీఫ్‌లో ఉత్పత్తి చేసిన కొన్ని ప్రత్యేక వరి రకాలను త్వరగా విత్తుకోవాల్సి వస్తే ఈ రకాలు విత్తనాల్లో గల నిద్రావస్థను తప్పక తొలగించాలి.
4. చలి వాతావరణం ఎక్కువకాలం ఉంటుంది. కనుక సరైన సమయంలో మాత్రమే నారుపోసి నారు పెంచుకోవాలి.
5. రబీ కాలంలో ఎన్నుకొన్న రకాలు స్వల్ప-మధ్య కాలిక రకాలు, పైరు బాగా పెరుగదు కనుక మొక్కల సంఖ్యను ఖరీఫ్ కన్నా పెంచి నాటుకోవాలి.
6. ఖరీఫ్‌లో కన్నా రబీలో ముఖ్యంగా యం.టి.యు 1001, లాంటి రకాలు సాగు చేసినప్పుడు జింకు ధాతులోపం అధికంగా కనిపిస్తుంది. కాబట్టి సకాలంలో జింకు లోపాన్ని సవరించుకోవాలి.
7. ఖరీఫ్‌లో కన్నా రబీలో ప్రత్యేక ఎరువుల యాజమాన్యం పాటించాలి. ముఖ్యంగా జింకు ధాతువు, నత్రజని, భాస్వరం ఎరువుల వాడకంలో జాగ్రత్తలు పాటించాలి.
8. రబీ కాలంలో కరెంటు సమస్య, నీటి కొరత వంటి పరిస్థితుల్లో పొలం ఆరడం వల్ల కలుపు సమస్య అధికమవుతుంది. కనుక కలుపు నివారణలో తగు జాగ్రత్త వహించాలి.
9. రబీ పంట కాలంలో ఉండే ప్రత్యేక వాతావరణ పరిస్థితుల్లో కొన్ని చీడపీడలు ముఖ్యంగా తెల్లకంకి (కాండం తొలుచు పురుగు), అగ్గితెగులు, కాండం కుళ్ళు తెగులు, సుడిదోమ ఉధృతి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.

రబీకి అనువైన రకాలు :

రకంపేరు	పంటకాలం	ప్రత్యేక లక్షణాలు
విజేత (యం.టి.యు1001)	120 రోజులు	సుడిదోమ, అగ్గితెగులు తట్టుకొనును. సన్నబియ్యం, జింకులోపం అధికం
కాటన్ దొర సన్నాలు (యం.టి.యు 1010)	120 రోజులు	సుడిదోమ, అగ్గితెగులు తట్టుకొంటాయి.
ఐ.ఆర్ 64	120 రోజులు	అగ్గితెగులును తట్టుకొనును. అతి సన్నబియ్యం.
ప్రభాత్ (యం.టి.యు 3626)	130 రోజులు	అగ్గితెగులును తట్టుకొనును. గింజ సన్నం

యన్.యల్.ఆర్ 34449	120 రోజులు	అగ్గితెగులును పూర్తిగా తట్టుకొనును. పొట్టి గింజ రకం. చేనుపడిపోదు.
తెల్లహంస	125 రోజులు	చలికి తట్టుకొనును, సన్నగింజ రకం
ఎర్రమల్లెలు	120 రోజులు	ఉల్లికోడును తట్టుకొని నీటి ఎద్దడిని తట్టుకునే సన్నపొడవు గింజ రకం
సత్య (ఆర్.యన్.ఆర్ 1446)	120	అగ్గి తెగులును తట్టుకొనును. గింజ సన్నం, పొడవు.
రాశి (ఐ.ఇ.టి-1444)	110	జింకు లోపాన్ని తట్టుకోదు. నీటి ఎద్దడిని తట్టుకొనును
సుగంధ సాంబ (ఆర్.యన్.ఆర్ 2465)	125	అగ్గి తెగులును కొంత వరకు తట్టుకొనును. అతి సన్న బియ్యం, సువాసన కలిగి ఉంటుంది.
జె.జి.యల్ 3844 (జగిత్యాల సాంబ)	125	ఉల్లికోడును, చలికి తట్టుకొనును. మంచి గింజ నాణ్యత, వంట నాణ్యత బాగా ఉంటుంది.
ప్రద్యుమ్న (జె.జి.యల్-17004)	100-105	స్వల్పకాలిక పొట్టిరకం. మధ్యస్థ బియ్యం, నీటి ఎద్దడిని తట్టుకొనును.
అంజన (జె.జి.యల్ 1118	120	ఉల్లికోడును తట్టుకొంటుంది. చలికి తట్టుకొనును. సన్నబియ్యం ఆలస్యంగా నాటడానికి
శ్వేత (యన్.యల్.ఆర్ 40024)	115	అగ్గి తెగులు తట్టుకొనును. బియ్యం మధ్యస్థం, అధిక ఉష్ణోగ్రతను తట్టుకొంటాయి.
శీతల్ (డబ్ల్యు.జి.యల్ 283)	125	సన్నబియ్యం చలికి బాగా తట్టుకొనును. తక్కువ నత్రజని అవసరం.

2. విత్తే సమయం :

రబీ పంట కాలం డిసెంబరు - ఏప్రిల్ వరకు ఉంటుంది. నారుమళ్ళలో నవంబర్ 15 - డిసెంబర్ 15 వరకు విత్తుకొని చలి నుండి పైరును కాపాడుకోవాలి.

3. విత్తన శుద్ధి :

దుంప నారుమడికి 1 కి. విత్తనానికి 1 గ్రా. కార్బండిజమ్ కలిపి 24 గం. నీటిలో నానబెట్టి, 24 గం. మండెకట్టి నారుమడిలో చల్లుకోవాలి. మెట్టనారుమడిలో 1కి. విత్తనానికి 3 గ్రా. కార్బండిజమ్ కలిపి విత్తుకోవాలి.

4. నిద్రావస్థ తొలిగించుట :

ఖరీఫ్‌లో సాగుచేసిన కొన్ని రకాల విత్తనాలు ముఖ్యంగా యం.టి.యు 1001, 1010 రకాలలో నిద్రావస్థను తప్పక తొలగించి విత్తుకోవాలి. తక్కువ నిద్రావస్థ గల (1001 రకం) విత్తనానికి 10 మి.లీ గాఢ నత్రికామ్లం కలిపి నీటిలో 24 గం. నానబెట్టి, కడిగి మండె కట్టాలి.

5. విత్తన మోతాదు :

నారు పెంచి సాగు చేసే సాంప్రదాయ పద్ధతిలో ఎకరాకు 25-30 కి., నేరుగా వెదజల్లు లేదా డ్రమ్‌సీడర్‌తోసాగుకు 10-12 కి. లేదా శ్రీ సాగుకు 2 కి., విత్తనం సరిపోతుంది.

6. నారుమడి యాజమాన్యం :

10-12 రోజుల సమయంలో పొలాన్ని 2-3 సార్లు బాగా దమ్ము చేసి ఎకరాకు సరిపోయే 5 సెంట్ల నారుమడికి 2 కిలోల నత్రజని, 2 కిలోల భాస్వరం, 1 కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు వేయాలి.

- ప్రతి సెంటు నారుమడికి 5 కిలోల విత్తనం చల్లుకోవాలి. విత్తిన 10 రోజులకు, నారు పీకడానికి 7 రోజుల ముందు 1 సెంటు మడికి 160 గ్రా. కార్బోఫ్యురాన్ గుళికలు వేయాలి.
- చలి వాతావరణంలో జింకులోప నివారణకు 1 లీ. నీటికి 2 గ్రా. జింక్ 1-2 సార్లు తప్పక పిచికారి చేయాలి.

- చలి ప్రభావం వల్ల నారు దెబ్బతినకుండా రాత్రివేళ నీరు తీసివేసి ఉదయం వేళలో నీరుపెట్టాలి. చలి నుండి కాపాడుకోవడానికి రాత్రివేళల్లో టార్పాలిన్ షీట్లతో నారును కప్పి, ఎండ రాగానే తీసివేయాలి.
- ఊద నివారణకు 1 లీ నీటికి 2 మి.లీ సైహ్లోరోఫాస్ బ్యుటైల్ విత్తిన 15-20 రోజులకు పిచికారి చేయాలి.
- కలుపు నివారణకు విత్తిన 8-10 రోజులకు 1 లీటరు నీటికి 5 మి.లీ బ్యుటాక్లోర్ లేదా ప్రెటిలాక్లోర్ + సేఫ్‌నర్ (సోఫిట్ లాంటి) పిచికారి చేసుకోవాలి.

7. ఎరువుల యాజమాన్యం :

- ఎకరాకు 48 కి. నత్రజని, 24 కి. భాస్వరం, 16 కి. పొటాష్‌నిచ్చే ఎరువులు వాడాలి.
- మొత్తం భాస్వరం ఎరువును ఆఖరి దమ్ములో, నత్రజని ఎరువును 3 సమభాగాలుగా నాటే సమయం, పిలకదశ, అంకురం దశలో పొటాష్‌ను వేయాలి.
- నత్రజని ఎరువును బురద పదునులో ప్రతి 50 కి. యూరియాకు 10 కి. వేపపిండి కలిపి వేయాలి.
- ఒక పంట వేసేటప్పుడు ప్రతి మూడు పంటలకొకసారి లేదా ప్రతి పంట కాలంలో వరి వేస్తే ప్రతి సంవత్సరం ఎకరాకు 20 కి. జింకు సల్ఫేట్ తప్పక వేయాలి.
- జింకు లోప నివారణకు నాటిన 2-4 వారాలలోపు 1 లీ. నీటికి 2 గ్రా. జింకు సల్ఫేట్ 5 రో. వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలి.

8. ప్రధాన పొలంలో కలుపు నివారణ :

- నాటిన 3-5 రోజుల సమయంలో ఎకరాకు 1-1.5 లీ. బ్యుటాక్లోర్ లేదా 500 మి.లీ అనిలోఫాస్ లేదా ప్రెటిలాక్లోర్ + 25 కి. ఇసుకలో కలిపి లేదా ఎకరాకు 35-50 గ్రా. ఆక్సాడయార్జిల్ నేలలో చల్లుకోవాలి.

- నాటిన 8-10 రో. ఎకరాకు 80 గ్రా. పైరజొసల్ఫ్యూరాన్ ఇథైల్ లేదా 15 రో. కు ఇథాక్సి సల్ఫ్యూరాన్ 50 గ్రా. పొలంలో నీరు తీసివేసి పిచికారి చేయాలి.
- నాటిన 20-25 రో. వెడల్పాటి కలుపు నివారణకు ఎకరాకు 400 గ్రా. 2-4 డి సోడియం సాల్ట్ పిచికారి చేసుకోవాలి.

9. చీడ పీడల నివారణ :

పురుగు/తెగులు	లక్షణాలు	నివారణ చర్యలు
తెల్లకంకి (మొగిపురుగు)	గొలుసు లోని గింజలు అన్నీ తాలుగా మారి తెల్ల కంకిగా మారును	1 లీ. నీటికి 2 గ్రా. కార్టాప్ లేదా 2.5 గ్రా. క్లోరిపైరిఫాస్ లేదా 0.4 మి.లీ కొరాజిన్ పిచికారి లేదా ఎకరాకు 10 కి. కార్బోఫ్యూరాన్ లేదా 8 కి. కార్టాప్ గుళికలు చల్లాలి.
అగ్గి తెగులు	ఆకులపై నూలు కండె మచ్చలు, గొలుసు మెడ దగ్గర మచ్చలు, గింజ తాలు ఏర్పడును.	1 లీ. నీటికి 0.6 గ్రా. ట్రైసైక్లజోల్ / 1.5 మి.లీ ఐసొప్రొతమెలోన్ లేదా 2.5 మి.లీ కాసుబి పిచికారి చేయాలి.
కాండం కుళ్ళు తెగులు	నీటి మట్టానికి దగ్గర కాండంపై నల్లమచ్చలు, ఆకులు పసుపు రంగుకు మారడం, ఎండిపోవడం	పొలాన్ని ఆరబెట్టి 1 లీ. నీటికి 2 మి.లీ హెక్సాకొనజోల్ లేదా 1 మి.లీ ప్రొపికొనజోల్ లేదా 1 గ్రా. కార్బండిజమ్ పిచికారి చేయాలి.

- డా. ఎ. వెంకట్‌రెడ్డి, డా. ఎస్. మాలతి, డా. జి. వెంకన్న,
డా. రుక్మిణీదేవి, డా. యన్. లింగయ్య,
డా. సతీష్ చంద్ర, డా. సి. చేరాలు,
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,
వరంగల్, ఫోన్ : 9908186020

AN ISO 9001:2008 CERTIFIED COMPANY
NOVA AGRITECH

వరి పంటలో సుడిదోమను సమర్థవంతంగా ఎదుర్కొని అధిక దిగుబడులు సాధించుటకు

నోవా అగ్రిటెక్ వారి అద్భుత ఉత్పాదన

ఎన్-కిక్ గోల్డ్

N-Kick Gold

మోతాదు :

250 మి.లీ./ఎకరానికి ఎన్-కిక్ గోల్డ్

తయారు చేయువారు మరియు మార్కెట్ చేయువారు:

నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్

హైదరాబాద్ - 500 011.

E-mail : info@novaagritech.com, nova.agritech@gmail.com

Visit us at : www.novaagritech.com

కస్టమర్ కేర్ నెం. : 040-27957082

Agri Clinic RNI APTEL / 2010 / 34567 November, 2014 Regd. No. H/SD/450/2014-16 Printed on 31st October 2014, To be Posted on 5-11-2014

రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభాపాటిల్ సమక్షంలో కేంద్రమంత్రి శ్రీ వీరభద్రసింగ్ చేతుల మీదుగా జాతీయ అవార్డును అందుకుంటున్న
నోవా అగ్రిటెక్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏలూరి సాంబశివరావు గారు

ఒక నమ్మకం ఒక విశ్వాసం ఒక విశ్వసనీయత అదే నోవా అగ్రిటెక్

7 సంవత్సరాల నిరంతర రైతుల సేవలో....

నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్

హైదరాబాద్ - 500 011

కస్టమర్ కేర్ నెం. 040-27957082

E-mail : info@novaagritech.com Website : www.novaagritech.com

Range of Products

★ **Nutrients**
Nova CLX
Nova Max
Nova Super 789
Nova Boost
Liqui Max
Nova Fer 12%
Nova Fer 19%
Nova Zinc 33% (Foliar & Soil)
Nova Zinc 12% (Foliar & Soil)
N - Cup
Nova Mag (Foliar & Soil)
Nova Boron
Nova SOP
Nova K-Mag
All States Nutrient Formulations

★ **Water Soluble Fertilizers**
Nova Fert - NPK 19:19:19
Nova Fert - NPK 13:0:45
Nova Fert - NPK 12:61:0
Nova Fert - NPK 0:52:34
Nova Fert - NPK 0:0:50
Nova Fert - Ca:N 18.8%:15.5%

★ **Bio-Fungicides**
Nova Shakthi (Trichoderma Sp)
Caliber (Pseudomonas Sp)

★ **Bio-Pesticides**
Attack (Beaveria Sp)
Azad 300
Azad 1500

★ **Bio-Fertilizers**
Rhizobium
Azotobacter
Azospirillum
PSB

★ **Bio-Products (Granules)**
Wonder CWDG
Pinakil GR
Soil N-Rich

★ **Plant Growth Promoters**
Pinakil
BT Excel
N-Drip Boost
Mirchi N-Zyme
Paddy N-Large
Jet Flower

★ **Bio-Products**
Mithr
Swarna
Jayam
Jaithra
Terminator
Terminator Gold
N-Counter Plus
N-Counter
Panchamruth
Sniper
Sniper Plus
Wonder Plus
N-Kick
Cosmo Plus
N-Power
N-Star
N-Shooter
Nova Star
Sanjeevani
Tarak
Kin-Nova
E.N.D
Spark - N
Alga 789
Nomor
Lucky -7
Lucky -9
Promin
Nova Grand
N-Kick Gold

Farm Machinery

సంక్షుభిత వ్యవసాయానికి
సమగ్ర సస్య చికిత్స
అగ్రిక్లినిక్
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
Agri Clinic
Agricultural Monthly Magazine

Services

నోవా రైతు సేవా కేంద్రం
వ్యవసాయ సలహాలకై సప్రదించు సమయం
ఉ. 9 గంటల నుండి సా. 6 గంటల వరకు
7416061789, 7416068789
8885510789, 7842024789

★ Farm Consultancy Services
★ Social Service Activities

AN ISO 9001 : 2008 CERTIFIED COMPANY ...for better HARVEST